జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 06, డిసెంబర్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం




మహారాష్ట్ర సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణస్వీకారం.
ప్రమాణ స్వీకారానికి హాజరైన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని గూగుల్ క్లౌడ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ అండ్ కంట్రీ ఎండీ బిక్రమ్ సింగ్ బేడీ ఉండవల్లి నివాసంలో గురువారం కలిశారు. ఎఐలో రాష్ట్ర ప్రభుత్వం, గూగుల్ సంస్థ మధ్య మంత్రి నారా లోకేష్ సమక్షంలో జరిగిన ఒప్పందానికి ముందు గూగుల్ ప్రతినిధులు సీఎంను కలిశారు. గూగుల్, రాష్ట్ర ప్రభుత్వం మధ్య ఒప్పందం ఒక గొప్ప ముందడుగని సీఎం చంద్రబాబు అన్నారు.

స్వాతిముత్యం

# అతి మంచివాడు..
# అతి నిజాయతీపరుడు!

కామెంట్



(మార్తి సుబ్రహ్మణ్యం)

**మీరు గూగుల్‌మాతను ఈ పెపంచకంలో అతి మంచివాడు.. అతి నిజాయతీపరుడు ఎవరని అడిగితే... ఇంకెవరు? వైసీపీ అధ్యక్షుడు, ఏపీ మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి అని ఠక్కున బదులిస్తుంది. మీరు అసెంబ్లీ బయట, ఆర్డీఓ ఆఫీసు బయట చెట్ల ఉండే చిలకజోస్యం వాడిని కలసి ఇదే ప్రశ్నలు వేశారనుకోండి. పంజరంలో ఉన్న చిలకమ్మ చలాకీగా హంసనందినిలా నడుం ఊపుకుంటూ వచ్చి వయ్యారంగా ఒక కార్డు తీస్తుంది. అందులో కూడా 'షిక్కటి షిరునవ్వులు షిందిస్తూ' ఉండే జగనన్న ఫొటోనే కనిపిస్తుంది.**

**అక్కడికీ నమ్మకం కుదరక.. ఏ తావీజులు కట్టే మంత్రాల సాయిబు గారినో, గోరుకు సింధూరం వేసి అంజనంతో అన్వేషించే ఏ బైరాగిని ఇదే ప్రశ్న అడిగారనుకోండి. వారిద్దరూ కూడబలుక్కున్నట్లు.. ఇంకెవరూ.. జగనన్నే అని ఠపీమని చెబుతారు.**

నిజం. కావాలంటే తాడేపల్లికి వెళ్లి జగనన్ననే అడగండి. ఆయన కూడా అదే చెబుతారు. తనను అందరూ నవ్వు ఒక్తి అమాయకుడవోయ్ జగనూ.. నువ్వొట్టి అమాయకుడివి! నవ్వు చాలా నిజాయతీ పరుడవోయ్ జగనూ అని, పార్టీ నాయకులంతా అన్నయ్యకే చెబుతుంటే.. పాపం జగనన్నియ్య సిగ్గుతో చితికి పోయి, నేలచూపులు చూస్తూ.. అంతా మీ అభిమానం అన్నా! అంటున్నారట బ్రహ్మానందం లెక్క!

పొగుడూ పొగిడించు.. మా నవ్వులు పండించు అన్నట్లు.. మనల్ని ఎవరూ పొగడకపోతే మనల్ని మనమే పొగుడుకోవాలి. లేదా వందిమాగధులతో పొగిడించుకోవాలి. ఎన్టీఆర్ ద్వితీయ కళత్రం లక్ష్మీపార్వతి ప్రభ తెలుగుదేశంలో దివ్యంగా వెలుగుతున్న రోజుల్లో, తనకు సన్మానం చేయించుకోవాలన్న ఆశ పుట్టింది. తనను



అంతా పొగడాలన్న కోరిక పుట్టింది. తన మనసులోని ఆ చిన్న కోరికను అప్పటి మంత్రుల చెవిలో వేశారు.

అంతే.. అమ్మగారు అడగడం.. రవీంద్రభారతిలో అంగరంగవైభవంగా ల.పా.తీ.గారికి సన్మానం చేయడం.. వేదిక దద్దరిల్లేలా.. భట్రాజులు కూడా ఈర్ష్య పడేలా మేడమ్ గారిని మంత్రులు పొగడ్తలతో ఆకాశానికి ఎత్తేయడం చకచకా జరిగిపోయింది. తర్వాత మీడియా వద్ద అనుగ్రహభాషణం చేసిన ల.పా.తీ.. తనకు అసలు ఇలాంటివి సుతరామూ ఇష్టం ఉండదని, పిల్లలే (అప్పటికే 50 ఏళ్లు దాటిన దేవేంద్ గౌడ్ లాంటి వాళ్లు ఆ స్టేజీపై ఉన్నారు. అంటే ఆయన కూడా మేడమ్ దృష్టిలో పిల్లవాడి కిందే లెక్కన్నమాట) పట్టుపట్టి సన్మానం చేశారని ప్రవచించారు.

అలాగే లేటెస్టుగా అభినవ గాంధీ, అభినవ అంబేద్కర్ అయిన వైసీపీ అధినేత జగన్‌రెడ్డి కూడా.. తనను నాయకులంతా అతి మంచివాడు.. అతి నిజాయితీపరుడు అంటున్నారని, అందుకే మనం ఓడిపోయామని చెబుతున్నారన్న రహస్యాన్ని మీడియాకు వెల్లడించారు. మీడియా వాళ్లు కూడా.. 'అవునా సారూ' అంటూ, చెవిలో పెట్టుకునేందుకు పూలు అందుబాటులో లేక, నోటిమీద పెన్ను పెట్టుకున్నారట.

అంటే తన స్వర్ణయుగ పాలనలో చెప్పిందే చేశానని.. అబద్ధాలు చెప్పే అవకాశాలున్నా చెప్పలేదని.. బటన్‌నొక్కి ప్రతి ఇంటికీ మేళ్లు చేశానన్నది, జగన్‌రెడ్డిగారి కవి హృదయం కామోసు! అయితే అంత అతి మంచితనంతో.. అంత అతి నిజాయతీతో ఉండటం వల్లే మనం ఓడిపోయామని, నాయకులు తనకు చెవిలో చెప్పారని.. జగనన్న మీడియా ద్వారా పెపంచ పెజానీకానికి అందుమూలకంగా సెలవిచ్చారన్నమాట.

అలా సెలవిచ్చిన జగనన్న.. తాను షిక్కటి షిరునవ్వుతో బటన్‌నొక్కి డబ్బులు వేసినా, ఎందుకు ఓడిపోయానో అర్ధం కాలేదని వాపోవడమే వింతన్నది వైకాపేయుల ఉవాచ. అసలు అధికారంలో ఉన్నప్పుడు అన్నియ్య ఎవరితోనైనా మాట్లాడితేనే కదా? పాలన ఎలా ఉంది అని అడిగితేనే కదా? జనం ఏమనుకుంటున్నారని తెలుసుకుంటే దా? పదవులు ఇచ్చేముందు సీనియర్లతో చర్చిస్తేనే కదా? మంత్రివర్గ సమావేశాల్లో మనసువిప్పి ప్రజాసమస్యలు-వాటి పరిష్కారంపై చర్చించేందుకు చాన్సు ఇస్తేనే కదా? కష్టసుఖాలు చెప్పుకునేందుకు ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, సీనియర్లకు అపాయింట్‌మెంట్ ఇస్తేనే కదా.. ఎందుకు ఓడిపోయానో తెలిసేది?! మంత్రులు, ఎమ్మెల్యేలను ధనంజయరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి, మిధున్‌రెడ్డి ఖర్మానికి వదిలేసి..తాను మాత్రం బిందాస్‌గా కంప్యూటర్ గేమ్స్ ఆడుకుంటే, ఎందుకు ఓడిపోయానో ఎలా తెలుస్తుందన్నది వైసీపీ సీనియర్ల ప్రశ్న.

రాజకీయ పార్టీలో కొందరు సంపాదనకే ఉన్నప్పటికీ, చాలామంది గౌరవం కోసమే కొనసాగుతారు. అసలు తన నాయకులకు విలువ-గౌరవం ఇవ్వలేని నాయకత్వం.. వారి నుంచి గౌరవం ఎలా ఆశిస్తుంది? తాను గౌరవించని నాయకులు, తనని మానసికంగా ఎలా గౌరవిస్తారు?

మిగతా.. 2లో

# ధాన్యం కొనుగోలులో ఒక్క రైతూ ఇబ్బంది పడకూడదు

- నిర్లక్ష్యంగా ఉండే అధికారులు, ఉద్యోగులపై కఠిన చర్యలు : సీఎం చంద్రబాబు
- 26 జిల్లాల కలెక్టర్లు, అధికారులతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్
- పౌరసరఫరాల శాఖ ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష
- రాష్ట్రంలో ఇప్పటివరకు 10.59 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే రైతులకు నగదు
- నేటికి 1.51 లక్షల మంది రైతులకు రూ.2,331 కోట్లు చెల్లింపులు
- గతేడాది ఈ సమయానికి 5.22 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరణ
- ఈ ఏడాది ఇప్పటికే 10.59 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలుతో రికార్డు



అమరావతి,మహానాడు: ధాన్యం కొనుగోలులో రాష్ట్రంలో ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకూడదని, ఎక్కడా సమస్యలు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. అధికారులు, ఉద్యోగులు నిర్లక్షం, రైస్ మిల్లర్ల సహాయ నిరాకరణ వల్ల రైతులు ఇబ్బంది పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో రైతులు పండించిన పంటలు అమ్ముకోవడానికి ఎన్నిఇబ్బందులుపడ్డారో చూశామని, అందుకే ఈ సారి ధాన్యం కొనుగోళ్లలో సమూల మార్పులు తీసుకొచ్చామని చెప్పారు.

## ఏ రైసు మిల్లులో అయినా అమ్ముకునే సౌలభ్యం

ధాన్యం అమ్మే రైతులు ఏ మిల్లుకు అయినా ధాన్యం పంపవచ్చు. గతంలో ప్రభుత్వం సూచించిన మిల్లులకు మాత్రమే రైతులు ధాన్యం పంపాల్సి ఉండేది. నాడు నెలల తరబడి ధాన్యం డబ్బులు రైతులకు జమ అయ్యేవి కావు. కానీ కూటమి ప్రభుత్వం 24 గంటల నుంచి 48 గంటల్లోపే ధాన్యం డబ్బు చెల్లిస్తోంది. రైతులు వాట్సాప్ ద్వారా తమ పంటను అమ్ముకునే సౌకర్యాన్ని కల్పిచింది. సేకరణ ప్రక్రియ సజావుగా సాగేందుకు రైతులు, మిల్లర్లు, అధికారులతో ఉమ్మడిగా కమిటీలు ఏర్పాటు చేసింది.

## అధికారులు, ఉద్యోగులదే బాధ్యత :

ధాన్యం సేకరణ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వ మిగతా.. 2లో





నాణ్యమైన విద్య అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం..




కియా పనితీరు భేష్




రెండేళ్లలో 3వేల ఎలక్ట్రిక్ బస్సులు




ఏపీ ప్రభుత్వంతో గూగుల్ సంస్థ కీలక ఒప్పందం




ఎవరైనా రూ.2 వేల కోట్ల ఆస్తిని 12 కోట్లకు అమ్ముతారా..?




ఇందిరమ్మ రాజ్యం కాదు పోలీసుల రాజ్యం



# రేవంత్ రెడ్డి సైకో

- పగ, ప్రతీకారంతో శాడిస్టిక్ ప్రెషర్ తో పనిచేస్తున్నడు
- రాహుల్.. మీ ముఖ్యమంత్రిని బాగు చేయ్, లేదంటే మార్చెయ్
- ఎఫ్ఐఆర్‌లు గాంధీభవన్లో తయారవుతున్నాయి
- నీ ఏడాది పాలనలో ఒక భవనం కట్టినవా?
- గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ వద్ద మాజీ మంత్రి హరీశ్ రావు

హైదరాబాద్,మహానాడు: హైదరాబాద్: దాదాపు 12 గంటల పోలీసు నిర్బంధం తర్వాత బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావును పోలీసులు రాత్రి గచ్చిబౌలి పోలీసుస్టేషన్ నుంచి విడిచిపెట్టారు. ఉదయం నుంచి రాత్రివరకూ తెలంగాణ అంతా హరీష్ అరెస్టుతో అట్టుడికింది. మాజీమంత్రి ఎర్రబెల్లి పోలీసుస్టేషన్ ఎదుట ధర్నా చేశారు. మిగతా.. 8లో

# సంధ్య థియేటర్ ఘటన వెనక?

హైదరాబాద్,మహానాడు: సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై పోలీసులు సంచలన విషయాలు వెల్లడించారు. మధ్య మండల డీసీపీ అక్షాంశ్ యాదవ్ మాట్లాడుతూ.. నిన్న రాత్రి 9.40 సమయంలో పుష్ప 2 ప్రీమియర్ షో సంధ్య థియేటర్ లో ఏర్పాటు చేశారని.. దీనికి అధిక సంఖ్యలో ప్రేక్షకులు హాజరయ్యారని తెలిపారు. ప్రేక్షకులతోపాటు సినిమాలో నటించిన కీలక నటులు




హాజరవుతారన్న సమాచారం తమకు లేదని తెలిపారు. కనీసం థియేటర్ యాజమాన్యం కూడా తమకు ఆ సమాచారం చెప్పలేదని పేర్కొన్నారు. దీనికోసం థియేటర్ యాజమాన్యం కూడా ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోలేదని తెలిపారు. పబ్లిక్ ను కంట్రోల్ చేసేందుకు ఎలాంటి ప్రైవేటు భద్రతను ఏర్పాటు చేయలేదని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఎంట్రీ, ఎగ్జిట్ లలో కూడా ఎటువంటి ప్రత్యేక ఏర్పాట్లు చేయలేదన్నారు. మిగతా.. 2లో

# ఏడాదిలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

- నియోజకవర్గానికి 3,500 ఇళ్లు నిర్మిస్తాం
- ఐటీడీఏ పరిధిలో గిరిజనులకు ప్రత్యేక కోటా
- గతంలోని ఇందిరమ్మ ఇళ్ల రుణాలు మాఫీ
- కేసీఆర్ పెద్దరికాన్ని నిలుపుకోవాలి.. ప్రతిపక్ష నేతగా సలహాలు ఇవ్వాలి
- చిన్న పిల్లల్లా వ్యవహరిస్తున్న కేటీఆర్, హరీశ్ రావు తీరు మార్చుకోవాలి
- ఇందిరమ్మ ఇళ్ల యాప్ ఆవిష్కరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ప్రతి మండలంలో మోడల్ హౌస్ నిర్మాణం
- తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు కేసీఆర్ సహా ప్రతిపక్ష నేతలకు ఆహ్వానం



హైదరాబాద్,మహానాడు: ప్రతి శాసనసభ నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున రాష్ట్రంలో తొలి ఏడాదిలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రతి ఇంటికి రూ.5 లక్షలు ఇస్తున్నామని.. మిగతా.. 8లో

# విచ్చలవిడిగా అవినీతి

- ప్రతి నియోజకవర్గంలో పేకాట క్లబ్బులు, లిక్కర్ మాఫియా, శాండ్ మాఫియా
- నియోజకవర్గాల్లో మైనింగ్ సహా ప్రతిదానికి ఎమ్మెల్యేలకు మామూళ్ళు ఇవ్వాలి
- వైద్యరంగం పరిస్థితి దయనీయంగా ఉంది
- వ్యవసాయ రంగం కూడా కుదేలైంది
- పలావు పోయింది, బిర్యానీ కూడా లేదు అన్న మాట ప్రతి ఇంటిలోనూ వినిపిస్తుంది
- నా అతి మంచితనం, అతి నిజాయితీ ఈ రెండూ మనకు సమస్యలు అంటున్నారు
- సంక్రాంతి తర్వాత పార్లమెంటు నియోజకవర్గాల వారీగా పర్యటిస్తా
- ప్రతి బుధవారం, గురువారం కార్యకర్తలతో మమేకం అవుతా
- కార్యకర్తలతో జగనన్న, పార్టీ బలోపేతానికి



దిశా నిర్దేశం పేరుతో కార్యక్రమం


- గ్రామంలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించాలి.
- తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా చెందిన పార్టీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో సమావేశమైన మాజీ ముఖ్య మంత్రి, వైయస్సార్సీపీ అధ్యక్షుడు వైయస్. జగన్

తాడేపల్లి,మహానాడు: ఈ ప్రభుత్వం వచ్చి దాదాపు ఆరునెలలు కావస్తోంది. ఆరునెలల కాలంలోనే ఇంత తీవ్రమైన వ్యతిరేకత వచ్చిన పరిస్థితులు గతంలో ఎప్పుడూ లేదు. తొలిసారిగా చూస్తున్నాం. విచ్చలవిడిగా అవి నీతి పెరిగిపోయింది. ఇసుక రేట్లు చూస్తే..మన కన్నా తక్కు రేట్లకు ఇస్తామన్నారు. మిగతా.. 2లో

## మంత్రి దామోదర దన్నుతో

# 40 వేల కోట్ల భూదందా

- తెల్లాపూర్‌తో పాటు అమీన్పూర్, పటంచేరు మున్సిపాలిటీల్లో పర్మిషన్ పొందాలంటే మంత్రిగారిని దర్శనం చేసుకోవాలట
- కబ్జాలకు పాల్పడుతున్న మంత్రులను భర్తరఫ్ చేయాలి
- రాష్ట్రంలో అతిపెద్ద భూ కబ్జా
- బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్



హైదరాబాద్,మహానాడు: సంగారెడ్డి జిల్లా సుల్తాన్పూర్‌లోని సర్వే నెంబర్ 30 సంబం ధిత 720 ఎకరాల భూమిపై జరుగుతున్న అక్రమాలు రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపుతున్నాయని మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆరోపించారు. 500 ఎకరాల పైగా ప్రభుత్వ భూమి ఉంటుందని తెలినప్పటికీ, అక్రమ పట్టాలతో ప్రైవేట్ వ్యక్తుల పేరిట మంత్రి దామోదర రాజనర్సింహ అతని అనుచరులు, భూ రిజిస్ట్రేషన్లు జరువుతున్నారు. దీనికి దామోదర రాజ నర్సింహ అనుచరులు ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారు.

10 ఎకరాల పట్టా భూమిని సాకుగా చూపించి, 400 ఎకరాల భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారు. షెడ్లు నిర్మించి రోడ్లు కూడా వేస్తున్నారు. సర్వే నెంబర్ 30 పై వివాదం కోర్టులో పెండింగ్‌లో ఉన్నప్పటికీ, అదే సర్వే నెంబర్‌లో బై నెంబర్‌లు ఎలా సృష్టించారు? దాన్ని బహి ర్గతం చేయాలి. నిషేధ జాబితాలో ఉన్న భూములు ఎలా రిజిస్ట్రేషన్ అవుతున్నాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలి.

రద్దు చేసిన యాజమాన్య పత్రాలను చూపించి, దామోదర అనుచరులతో మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు

# మహానాడు

2

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 06, డిసెంబర్ 2024 ||

## సేల్ అగ్రిమెంట్ ద్వారా 'ఆస్తి యాజమాన్యం' పొందలేం

### - సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు



**న్యూఢిల్లీ,మహానాడు:** ఆస్తిపై యాజమాన్య హక్కును పొందేందుకు కేవలం సేల్ అగ్రిమెంట్ లేదా పవర్ ఆఫ్ అటార్నీ సరిపోదని సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పులో స్పష్టం చేసింది. యాజమాన్య హక్కులను పొందేందుకు రిజిస్టర్డ్ డీడ్ అవసరమని సుప్రీంకోర్టు పేర్కొంది. భారతదేశంలో పెరుగుతున్న ఆస్తి వివాదాల దృష్ట్యా పారదర్శకత మరియు భద్రతను నిర్ధారించడానికి ఈ నిర్ణయం తీసుకున్నారు. రిజిస్టర్డ్ డాక్యుమెంట్ ఉంటేనే రిజిస్ట్రేషన్ చట్టం, 1908 ప్రకారం ఆస్తి యాజమాన్యం బదిలీ చెల్లుబాటు అవుతుందని కోర్టు పేర్కొంది. పవర్ ఆఫ్ అటార్నీ: ఇది ఆస్తి గురించి నిర్ణయాలు తీసుకోవడానికి ఆస్తి యొక్క అసలు యజమాని మరొక వ్యక్తికి ఇచ్చిన అధికారం, కానీ యాజమాన్య హక్కులను అందించదు.

**విక్రయ ఒప్పందం:** ఇది ఆస్తి విక్రయానికి సంబంధించిన ఒప్పందం, అయితే ఇది ఆస్తి యొక్క చట్టపరమైన యాజమాన్యంగా పరిగణించబడదని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. న్యాయవాది పవర్ ఆఫ్ అటార్నీ మరియు అమ్మకపు ఒప్పందం ఆధారంగా పోటీదారు దావాలు చేసాడు, దానిని కోర్టు తిరస్కరించింది. ఈ నిర్ణయం ఆస్తి వివాదాలలో పారదర్శకత మరియు భద్రతను నిర్ధారిస్తుంది. కొనుగోలుదారులు మరియు అమ్మకందారులకు మార్గదర్శకం: నమోదిత దస్తావేజు బాధ్యత ఆస్తి లావాదేవీలను మరింత చట్టపరమైన మరియు సురక్షితంగా చేసింది.

కొత్త నిబంధనలను సెట్ చేయడం: ఈ నిర్ణయం ఆస్తి యాజమాన్య హక్కులకు సంబంధించి కొత్త నిబంధనలను సెట్ చేస్తుంది. సుప్రీం కోర్టు ఈ నిర్ణయం ఆస్తి వివాదాల్లో స్పష్టత తీసుకురావడమే కాకుండా చట్టపరమైన రక్షణను కూడా అందిస్తుంది

## మంత్రి దామోదర దన్నుతో
## 40 వేల కోట్ల భూదందా

మొదటి పేజీ తరువాయి..

ఈ కబ్జాలకు స్కెచ్ వేశారు. అక్కడ ఎవరెవరు తిరిగారో ఏయే కార్లు ఆ ప్రాంతానికి వచ్చాయో మాదగ్గర వివరాలు ఉన్నాయి. 2001 నుండి హైకోర్టులో నడుస్తున్న కేసులపై కోర్టు స్టే ఉన్నప్పటికీ, అక్రమ రిజిస్ట్రేషన్లు జరుగుతుండడం చూస్తుంటే పెద్దల అండతోనే ఈ వ్యవహారం నడుస్తున్నట్లు కనిపిస్తోంది. ఏ ప్రాంతంలో అయినా కోర్ట్‌లో పెండింగ్‌లో ఉంటే, రిజిస్ట్రేషన్‌లు ఆపుతారు. కానీ ఇక్కడ యథేచ్ఛగా రిజిస్ట్రేషన్‌లు జరుగుతున్నాయి. వాటిని ఎందుకు ఆపడం లేదు? ప్రజలు తెల్లాపూర్ తో పాటు అమీన్పూర్, పటంచెరు మున్సిపాలిటీల్లో పర్మిషన్ పొందాలంటే మంత్రిగారిని దర్శనం చేసుకోవాలట.

కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇది ప్రభుత్వ భూమి అని స్పష్టంగా చెప్పారు. కానీ కాంగ్రెస్ వచ్చాకా ప్రైవేట్ వ్యక్తులు గద్దల్లా వాలి పోయారు. మళ్ళీ గెలమనే తెలిసి అందినకాడికి దోచుకోడానికి ప్రయత్నిస్తున్నారు. దాంట్లో భాగమే ఈ కబ్జా. భూకబ్జాదారుల చేతుల్లో నుండి ప్రభుత్వ భూమిని రక్షించి, భూమిలేని నిరుపేదలు, దళితులకు 150 గజాల లేదా 200 గజాల ప్లాట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. BRS పార్టీ ప్రజల తరఫున పోరాడుతూనే ఉంటుంది అక్రమార్కులను BRS పార్టీ విడిచిపెట్టదని హెచ్చరిస్తున్నాను

ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని, భూమి కేటాయింపులు పారదర్శకంగా చేపట్టాలి. ఈ కబ్జా పై ముఖ్యమంత్రి, పి సి సి అధ్యక్షుడు స్పందించాలి. జిల్లాలను , ప్రభుత్వ శాఖలను పంచుకుని అవినీతికి వసూళ్లకు , కబ్జాలకు పాల్పడుతున్న మంత్రులను భర్తరఫ్ చేయాలి. కోర్టు స్టే ఉన్నప్పటికీ, ఎందుకు రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి? ప్రైవేట్ వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోకుండా, ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంది? కబ్జాకు సూత్రధారులు దామోదర రాజనర్సింహ గారు మరియు అధికారులపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? దీనిపై న్యాయ విచారణ జరిపించాలి.

## సంధ్య థియేటర్ ఘటన వెనక?

మొదటి పేజీ తరువాయి..

### ప్రేక్షకుల మధ్య తోపులాట

నటీనటులకు కూడా ఎటువంటి ప్రత్యేక మార్గాన్ని ఏర్పాటు చేయలేదన్నారు. 9.30 కి తన వ్యక్తిగత భద్రత సిబ్బందితో సంధ్య థియేటర్ వద్దకు అల్లు అర్జున్ చేరుకున్నారని.. అల్లు అర్జున్ థియేటర్ లోపలికి వెళ్లిన సమయంలో భద్రతా సిబ్బంది ప్రేక్షకులను నెట్టి వేయడం ప్రారంభించారని, అప్పటికే థియేటర్ లోపల బయట ప్రేక్షకులతో కిక్కిరిసిపోయి ఉందని పేర్కొన్నారు. ఇదే సమయంలో థియేటర్ లోని కొంత మందితో అల్లు అర్జున్ కలిసి లోపలికి వెళ్లారని తెలిపారు. దీంతో ప్రేక్షకులకు మధ్య తోపులాట చోటుచేసుకుందని వివరించారు.

### రేవతి మృతి

ఇదే సమయంలో దిల్సుఖ్ నగర్‌కు చెందిన రేవతి అతని కుమారుడుతో ఆ ప్రాంతంలో ఉందని..అధిక సంఖ్యలో ప్రేక్షకులు ఉండటంతో వారికి ఊపిరాడలేదని..అక్కడే విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది 13 ఏళ్ల శ్రీతేజ్‌కు సిపిఆర్ చేశారని, వెంటనే రేవతి కుమారుడు శ్రీ తేజను దుర్గాబాయి దేశముఖ ఆసుపత్రి తరలించారని తెలిపారు. అయితే, అప్పటికే రేవతి మృతి చెందినట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారన్నారు. శ్రీ తేజను మరో ఆసుపత్రికి తరలించాలని అక్కడ వైద్యులు సూచించారన్నారు. ఈ ఘటనపై బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. పలు సెక్షన్ల కింద చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### అల్లు అర్జున్‌పై కేసు నమోదు.

పుష్ప-2 సినిమా విడుదల సందర్భంగా ఆర్టీసీ క్రాడ్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందింది. ఆమె కుమారుడు తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మహిళ మృతికి ప్రత్యక్షంగా, పరోక్షంగా కారణమైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ తిరుపతి వర్మ నేతృత్వంలో న్యాయవాదులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. హీరో అల్లు అర్జున్‌తో పాటు డైరెక్టర్ సుకుమార్, మైత్రి మూవీ మేకర్స్‌పై కేసులు నమోదు చేయాలని కోరారు. చనిపోయిన బాధితుల కుటుంబానికి చిత్ర యూనిట్ అండగా నిలవాలని, చనిపోయిన బాధితురాలి కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకపోతే హైకోర్టులో న్యాయపరమైన పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## ప్రజా సమస్యల్ని ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లిన పరిటాల శ్రీరామ్

- ఆర్ఓబి కోసం ఇళ్లు కోల్పోయినవారికి పూర్తి స్థాయి పరిహారం ఇవ్వండి
- హిందూ, ముస్లిం స్మశాన వాటికల సమస్యల్ని పరిష్కరించండి
- పెద్దకోట్ల గ్రామస్థులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి
- అన్ని సమస్యల్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానన్న ఆర్డీఓ మహేష్

**ధర్మవరం:** నియోజకవర్గంలో పలు సమస్యల్ని తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్.. ఆర్డీఓ మహేష్ దృష్టికి తీసుకెళ్లారు. గత రెండు మూడు రోజులుగా పలు సమస్యలపై ప్రజలు పరిటాల శ్రీరామ్ కు వివరించారు. ఈ నేపథ్యంలో ఈ సమస్యల్ని ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లారు. ఇందులో ప్రధానంగా కదిరి రైల్వే గేట్ వద్ద (%=వాదీ%) రైల్వే ఓవర్ బ్రిడ్జి కింద నిర్మాణం కోసం ఇళ్లు కోల్పోయిన బాధితులకు సరైన పరిహారం అందలేదు. గతంలో ఈ అంశంలో బాధితుల పక్షాన శ్రీరామ్ పోరాడారు. తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ పనులు ప్రారంభం కావడంతో బాధితులు తమకు పరిహారం ఇవ్వాలని కోరుతున్నారు. దీంతో బాధితులతో కలిసి శ్రీరామ్ ఆర్డీఓని కలిసి సమస్యను వివరించారు. ఇళ్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికీ నేటి ధరల ప్రకారం పరిహారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

అలాగే ధర్మవరంలోని హిందూ స్మశాన వాటిక, ముస్లింలకు చెందిన ఖబరస్తాన్ సమస్యల్ని కూడా ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లారు. ఖబరస్తాన్ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించడంతో పాటు వర్షపు నీరు లోపలికి రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. హిందూ స్మశాన వాటిలో కూడా సమస్యలు ఎక్కువగా ఉన్నాయని.. స్థలం కూడా చాలా తక్కువగా ఉందని వివరించారు. పట్టణ సమీప ప్రాంతంలో హిందూ స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని శ్రీరామ్ ఆర్డీవోను కోరారు.

వీటిన్నింటిపై తహసీల్దార్ ను పిలిపించి ఆర్డీఓ చర్చించారు. సమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్యలు చేపట్టాలన్న దానిపై నివేదిక సిద్ధం చేయాలన్నారు. మరోవైపు చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింద ముంపుకు గురైన తాడిమర్రి మండలం పెద్దకోట్ల గ్రామస్థులకు సరైన పరిహారం దక్కలేదన్న విషయాన్ని కూడా ఆర్డీఓకు వివరించారు.

గత ప్రభుత్వంలో ఇచ్చిన పరిహారంలో తమకు అన్యాయం జరిగిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని ఆర్డీఓ మహేష్... పరిటాల శ్రీరామ్ కి హామీ ఇచ్చారు.

# అతి మంచివాడు..అతి నిజాయతీపరుడు!

మొదటి పేజీ తరువాయి..

ఒకవేళ గౌరవించినా అది అవసరార్ధమే కదా? ఏ పార్టీకయినా సమిష్టి నిర్ణయాలే శ్రీరామరక్ష. మునిసిపల్ చైర్మన్ల నుంచి రాజ్యసభ సభ్యుల ఎంపిక వరకూ పార్టీలోని అత్యున్నత విధాయక కమిటీలో చర్చించి, సమిష్టి అభిప్రాయాల మేరకు నిర్ణయాలు తీసుకుంటేనే ఆ పార్టీ శోభిల్లుతుంది. అధికారంతో సంబంధం లేకుండా పదికాలాల పాటు నిలుస్తుంది. కానీ జగన్ తన ఐదేళ్ల జమానాలో ఏనాడైనా, ఏ పదవులకైనా పార్టీలో సీనియర్లతో చర్చించిన దాఖలాలు లేవు. అన్ని నిర్ణయాలు ఆయనే కదా తీసుకుని అమలు చేసింది? కాబట్టి అపజయాలకు కూడా ఆయనే బాధ్యుడన్నది వైకాపేయుల విశ్లేషణ.

నిజానికి గత ఎన్నికల వరకూ టీడీపీలో సమిష్టి నిర్ణయాలే అమలయ్యేవి. ఏ చిన్న ఎన్నిక వచ్చినా పొలిట్‌బ్యూరోలో కూలంకషంగా చర్చించి, నిర్ణయించే ప్రజాస్వామిక వాతావరణం ఉండేది. అందుకే అధికారంలో ఉన్నా, లేకున్నా టీడీపీ పొలిట్‌బ్యూరో భేటీ అంటే బోలెడు ఉత్కంఠ, క్రేజీ ఉండేది. ఆ క్రమంలో అసలు ఊహించని వారికి ఎమ్మెల్సీ, రాజ్యసభ పద వులు వరించిన సందర్భాలు కోకొల్లలు. రాత్రి దుప్పటిముసుగేసుకుని పడుకున్న నాయకుల తలుపు తట్టి, సారు రమ్మంటున్నారని పొలిట్‌బ్యూరో సభ్యులు వారిని బాబు వద్దకు తీసుకువెళితే.. 'రేపు రాజ్యసభ సీటు నామినేషన్‌కు పేపర్లతో రెడీగా ఉండు' అని బాబు చెబితే, అక్కడే ధామ్మని కిందపడిన నేతల సంఖ్య బోలెడు.

ఫలానా కులానికి మనం ప్రాతినిధ్యం ఇవ్వలేదు కాబట్టి, ఆ కులం నేతను వెతకండి అన్న బాబు ఆదేశాలతో, ఎమ్మెల్సీలయిన వారి సంఖ్య ఎంతో చెప్పడం కష్టం. అందుకే టీడీపీ మూలాలు.. అధికారం ఉన్నా లేకపోయినా ఇప్పటికీ బలంగా ఉన్నాయి. ఇదంతా "ఎన్నికల ముందువరకూ" టీడీపీలో కనిపించిన ఒక ప్రజాస్వామిక వాతావరణం!

రాజకీయ పార్టీలో నియంతృత్వం, ఒంటెత్తుపోకడ ప్రమాదం. వివిధ రాజకీయ అంశాలపై సలహాలు, సూచనలు తీసుకుని ఆ మేరకు అడుగులేయడం నాయకత్వాల కర్తవ్యం. ఎందుకంటే ఏ పార్టీకయినా నాయకులే కళ్లు,చెవులు. క్షేత్రస్థాయిలో నిత్యం ప్రజలతో మమేకం అయ్యేది వారే. ప్రజల నాడి వారికే తప్ప, రాజధానిలో కూర్చున్న నాయకత్వాలకు ఎలా తెలుస్తుంది?

ప్రజాప్రతినిధులు, నాయకులు, సీనియర్ జర్నలిస్టులతో.. నాయకత్వాలు - ముఖ్యమంత్రులు- ప్రతిపక్ష నాయకులు నిరంతం సంప్రదింపులు చేస్తుండాలి. వీరంతా జనంలో ఉండే వర్గాలు. గతంలో చంద్రబాబునాయుడు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య వంటి ప్రముఖులు.. సీనియర్ జర్నలిస్టులతో ఫోన్‌లో మాట్లాడి క్యాబినెట్ నిర్ణయాలు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, రాజ్యసభ అభ్యర్ధుల జాబితాపై ఫీడ్ బ్యాక్ తీసుకునేవారు. జాబితా ఎలా ఉందని ఆరా తీసేవారు. ఫలానా పదవికి ఎవరిని ఎంపిక చేస్తే బాగుంటుందని అభిప్రాయం అడిగేవారు. అందుకు వారు ఏమాత్రం భేషజాలకు పోయేవారు కాదు.

ఇప్పుడు అందుకు భిన్నమైన పరిస్థితి. అంతా కార్పొరేట్ కల్చర్. తమ ప్రతినిధులుగా కొంతమందిని నియమించుకోవడం..టికెట్ల ఎంపిక నుంచి నిధుల పంపిణీ వరకూ 'అన్ని వ్యవహారాలు' వారితో చక్కబెట్టడం ఇప్పుడు అన్నిచోట్లా సాధారణమయింది. ఒకవేళ ఏదైనా అభిప్రాయం కావాలంటే.. అది మీడియా అయినా, సోషల్‌మీడియా అయినా, వ్యక్తులయినా తమ కులాల వారితో సంప్రదించడం మామూలయిపోయింది. నాయకత్వాలకు క్షేత్రస్థాయి వాస్తవాలు తెలియకపోవడానికి ఇదో ప్రధాన కారణం.

ఒకప్పుడు చంద్రబాబునాయుడయితే సీనియర్ జర్నలిస్టుల నుంచి ఎక్కువ ఫీడ్‌బ్యాక్ తీసుకునేవారు. ఫోన్లలో కూడా మాట్లాడేవారు. వారంతా ఎమ్మెల్యే, ఎంపి, మంత్రులు, సీనియర్ నాయకులకు అందుబాటులో ఉండేవారు. వైఎస్ దగ్గరయితే.. ప్రజాప్రతినిధుల అపాయింట్‌మెంట్లకు ఎప్పుడూ ఇబ్బందులుండేవి కాదు. చంద్రబాబునాయుడు వెళ్లేముందో, వచ్చేముందో మాట్లాడేవారు. కానీ జగన్ పనితీరు అందుకు భిన్నం. ఐదేళ్ల జగన్ పదవీకాలంలో ఆయనతో మాట్లాడిన ప్రజానిధులను వేళ్లమీద లెక్కబెట్టవచ్చు. ఇప్పుడు మిగిలిన వారు కూడా ఈ విషయంలో జగన్‌నే ఆదర్శంగా తీసుకునే వాతావరణం కనిపిస్తోంది.

తెలంగాణలో కేసీఆర్ కూడా ఇలాగే వ్యవహరించేవారు. ఆయన కూడా మంత్రులు, ఎమ్మెల్యేలు, సీనియర్లకు అపాయింట్‌మెంట్ ఇచ్చేవారు కాదు. దానికి కేటీఆర్ ఒక వింత భాష్యం ఇచ్చారు. సీఎం అంటే అందరినీ కలవాలని ఉందా? అని ప్రశ్నించారు. ఇప్పుడు అదే కేటీఆర్.. సీఎం రేవంత్‌రెడ్డి ఎవరినీ కలవడం లేదని వాపోవడమ వింత. జగన్ కూడా కేసీఆర్ చెప్పులోనే కాలుబెట్టి అధికారం-సంపాదన అంశంలో అడుగులు వేశారు.

"ఎమ్మెల్యేలు, ఎంపీలు తమ అవసరాల కోసం వస్తారే తప్ప తమపై ప్రేమతో కాదు. కాబట్టి వారిని కలవాల్సిన పనిలేదు. అసలు ఆ స్థాయి తమది కాదు. మేము దైవాంశసంభూతులం" అన్నది వారి ప్రగాఢ విశ్వాసం. అందుకే వారు పతమయ్యారన్నది విస్మరించ కూడదు. అందాకా ఎందుకు? కుక్కను నిలబెట్టి గెలిపిస్తానన్న ఎన్టీఆర్ కూడా, ఇదే నియంత వైఖరికి రాజకీయంగా పతనమయ్యారన్నది నిష్ఠుర నిజం. ఎన్టీఆర్ ఎన్నో జనాకర్షణ పథకాలు ప్రవేశపెట్టి, పేదల్లో దేవుడిగా స్థిరపడినప్పటికీ, ఆయనకూ ఓటమి తప్పకపోవడానికి ఆ మితిమీరిన ఆత్మవిశ్వాసమే కారణం.

కాబట్టి.. ఏ రాజకీయ పార్టీ నాయకత్వమైనా, నాయకులను గౌరవించ కుండా.. సమిష్టి నిర్ణయాలు తీసుకోకుండా.. వారి కష్ట సుఖాలు తెలుసుకునేందుకు ప్రయత్నించకుండా.. అపాయింట్‌మెంట్లు ఇవ్వకుండా దూరంగా పెడితే.. ఐదేళ్ల తర్వాత ప్రజలు కూడా వారిని దూరం పెడతారు. అప్పుడు గౌరవం లేని చోట నాయకులూ ఉండరు. అధికారం-సంపాదన విషయంలో కేసీఆర్,జగన్ చూపిన 'నయా కార్పొరేట్ పాలిటిక్స్' దారిలో నడవాలని కోరుకునే వారికి, వారిద్దరి పతనం ఓ హెచ్చరిక.

# ధాన్యం కొనుగోలులో ఒక్క రైతూ ఇబ్బంది పడకూడదు

మొదటి పేజీ తరువాయి..

తీసుకొచ్చిన ఈ విధానాలను సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యత కింద స్థాయి ఉద్యోగులు, ప్రభుత్వ సిబ్బందిపై ఉందని ముఖ్యమంత్రి అన్నారు. డ్రయర్ల (ధాన్యం ఆరబెట్టే యంత్రాలు) ఏర్పాటు ద్వారా తేమ విషయంలో తలెత్తుతున్న సమస్యలు ఎంతవరకు పరిష్కారం చూపవచ్చు అనేది కూడా చూడాలని సిఎం సూచించారు.

### 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం :

సమీక్షలో ధాన్యం సేకరణ వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటివరకు 1.51 లక్షల మంది రైతుల నుంచి 10.59 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని చెప్పారు. ధాన్యం సేకరించిన 48 గంటల్లో రైతులకు డబ్బులు చెల్లిస్తున్నామని అన్నారు. నేటికి రూ.2,331 కోట్లు రైతులకు చెల్లించారు. ఇందులో రూ. 2,202 కోట్లు 24 గంటల్లో చెల్లించగా, మిగిలిన రూ.128 కోట్లు 48 గంటల వ్యవధిలో చెల్లించారు.

### అత్యధికంగా తూర్పు గోదావరి జిల్లాలో కొనుగోలు

మొత్తం 14 జిల్లాల్లో ధాన్యం కొనుగోలు చేస్తుండగా, అందులో తూర్పు గోదావరి జిల్లాలో 1.84 లక్షల మెట్రిక్ టన్నులు, పశ్చిమ గోదావరిలో 1.81 లక్షల మెట్రిక్ టన్నులు, ఏలూరు జిల్లాలో 1.69 లక్షల మెట్రిక్ టన్నులు. కోనసీమలో 1.44 లక్షల మెట్రిక్ టన్నులు, కృష్ణాలో 1.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించారు. వీటితో పాటు మరో 9 జిల్లాల్లో ధాన్యం కొనుగోళ్లు జరుపుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఈ సమయానికి కేవలం 5.22 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చెయ్యగా, ఇదే సమయానికి ఈ ఏడాది నేటికి 10,59,457 మెట్రిక్ టన్నుల ధాన్యం కోనుగోలు చేశారు. అంటే గతేడాది కంటే రెంట్టింపు మొత్తంలో ఈ ఏడాది ధాన్యం కొనుగోలు జరపడంతో పాటు, 48 గంటల వ్యవధిలోనే మొత్తం 1.45 లక్షల మంది రైతులకు డబ్బులు చెల్లించడం జరిగిందని అధికారులు వివరించారు. తుఫాను ప్రభావం కారణంగా ఆందోళన చెందుతున్న రైతుల్ని అర్థం చేసుకుని, మరింత వేగంగా పెద్దఎత్తున ధాన్యం కొనుగోలు చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరిం చారు. మొత్తం ధాన్యం సేకరణలో గత 10 రోజుల్లోనే 60 శాతం జరిపినట్లు అధికారులు తెలిపారు.

### ధాన్యం సంచుల కొరత రానివ్వొద్దు

రైతులు ధాన్యం సంచుల కోసం ఇబ్బంది పడే పరిస్థితి రాకుండా చూడాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అన్నారు. వాట్సప్ ద్వారా కొనుగోళ్లు అని చెప్పాం.. దాని అమలు సక్రమంగా అవుతుందా లేదా ఫలితాలు ఎలా ఉన్నాయి అనేది కూడా సరిచూసుకోవాలని సూచించారు. రైతులు తమ చుట్టూ తిరగాలనే సంస్కృతి కనిపించకూడదని అన్నారు. ఏ రైస్ మిల్లు వాళ్లు అయినా రైతులను ఇబ్బంది పెడతాం.. ప్రభుత్వానికి సహకరించం అంటే కుదరదని.. అలాంటి వారిపై చర్యలకు వెనుకాడొద్దని సిఎం కలెక్టర్లకు సూచించారు. మిల్లుల్లో లోడింగ్‌కు ఎక్కువ సమయం పట్టకుండా చూడాలని, వాహనాలకు జీపీఎస్ విధానం అమలు చేయాలని చెప్పారు.

### ప్రతి రోజూ మీడియాకు ధాన్యం కొనుగోలు సమాచారం

ఆయా జిల్లాల్లో ప్రతి రోజూ కొనుగోలు వివరాల మీడియా ద్వారా కలెక్టర్లు, అధికారులు ప్రజలకు వివరించాలని, తద్వారా ప్రజలకు సమాచారం అందుతుందని సీఎం అన్నారు. రైతుల నుంచి ఐవీఆర్ఎస్ ద్వారా సమాచారం తీసుకుంటున్నాం. వారి నుంచి సంతృప్తి వ్యక్తం కాకపోతే దానికి అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని సీఎం అన్నారు.

ఎక్కడైనా సమస్య ఉందని తెలిస్తే ఈ సారి తానే స్వయంగా ఆ ప్రాంతానికి వెళతానని, అక్కడి నుంచే అధికారులను వివరణ కోరుతానని సీఎం అన్నారు.

ప్రభుత్వం నిధులు అందుబాటులో ఉండి.. అన్ని విధాలుగా మద్దతుగా ఉండి కూడా అధికారులు, ఉద్యోగుల వైఫల్యం వల్ల చెడ్డపేరు వస్తే ఎందుకు సహించాలని సీఎం అన్నారు. తేమ సమస్య పరిష్కరించేందుకు ప్రభుత్వ పరంగా రైతుల కోసం ఏం చెయ్యవచ్చు అనేది చూడాలన్నారు.

### బియ్యం స్మగ్లింగ్ చేస్తే ఉపేక్షించేది లేదు

రాష్ట్రంలో రేషన్ బియ్యం రీ సైక్లింగ్, స్మగ్లింగ్ అనేది పెద్ద మాఫియాగా మారిపోయిందని, ఈ సమస్య పరిష్కారం కోసం అధికార యంత్రాంగం ప్రత్యేకమై ప్రణాళికతో పనిచేయాలని ముఖ్యమంత్రి అన్నారు. బియ్యం స్మగ్లింగ్‌పై విచారణ జరిపి చర్యలు తీసుకోవడంతో పాటు, ఇకపై ఎక్కడా స్మగ్లింగ్ జరగకుండా చూడాలని ఆదేశించారు. ఉండవల్లిలో తన నివాసం నుంచి ముఖ్యమంత్రి నిర్వహించిన ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, మంత్రులు నాదెండ్ల మనోహర్, అచ్చెన్నాయుడు పాల్గొన్నారు.

# విచ్చలవిడిగా అవినీతి

మొదటి పేజీ తరువాయి..

మన హయాం కంటే రెట్టింపు ఉన్నాయి. ప్రభుత్వానికి ఆదాయం రావడం లేదు. మద్యం షాపులు ప్రభుత్వంలో ఉన్నవి తీసేశారు. ప్రతి గ్రామంలో వేలం వేసి రూ.2-3 లక్షలకు బెల్టు షాపులు నడుపుతున్నారు. లిక్కర్ మాఫియా, శాండ్ మాఫియా... ప్రతి నియోజకవర్గంలో పేకాట క్లబ్బులు. ఏ నియోజకవర్గంలో మైనింగ్ జరగాలన్నా, పరిశ్రమ నడవాలన్నా ఏం జరగాలన్నా ఎమ్మెల్యేకు ఇంత, ముఖ్యమంత్రికి,ఆయన కొడుకుకి ఇంత అని దోచుకోవడం, పంచుకోవడం జరుగుతుంది.

ఇలాంటి నేపథ్యంలో మనమంతా కలిసికట్టుగా ఏం చేయాలని ఆలోచన చేసి ఆ దిశగా అడుగులు ముందుకు వేస్తున్నాం. మన ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి మధ్య తేడా ప్రజలు గమనిస్తున్నారు. ఇవాల్టికి కూడా మన జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్‌లు ఏ గ్రామానికైనా, ఏ ఇంటికైనా ఈ మంచి చేశామని చెబుతూ గర్వంగా తలెత్తుకుని వెళ్లగలం.

99శాతం వాగ్దానాలు అమలు చేశాం. బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడే ఏ పథకం ఏ నెలలో ఇస్తామో ముందుగానే బడ్జెట్ తో పాటు సంక్షేమ కేలండర్ ను విడుదల చేసి క్రమం తప్పకుండా ఆ నెలలో బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేశాం.

ఆ రకమైన మంచి చేసినా కూడా ప్రతిపక్షంలో కూర్చోవాల్సి వచ్చింది. మనకు గత ఎన్నికల్లో 50 శాతం ఓట్ షేర్ వస్తే ఈ సారి 40 శాతం వచ్చింది.జగన్ ప్రతి ఇంటికి పలావు పెట్టాడు. కానీ చంద్రబాబు బిర్యానీ పెడతానన్నాడు కాబట్టి పొరపాటున చేయి అటువైపు పోయింది. తీరా ఇవాళ చూస్తే పలావు పోయింది, బిర్యానీ కూడా లేదు అన్న మాట ప్రతి ఇంటిలోనూ వినిపిస్తుంది.

ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి ఆ ఇంట్లో ఎవరు కనిపించినా...చిన్న పిల్లలు కనిపిస్తే నీకు రూ.15వేలు అని. వాళ్ల తల్లులు కనిపిస్తే నీకు రూ.18 వేలు అని, అంతకన్నా పెద్దవాళ్లు వాళ్ల అత్తగారు కనిపిస్తే నీకు రూ.48వేలు అని, ఆ ఇంట్లోంచి ఉద్యోగం చేసే వయస్సున్న పిల్లాడు వస్తే నీకు రూ.36 వేలు అని, ఆ ఇంట్లో రైతు కండువా వేసుకుని బయటకు వస్తే నీకు రూ.20వేలు అని చెప్పారు. ఇవాల్టికి నా దగ్గరకు వచ్చిన మన ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జీలు.. మీ దగ్గర అతి మంచితనం, అతి నిజాయితీ ఈ రెండూ మనకు సమస్యలు అంటున్నారు. కానీ రేపు మరలా మనం ఈ గుణాలతోనే అధికారంలోకి వస్తాం.

ఆరునెలల కూటమి పాలనలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఏ ఇంటికి గర్వంగా వెళ్లలేని పరిస్థితి. ఏ ఇంటికి వెళ్లినా చిన్నపిల్లలు నా రూ.15వేలు ఏమైందని.. రైతులు నా రూ.20వేలు ఏమైందని.. ఉద్యోగం కోసం వెతికే పిల్లలు నా రూ.36వేలు ఏమయ్యాయని అడిగే పరిస్థితి ఉంది. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ మోసాలుగా తేటతెల్లం అవుతున్నాయి.

మరోవైపు వ్యవస్థలన్నీ పూర్తిగా నీరుగారిపోతున్న పరిస్థితులు. స్కూళ్లలో నాడు నేడు లేదు. ఇంగ్లిషు మీడియం లేదు. మన హయాంలో రోజుకొక మెనూతో భోజనం పెట్టే గోరుముద్ద ఉండేది. ఇవాళ అధ్వాన్న పరిస్థితుల్లో మధ్యాహ్న భోజనం ఉంది. మూడో తరగతి నుంచి సబ్జెక్టు టీచర్లు, టోఫెల్ ఎత్తివేశారు. 8వతరగతి పిల్లల చేతుల్లో ట్యాబులు కూడా గాలికి ఎగిరిపోయిన పరిస్థితులు కనిపిస్తున్నాయి.

అమ్మఒడి గాలికి ఎగిరిపోయింది. విద్యాదీవెన, వసతి దీవెన కూడా ఇవ్వడం లేదు. ఇంజనీరింగ్, డిగ్రీ చదువుతున్న పిల్లలకు ప్రతి క్వార్టర్ ముగిసిన వెంటనే నాలుగో నెల వెరిఫై చేసి ఐదో నెల ఇచ్చేవాళ్లం. ఈ రోజు ఫీజు రీయింబర్స్ మెంట్ కు సంబంధించి నాలుగు త్రైమాసికాలకు సంబంధించిన ఫీజులు బకాయిలు పెట్టారు. వసతి దీవెన గాలికెగిరిపోయింది. పిల్లలు చదువుకునే కాలేజీలు యాజమాన్యాలు మీరు ఫీజు కట్టకపోతే ఒప్పుకోమని వారిని ఇంటికి పంపిస్తున్నారు.

వైద్యరంగం పరిస్థితి కూడా అంతే దయనీయంగా ఉంది. ఆరోగ్యశ్రీ సేవలు అందించే నెట్ వర్క్ ఆసుపత్రులకు మార్చి నుంచి ఇంతవరకు బిల్లులు చెల్లింపులేదు. మార్చి నుంచి నవంబరు వరకు లెక్కిస్తే.. ఇప్పటికీ ఇంకా రూ.2400 బకాయిలు ఉన్నాయి. నెట్ వర్క్ ఆసుపత్రులకు పేదలు వెళితే వైద్యులు మేం వైద్యం చేయలేమనే పరిస్థితి. 104,108 ఆగష్టు నుంచి బకాయిలు ఇవ్వడం లేదు. నడపలేని పరిస్థితి. కుయ్ కుయ్ మంటూ రావాల్సిన అంబులెన్స్ లు చతికిలపడుతున్నాయి.

మన ప్రభుత్వ హయాంలోఆరోగ్యశ్రీ పరిధిని 3350 రోగాలకు పెంచి రూ.25 లక్షల వరకు ఆరోగ్యశ్రీ కింద చికిత్స అందించాం. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరత ఉండకూడదని జీరో వేకెన్సీ పాలసీ తీసుకొచ్చాం. ప్రభుత్వ ఆసుపత్రిలో డబ్ల్యూహెచ్ ఓ, జీఎంపీ ప్రమాణాలతో మందులు ఇచ్చేలా మార్పులు తెచ్చాం. ప్రతి గ్రామంలో విలేజ్ క్లినిక్ తీసుకొచ్చి, ప్రతి పదిహేను రోజులకొకమారు ఊరికే వచ్చి వైద్యం అందించే పరిస్థితి తీసుకొచ్చాం. ఇవాళ అంతా తిరోగమనం. వ్యవసాయ రంగం కూడా కుదేలైంది.ఆర్బీకేలు స్థాపించి, ఇ-క్రాప్ పెట్టి పారదర్శకంగా ప్రతి రైతుకు ఆర్బీకే ద్వారా ఉచిత పంటల బీమా పెట్టాం. దళారీ వ్యవస్థ లేకుండా ధాన్యం నేరుగా రైతు వద్దకే వచ్చి కొనుగోలు చేసే కార్యక్రమం మనం చేస్తే... ఈరోజు ఏ రైతుకూ ధాన్యానికి కనీస మద్దతు ధర రావడం లేదు. రూ.200 నుంచి రూ.300 తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. ఆర్బీకేలు నిర్వీర్యం అయిపోయాయి. ఇ-క్రాప్ గాలికెగిరిపోయింది. పారదర్శకత పక్కకుపోయింది. తిరోగమనంలో వ్యవసాయం ఉంది.

ఆరు నెలలు అయింది. మనం ప్రజల తరఫున నిలబడాల్సిన సమయం వచ్చింది. ఆరు నెలల ప్రభుత్వ పాలన వేగంగా నడిచిపోయింది. జమిలి అంటున్నారు. అందరం చురుగ్గా ప్రజల తరపున పనిచేయాలి. ప్రజల తరపున గళం వినిపించాలి. మీ అందరినీ నేను ఒక్కటే కోరుతున్నాను. ప్రతిఒక్కరూ ప్రజలకేం కావాలి, వారికి తోడుగా అండగా ఉండాలి. ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోంది. ఇలాంటి సమయంలోనే మనం ప్రజలకు అందుబాటులో ఉండాలి. ప్రతి ఒక్కరూ దీన్ని గుర్తుపెట్టుకోవాలి.

రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేయాలి. నా జిల్లాల పర్యటన కార్యక్రమం సంక్రాంతి తర్వాత జనవరి మూడో వారం నుంచి ప్రారంభం అవుతుంది.అక్కడే నిద్ర చేస్తాను. ప్రతి బుధవారం, గురువారం ఒక్కో పార్లమెంటు నియోజకవర్గంలో రెండు రోజులు అక్కడే ఉంటాను. కార్యకర్తలతో మమేకం అవుతాను. కార్యకర్తలతో జగనన్న, పార్టీ బలోపేతానికి దిశ నిర్దేశం అన్న పేరుతో ఈ కార్యక్రమం చేస్తాను.

పార్టీ గట్టిగా నిలబడాలంటే ఆర్గనైజేషన్ బలంగా ఉండాలి. ప్రతి గ్రామంలోనూ, మండలంలోనూ, నియోజకవర్గంలో వైయస్సార్సీపీ బలంగా ఉంది. దీన్ని మరింత బలోపేతం చేయాలి. నా పర్యటనలోగా జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి పార్టీ కమిటీలు పూర్తి చేయాలి. నా కార్యక్రమం మొదలైనప్పుడు గ్రామ స్థాయి, బూత్ కమిటీల వరకు నియామకాలు పూర్తి చేద్దాం. ఈ కమిటీల పూర్తైన తర్వాత ప్రతి సభ్యుడికీ సోషల్ మీడియా మాధ్యమంలో ఉండే ట్విట్టర్, ఇన్ స్టా, ఫేస్ బుక్, వాట్సప్, యూట్యూబ్ అన్ని అకౌంట్లు ఉండాలి. మన గ్రామంలో ఏం జరుగుతున్నా అన్యాయాన్ని ప్రశ్నించాలి. ఆసుపత్రిలో డాక్టర్ ఎందుకు లేడు? పెన్షన్ ఎందుకు ఇవ్వడం లేదు? అమ్మఒడి ఏమైంది? ఇలా ప్రతిదీ ఫోటో తీసి అప్ లోడ్ చేయాలి.

మనం కేవలం చంద్రబాబుతో యుద్ధం చేయడం లేదు. ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5 లాంటి చెడిపోయిన నెగిటివ్ మీడియాతో యుద్ధం చేస్తున్నాం. వీళ్లు ఆకాశం నుంచి ఒక అబద్దాన్ని సృష్టిస్తారు.దానికి రెక్కలు కట్టి ఇంత మందితో ప్రచారం చేస్తారు. ఇవన్నీ తిప్పికొట్టాలంటే వాళ్ల కంటే మనం బలంగా తయారు కావాలి. అలా జరగాలంటే ప్రతి కార్యకర్త విప్లవంలా పనిచేయాలి.

మోసంతో అధికారంలో వచ్చిన వీళ్లు ప్రజల కోపానికి గురికాకతప్పదు. అప్పుడు వీళ్లు ఎంత దూరంలో పడతారంటే... తెలుగుదేశం పార్టీకి సింగిల్ డిజిట్ కూడా రాని రోజులు మనం చూస్తాం. మనం అందరం కలిసికట్టుగా నిలబడాల్సిన సమయం ఇది.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం 06, డిసెంబర్ 2024




## విఎంఆర్‌డిఎ చైర్మన్ ప్రణవ్ గోపాల్‌కి కూటమి ఎమ్మెల్యేల శుభాకాంక్షలు

ఇటీవల విఎంఆర్‌డిఎ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎం.వి. ప్రణవ్ గోపాల్‌ని కూటమి పార్టీ ఎమ్మెల్యేలు ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా శాలువా వేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎంఎల్‌ఏ పల్లా శ్రీనివాసరావు, ఉత్తర ఎంఎల్‌ఏ విష్ణుకుమార్ రాజు, వెస్ట్ ఎంఎల్‌ఏ గణ బాబు, సౌత్ ఎంఎల్‌ఏ వంశీకృష్ణ శ్రీనివాస్, తూర్పు ఎంఎల్‌ఏ వెలగపూడి రామకృష్ణ బాబు పాల్గొన్నారు.



## తెలంగాణలో ప్రజాస్వామ్యానికి ముప్పు

- ప్రశ్నించే హక్కులపై అరెస్టులు, దాడులు
- హరీష్ రావు, కౌశిక్ రెడ్డిలపై అక్రమ అరెస్ట్ చర్యలపై ఖండన
- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దాసోజు శ్రవణ్

హైదరాబాద్,మహానాడు:

తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్య హక్కులను అణచివేసేందుకు ప్రభుత్వం చేస్తున్న చర్యలను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. ప్రతిపక్షాలపై అక్రమ కేసులు నమోదు చేసి ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేయాలని ప్రభుత్వం సంకల్పించినట్లు స్పష్టమవుతోంది అని సీనియర్ నాయకులు దాసోజు శ్రవణ్ మండి పడ్డారు. కౌశిక్ రెడ్డి అరెస్టు హేయమైన చర్య. హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటికి పోలీసులు అనుమతి లేకుండా చొరబడి, తలుపులు పగలగొట్టి అరెస్టు చేయడం రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్వహిస్తున్న నిరంకుశ పాలనకు నిదర్శనమని దాసోజు శ్రవణ్ అన్నారు. ప్రశ్నించడమే నేరమా? కౌశిక్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించడం ఈ అరెస్టుకు కారణమని పేర్కొన్నారు.

**ఫోన్ టాపింగ్:** ఫోన్ టాపింగ్ జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేసినప్పటి నుంచి కౌశిక్ రెడ్డిపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని దాసోజు తీవ్రంగా ఖండించారు. మాజీ మంత్రి హరీష్‌రావు పట్ల ప్రభుత్వం చేస్తున్న కుట్రలు ప్రజాస్వామ్య వ్యవస్థపై విరుచుకుపడే విధంగా ఉన్నాయని, ఇది ప్రజల ఆగ్రహానికి కారణమవుతుందని బీఆర్ఎస్ హెచ్చరించింది.

**అక్రమ కేసులు:** హరీష్‌రావుపై ఒక చీటర్ ఫిర్యాదు ఆధారంగా అనేక కేసులు నమోదు చేసి, ఆయనను జైలుకు పంపేందుకు కుట్ర పన్నడం అన్యాయమని దాసోజు శ్రవణ్ పేర్కొన్నారు. ఇది కేవలం వ్యక్తిగత స్థాయిలోనే కాకుండా, బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా ప్రభుత్వం కట్టుబడి ఉన్న కుట్రగా భావించాలని ఆయన అన్నారు.



ప్రశ్నించే హక్కు హరించబడుతోంది. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు, ప్రతిపక్షాలు ప్రశ్నించే హక్కు కోల్పోయే దుస్థితి నెలకొంది అని ఆయన అన్నారు.

**అణచివేత:** ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అరెస్టుల బారిన పడుతున్నారు. ఇది దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నామన్నారు.

**నియంతృత్వ పాలన:** ముఖ్యమంత్రి ప్రజాస్వామ్య విలువలను అణచివేస్తూ ప్రజల గొంతులను మూయిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ ఖండిస్తుంది.

ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు కాలేదని ప్రశ్నించిన ప్రతిసారి ప్రభుత్వ నాయకులు, పోలీసుల ద్వారా ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు వేస్తున్నారు. ప్రజల న్యాయమైన ప్రశ్నలు: ఏడాది గడుస్తున్నా గ్యారంటీలు అమలు చేయకపోవడాన్ని ప్రశ్నించడం న్యాయం అని, దీనికి బదులుగా అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య విరోధమని దాసోజు శ్రవణ్ అన్నారు.

ప్రజల అవగాహన అవసరం. తెలంగాణ ప్రజలు ఇలాంటి అన్యాయానికి వ్యతిరేకంగా నిలబడాలి.

**పోలీసు వ్యవస్థ దుర్వినియోగం:** పోలీసులను భయభ్రాంతులకు గురిచేసివారి ద్వారా ప్రతిపక్షాలపై కుట్రలు చేయించడం తీవ్రంగా ఖండించాల్సిన అంశమని అన్నారు.

**ప్రజాస్వామ్య పరిరక్షణ:** ప్రజలు ఇక మౌనంగా ఉండకూడదని, ప్రభుత్వాన్ని తగిన బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని శ్రవణ్ అన్నారు. బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఉపేందర్, మన్నె గోవర్ధన్ రెడ్డి, రజిత రెడ్డి తదితరులు ఈ ప్రెస్‌మీట్‌లో పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్య అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం..

- సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి

బాపట్ల,మహానాడు:

ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు.

ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లా ఇంచార్జి మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ లు గురువారం బాపట్లకు చేరుకున్నారు. జిల్లా కలెక్టర్ జె వెంకట మురళితో కలిసి బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలు, సభా వేదిక ఏర్పాట్లను మంత్రులు పరిశీలించారు. మెగా విద్యార్థుల పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ కి హాజరయ్యేందుకు వస్తున్నందున పాఠశాల తరగతి గదులు, విద్యార్థుల తల్లులకు నిర్వహించే రంగవల్లులు, తండ్రులకు నిర్వహించే టగ్గాఫ్ వార్ పోటీల నిర్వహణ, ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు.

వర్షం వస్తే కార్యక్రమానికి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. సభా వేదిక, ప్రాంగణం ఏర్పాట్లను సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. పాఠశాలలో 919 మంది విద్యార్థులు నమోదు కాగా, ప్రస్తుతం 818 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని మంత్రులకు కలెక్టర్ వివరించారు. తరగతి గదుల విశాలత లేకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశానికి ఇబ్బందులు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

పిఏ సిస్టం నడిపించడంలో అవాంతరాలు రాకుండా చర్యలు తీసుకోవాలని సమాచార శాఖ ఏడిని ఇంచార్జి మంత్రి ఆదేశించారు. మీడియా పాసుల ఇవ్వడంలో సమస్యలు రాకుండా చూడాలన్నారు. పాఠశాల ప్రాంగణమంతా కలియతిరిగారు.

రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 7వ తేదీన మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ లు ప్రారంభమవుతాయని జిల్లా ఇంచార్జి మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. బాపట్లలో నిర్వహించే రాష్ట్రస్థాయి కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి



నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ, హెచ్ ఆర్ డి మంత్రి నారా లోకేష్ హాజరవుతున్నారని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు. పాఠశాలల అభివృద్ధి, పిల్లల చదువులు, వ్యక్తిత్వ వికాసం పెంపొందించడానికే రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు.

పాఠశాలల్లో విద్యార్థులు ఎలా చదువుతున్నారు, ఏ రంగాల్లో ఆసక్తితో ఉన్నారనే అంశాలను గుర్తించడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. విద్యార్థులు నిర్లప్తంగా ఉంటే అందుకు కారణాలు, వారిలో అసంతృప్తి, ఏ సబ్జెక్టులలో బలహీనంగా ఉన్నారో గుర్తించి వారిని సరైన మార్గాలోకి తెచ్చేలా తల్లిదండ్రులతో చర్చించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. విద్యార్థులలో క్రమశిక్షణ నేర్పేలా తల్లిదండ్రులకు వ్యక్తిగత క్రమశిక్షణ అలవర్చడం, వారి నుంచి సూచనలు, సలహాలు తీసుకుంటామన్నారు. ఎన్‌సిఆర్‌టి నిబంధనల ప్రకారం పాఠశాలల్లో విద్యాబోధన జరుగుతుందో లేదో క్షేత్రస్థాయిలో పరిశీలించి, విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని జిల్లా ఇంచార్జి మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకం, సరైన విధానంలో విద్యాబోధన సాగుతుందో లేదో తెలుసుకుంటామన్నారు.

పిల్లల చదువులు, వ్యక్తిత్వ వికాసం, నాణ్యమైన విద్యా బోధన అందించే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములైన పూర్వ విద్యార్థులను గుర్తించి ఆహ్వానించడం, అభినందించడం ద్వారా వారిని ప్రోత్సహించినట్లు అవుతుందన్నారు. మరింత మంది ముందుకు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా ప్రతినిధులు ఎవరి నియోజకవర్గాలలో వారు ఈ తల్లిదండ్రుల సమావేశానికి హాజరు కావాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందన్నారు.

ఎక్కడా రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా సాదా సీదాగా రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమం నిర్వహించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రాజకీయ పార్టీ నాయకులు పాల్గొనడం, పార్టీ జెండాలు, బ్యానర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వంటివి లేకుండా పూర్తిగా తల్లిదండ్రులతోనే ఈ సమావేశం జరిగేలా ప్రణాళికల రూపొందించినట్లు వివరించారు. కేవలం విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర వ్యాప్తంగా సర్వసాధారణంగానే సమావేశాలు నిర్వహించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

2014 నుంచి 2019 వరకు బాపట్ల ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ఫలితాలు 90 శాతానికి పైగా ఉన్నాయని చెప్పారు. ప్రస్తుతం 29 శాతానికి పడిపోయాయని మంత్రి చెప్పారు. విద్యాభివృద్ధి అంటే మౌలిక సదుపాయాలు మాత్రమేకాదని, నిబంధనల మేరకు ఉపాధ్యాయులను నియమించడం, విద్యా బోధనపై దృష్టి సారించడం ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల, చీరాల, పర్చూరు శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, ఎం ఎం కొండయ్య, ఏలూరి సాంబశివరావు, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, బుడా చైర్మన్ రాజశేఖరబాబు, మాజీ శాసనసభ్యులు చీరాల గోవర్ధన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పరువు తీసేలా రేవంత్ భాష

- రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర పేరుతో ఏకం చేస్తానంటే, రేవంత్ రెడ్డి సామాజిక బహిష్కరణ అంటున్నారు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆగ్రహంబీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు ఫైర్

హైదరాబాద్,మహానాడు:

కులగణనలో పాల్గొనని వాళ్లను సామాజిక బహిష్కరణ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం హాస్యాస్పదం.రేవంత్ రెడ్డికి సామాజిక బహిష్కరణ పదానికి అర్థం తెలిసి మాట్లాడారా? తెలియక మాట్లాడారా? ముఖ్యమంత్రి బాధ్యాతారాహిత్యంగా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. సమాజంలో అల్లకల్లోలం సృష్టించాలని కాంగ్రెస్ భావిస్తుందా? ముఖ్యమంత్రి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర పేరుతో ఏకం చేస్తానంటే, రేవంత్



రెడ్డి సామాజిక బహిష్కరణ అంటున్నారు.

ప్రధాని, కిషన్ రెడ్డి, గుజరాత్‌పై చేస్తున్న రేవంత్ రెడ్డి విమర్శలు సరైనవి కావు. గుజరాత్, కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలపై బహిరంగ చర్చకు సిద్ధం. రేవంత్ రెడ్డి మాట్లాడే భాషను మార్చుకోవాలి. తెలంగాణ భాష పరువు తీసేలా రేవంత్ రెడ్డి మాట్లుడుతున్నారు.

## ఉత్తమ్, రేవంత్ మా ఫోన్లు ట్యాపింగ్ చేస్తున్నారు

- రేవంత్ రెడ్డితో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి ప్రాణభయం
- రాజ్యాంగేతర శక్తులుగా రేవంత్ రెడ్డి సోదరులు
- బిఆర్ఎస్ నేత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్


హైదరాబాద్,మహానాడు:

సీఎం రేవంత్ రెడ్డితో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి ప్రాణభయం ఉన్నది. సీఎం రేవంత్ రెడ్డి మా నాయకుల ఫోన్లతో పాటుగా, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇతర నాయకుల ఫోన్లు ట్యాపింగ్ చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో భయానక పరిస్థితిలు నెలకొన్నాయి. రాజ్యాంగ హక్కులు కాపాడాల్సిన పోలీసులు, సీఎం రేవంత్ రెడ్డికి కొమ్ముకాస్తున్నారు. గాంధీభవన్ నుంచి FIRలు నమోదు అవుతు న్నాయి. ఆ FIR ఆధారంగా పోలీసులు కేసులు పెడుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సోదరులు రాజ్యాంగేతర శక్తులుగా మారుతున్నారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ దాక, కొడంగల్ నుంచి కోదాడ దాక బిఆర్ఎస్ పార్టీల నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారు.

ఓటుకు నోటు కేసులో జైలుకు వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి హెూంమంత్రి, ముఖ్యమంత్రిగా మారిండు. ఇది మన రాష్ట్ర ప్రజల దురదృష్టం. మా పార్టీ నాయకుడు కేటీఆర్, ఇతర నాయకులపైన అక్రమ కేసులు పెడుతున్నారు. తెలంగాణ ప్రజల పక్షాన రైతుల పక్షాన పోరాడుతున్న హరీష్ రావు పైన అక్రమ కేసులు పెడుతున్నారు. ఈనెల 9 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో అధికార కాంగ్రెస్ పార్టీని ఉతికి ఆరేస్తామని మమ్మల్ని జైలుకు పంపించే ప్రయత్నం చేస్తున్నారు. బిఆర్ఎస్ అడ్డుకుంటుంటే మా పైన అక్రమ కేసులు పెడుతున్నారు. 25 రోజులుగా పట్నం నరేందర్ రెడ్డిని జైల్లో పెట్టారు. కొడంగల్ నియోజకవర్గ ప్రజలకు దూరం చేశారు.

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పైన కేసు హాస్యాస్పదం. పాడి కౌశిక్ రెడ్డి ప్రాణాలకు ప్రమాదం ఉన్నదని నాతో అనేక సార్లు చెప్పారు. ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ అనుచరులు చంపుతారు అని నాతో అనేక సార్లు చెప్పాడు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్ ACP వెంకట రెడ్డి అపాయింట్మెంట్ తీసుకుని ఫిర్యాదు చేసేందుకు, పాడి కౌశిక్ రెడ్డి బంజారా హిల్స్ పోలిస్ స్టేషన్ కు వెళ్ళాడు.

ఫోన్ ట్యాపింగ్ , ప్రాణాలకు ప్రమాదం ఉన్నదనీ కౌశిక్ రెడ్డి ఫిర్యాదు చేసేందుకు వెళ్ళాడు.కౌశిక్ రెడ్డి



ఫిర్యాదు పోలీసులు తీసుకోలేదు. తీసుకోగపోగా ఆయన పైనే కేసు నమోదు చేశారు. పాడి కౌశిక్ రెడ్డి పైన అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేసి బంజారా హిల్స్ పోలిస్ స్టేషన్లో చిత్ర హింసలకు గురి చేస్తున్నారు.

ప్రజా ప్రతినిదులు కానీ వారికి పోలిస్ శాఖ బందోబస్తు కల్పిస్తుంది. సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డికి పోలీస్ శాఖ రక్షణ కల్పిస్తుంది. ప్రజా ప్రతినిధి అయిన కౌశిక్ రెడ్డికి పోలిస్ శాఖ ఎందుకు రక్షణ కల్పించదు? మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఇష్టం వచ్చినట్లు సీఎం రేవంత్ రెడ్డి తిట్టాడు. ఆయన పైన BNS యాక్ట్ క్రింద ఎందుకు కేసు పెట్టడం లేదు? దోపిడీకి వ్యతిరేకంగా బిఆర్ఎస్ పోరాటం చేస్తుంది. తెలంగాణ తల్లికి జరుగుతున్న అన్యాయం పైన బిఆర్ఎస్ పోరాటం చేస్తుంది.

పట్నం నరేందర్ రెడ్డి నేరం ఒప్పుకోకున్న, కుట్ర పూరితంగా నేరం మోపారు. తెలంగాణ రాష్ట్రంలో జైళ్లో ఉండాల్సిన సంఖ్యా 7 వేలు మాత్రమే. తెలంగాణ రాష్ట్ర 4 కోట్ల మంది ప్రజలను అరెస్ట్ చేసి ఏ జైల్లో పెడుతావు రేవంత్ రెడ్డి. మా నాయకులను అరెస్ట్ చేసి తెల్లవారు జామున, రాత్రిపూట జడ్జిల ముందు నిలబెడుతున్నారు. కోర్టులు మొట్టికాయలు వేస్తున్న ఈ ప్రభుత్వ వైఖరి మారడం లేదు.

ఈ ప్రభుత్వ వైఖరి పైన రాష్ట్ర ప్రజలు గమనించాలి. మాజీ మంత్రి హరీష్ రావు, జగదీశ్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ శంభీ పూర్ రాజును వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ డిమాండ్ చేస్తుంది. రేవంత్ రెడ్డి నుంచి కౌశిక్ రెడ్డి ప్రాణభయం ఉన్నదనీ అనేక సార్లు నాకు చెప్పాడు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని ప్రభుత్వం టార్గెట్ చేస్తుంది. ఫోన్ ట్యాపింగ్ అనేది దేశ భద్రతకు సంబంధించిన విషయం. మా నాయకుల ఫోన్లతో పాటుగా, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫోన్ ఇతర నాయకుల ఫోన్లు సీఎం రేవంత్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారు.

## కియా పనితీరు భేష్

- మంత్రి వాసంశెట్టి సుభాష్
- కియా అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తాం మంత్రి సవిత

పుట్టపర్తి,మహానాడు:

కియా పరిశ్రమ ప్రభుత్వ నియమ నిబంధనలు పాటిస్తూ కార్మిక ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేయడం ఎంతో అభినందనీయమైనదని రాష్ట్ర కార్మిక పరిశ్రమలు బాయిలర్స్ ఇన్సూరెన్స్ మరియు ఆరోగ్య సంరక్షణ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు.

తొలిసారి కార్మిక శాఖ మంత్రిగా పెనుగొండ ఎర్ర మంచు ఎర్రమంచి గ్రామం వద్ద ఉన్న కియా కార్ల పరిశ్రమను రాష్ట్ర బీసీ మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం జౌళి మరియు వస్త్ర పరిశ్రమ శాఖ మంత్రి సవిత కలిసి గురువారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా కియా యాజమాన్యం మంత్రులకు కియా యాజమాన్య ప్రతినిధులు సీఈవో కబ్ డాంగ్లీ, హెచ్ ఓ డి లు మిస్టర్ హాన్, మిస్టర్ మా ,మిస్టర్ శాంగ్ జే డా.పాటిల్, డా. సోమశేఖర్ రెడ్డి తదితరులు ఘనంగా స్వాగతించారు. అనంతరం పిఆర్ఓ రాజశేఖర్ ఆధ్వర్యంలో కియా పరిశ్రమ ద్వారా చేపట్టిన అభివృద్ధి సి.ఎస్.ఆర్.పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమం ను మంత్రులు వీక్షించారు.

ఆ తర్వాత కియా సేఫ్టీ అధికారి రియాజ్ భాషా ఆధ్వర్యంలో జరిగిన ఫైర్ మాక్ డ్రిల్ గ్యాస్ లీకేజీ డెమోను కార్మిక మంత్రి తిలకించారు. ఇందులో భాగంగా పరిశ్రమలో అకస్మాత్తుగా అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన భద్రత చర్యలను ఆధునిక సాధన ద్వారా డెమో కార్యక్రమం నిర్వహించారు.

అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లా కరువు ప్రాంతంలో కియా పరిశ్రమ స్థాపన ద్వారా ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి పొందుతున్నారని, గతంలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు కియా పరిశ్రమ స్థాపనకు ఎంతగానో కృషి చేశారని



మంత్రి గుర్తు చేశారు. ప్రస్తుతం కియా పరిశ్రమ మరియు అనుబంధ సంస్థలో సుమారు 20వేలమంది దాకా ఉపాధి పొందడం ఎంతో హర్షణీయమన్నారు. కార్మిక శాఖ మంత్రిగా తాను తొలిసారిగా కియా పరిశ్రమను సందర్శించడం తనకెంతో చక్కటి అనుభూతి లభించిందని అంతేగాక ఇతర పరిశ్రమలకు కియా ఎంతో ఆదర్శంగా నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. కియా యాజమాన్యం కూడా నూతన సాంకేతిక పరిణామాలతో కారులను ఉత్పత్తి చేయడం స్ఫూర్తిదాయకమన్నారు.

గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పలు పరిశ్రమల్లో భద్రత లోపాల కారణంగా 34 మంది మరణించడం జరిగిందని ఇలాంటి ప్రమాదాలు భవిష్యత్తులో పునరావతం కాకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో వసుధ మిశ్రా కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. తద్వారా పరిశ్రమల్లో జరిగే ప్రమాదాలపై భద్రత లోపాల పై వాస్తవ లను నివేదికలు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు.

ప్రస్తుతం కియా పరిశ్రమ లో ఉన్నటువంటి భద్రత సదుపాయాలు ఇతర పరిశ్రమలకు ఎంతో ఆదర్శంగా ఉన్నాయన్నారు. వసుధా మిశ్రా కమిటీ కూడా కియాను సందర్శించి ఆధునిక భద్రత ఏర్పాట్ల చర్యలు గురించి నివేదిక లో పొందుపరచి పరిశ్రమల్లో జరిగే ప్రమాదాల నివారణ కై సాధన చేసే విధంగా చర్యలు గైకొంటామని మంత్రి తెలిపారు. ముఖ్యంగా కార్మికుల ఆరోగ్య సంరక్షణ కోసం ఈఎస్ఐసి (ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ సంస్థ) కేటాయించినటువంటి కేంద్ర ప్రభుత్వం కేటాయించిన సుమారు రూ . 610 కోట్లు నిధులను గత ప్రభుత్వం సద్వినియోగం చేసుకోలేక



పోయిందని మంత్రి వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనతి కాలంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక పరిశ్రమలు స్థాపించబడుతున్నాయని, అలాగే పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం అన్ని విధాల ప్రోత్సహిస్తున్నట్లు మంత్రి తెలి పారు. కియా పరిశ్రమలో స్థానిక నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రత్యేకంగా కియా యాజమా న్యాన్ని మంత్రి కోరారు. అలాగే సుమారు 3 గంటలకు పైగా కియా పరిశ్రమలో మంత్రి కలియ తిరిగి వివిధ విభాగాలను పరిశీలించారు.

అంతకుముందు మంత్రి సవిత మాట్లాడుతూ.. కియా అభివృద్ధికి అన్నివిధాల సహకరిస్తామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా శ్రీ సత్య సాయి జిల్లాకు కియా పరిశ్రమ స్థాపన ద్వారా గుర్తింపు లభించిందని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషివల్లనే ఇది సాధ్యమైందని మంత్రి తెలిపారు. ముఖ్యంగా కియా ట్రైనింగ్ సెంటర్‌లో మరింతగా యువతకు అంతర్జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి యాజమాన్యానికి సూచించారు.

కియా పరిశ్రమ రాష్ట్రంలోనే దినదినాభివృద్ధి చెందుతున్నదని, పరిశ్రమను అన్న విధాల ప్రభుత్వం ద్వారా ప్రోత్సహిస్తామని మంత్రి తెలిపారు. సిఎస్ఆర్ పనులకు సంబంధించి ప్రజలకు అవసరమైన మేరకు జిల్లాలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమైన మంత్రి సవిత తెలిపారు. కార్యక్రమంలో కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ బాలు నాయక్ ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ కేశవులు, లేబర్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మీనరసయ్య, ఆయా శాఖల అధికారులు, కర్మాగార యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ రాజ్యం కాదు పోలీసుల రాజ్యం

- ఫిర్యాదు తీసుకునే ధైర్యం ప్రభుత్వానికి లేదు
- గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ వద్ద మీడియాతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

గచ్చిబౌలి,మహానాడు:

పాడి కౌశిక్ రెడ్డి ఏసీపీకి ఫోన్ చేసి అపాయింట్మెంట్ తీసుకుని బంజారాహిల్స్ స్టేషన్ కు వెళ్లారు. అక్కడ ఏసీపీ లేకపోవడంతో సీఐను ఫిర్యాదు తీసుకోవాలని పాడి కౌశిక్ రెడ్డి కోరారు. సిఐని ప్రశ్నించినందుకు పాడి కౌశిక్ రెడ్డిపై కేసులు పెట్టారు. ఉదయం 10 గంటలకు అరెస్టు చేస్తే ఇప్పటి వరకు రిమాండ్ చేయలేదు. పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్ళి నందుకు హరీష్ రావు, జగదీష్ రెడ్డి,ఇతర నేతలను అరెస్టు చేశారు. ఫిర్యాదు తీసుకునే ధైర్యం ప్రభుత్వానికి లేదు. ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజు వస్తుంది. పాడి కౌశిక్ రెడ్డిపై కేసులు ఉపసంహరణ చేయాలి. ఎమ్మెల్యేలను కోర్టు మూసిన తర్వాత పంపించాలనే జాప్యం చేస్తున్నారు. ఇందిరమ్మ రాజ్యం కాదు పోలీసుల రాజ్యం నడుస్తుంది. ఇందిరమ్మ రాజ్యం ఎమర్జెన్సీని తలపిస్తుంది. అక్రమ కేసులను వెనక్కి తీసుకోవాలి. అరెస్టు చేసిన బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలి.





ఉండవల్లి నివాసంలో మానవ వనరుల అభివృద్ధి మంత్రి, తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ని కలిసి పార్టీ వ్యవహారాలు సభ్యత్వ నమోదు, ఇతర విషయాలపై చర్చించిన ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం రఘురామ్..




హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన BLOOD SPEAKS TO పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

జనం గుండె చప్పుడు

# మహానాడు

4

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 06, డిసెంబర్ 2024 ||

## గ్రామీణం నుంచి ఖండాంతరాల వరకు పోస్టల్ సేవలు

● పార్లమెంటులో కేంద్ర మంత్రి పెమ్మసాని




న్యూఢిల్లీ: పోస్టల్ శాఖ పని తీరుపై కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. పల్లె గడప నుంచి ప్రపంచమంతా పోస్టల్ శాఖ సేవలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో ఎలా అంచెలంచెలుగా విస్తరిస్తుందో సభకు స్పష్టం చేశారు. గురువారం పార్లమెంటులో పోస్టల్, బ్యాంకింగ్ సేవలపై మాట్లాడారు. స్టాంపుల నుంచి పొదుపు వరకు, పోస్ట్ కార్డుల నుంచి పేమెంట్ బ్యాంకుల వరకు, లేఖల నుంచి జీవనోపాధి వరకు, పోస్టాఫీసులు నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో మార్పులు చెందాయి. గ్రామీణ సమాజానికి, మహిళలకు ఆర్థిక జీవనోపాధికి ఇవి వెన్నెముకగా మారాయన్నారు.

పోస్ట్ కార్డు మెయిల్ నుంచి పొదుపు బ్యాంకులు, చెల్లింపు బ్యాంకుల వరకు సేవలను అందిస్తున్నామని తెలిపారు. గవర్నమెంట్ టు సిటిజన్, బిజినెస్ టు సిటిజన్ సర్వీసులతో సహా 80కిపైగా సేవలను గ్రామీణ ప్రజలకు చేరువ చేస్తున్నామన్నారు. బిల్లులు చెల్లింపులు, రైలు టికెట్లు, ఎంజీఎన్ఆర్జీఎస్, పీఎం కిసాన్ వంటి ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు అందించడంలో పోస్టాఫీసులు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.

## ప్రభుత్వ నిర్బంధం దేనికి సంకేతం?

◆ మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



హైదరాబాద్,మహానాడు: మాజీ మంత్రి హరీశ్ రావును పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సరికాదు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కోసం పోలీసులు రావలసిన అవసరం లేదు. అతన్ని నేనే తీసుకొస్తా అని స్వయంగా హరీశ్ రావు చెప్పినా కూడా పోలీసులు వినడం లేదు. ప్రభుత్వ నిర్బంధం దేనికి సంకేతం? మీరే ప్రజా పాలన అంటున్నరు. మీ కారణంగానే బాధలు పడుతున్నం, ఇదెటువంటి ప్రజాస్వామ్యం మీరే ఆలోచించుకోవాలి. కౌశిక్ రెడ్డి కుటుంబీకులకు చెప్పకుండా అరెస్టు చేయడం, ఎఫ్ఐఆర్ చూపకపోవడం సరికాదు.

## బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

◆ **బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్‌లో అక్రమంగా అరెస్టు చేసిన పాడి కౌశిక్ రెడ్డి ని కలవడానికి వెళ్ళిన ఎమ్మెల్యేలను, మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావుని అడ్డుకున్న పోలీసులు.**



హైదరాబాద్,మహానాడు: అక్రమంగా అరెస్టు చేసిన పాడి కౌశిక్ రెడ్డిని ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా కాలయాపన చేస్తున్న పోలీసులు, ఈ అరెస్టుపై ఎటువంటి సమాచారం ఇవ్వకుండా కోర్టుకు పంపియ్యకుండా సమయాన్ని వృధా చేస్తూ, విచారణ పేరుతో తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తు కనీసం వారిని కలవనీయకుండా చేస్తున్నారు. పాడి కౌశిక్ రెడ్డి ని వెంటనే కోర్టుకు హాజరు పరచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## ఉత్సవాలు మాసికం లాగా చేసుకుంటున్నారు

◆ రేవంత్ రెడ్డి పాలనలో మళ్లీ తుపాకీ రాజ్యం

◆ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



హైదరాబాద్,మహానాడు:

రేవంత్ రెడ్డి పాలనలో మళ్లీ తుపాకీ రాజ్యం నడుస్తున్నది. బీఆర్ఎస్ నాయకుల మీద కక్షతో అక్రమ కేసులు పెడుతున్నది. సీఎం రేవంత్ రెడ్డి డైరెక్షన్లోనే ఇదంతా జరుగుతున్నది. ఎమ్మెల్యే ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా, ఉల్టా కేసు పెడతారా? మాజీ హోం మంత్రి కి కూడా కనీసం గౌరవం ఇవ్వడం లేదు. కాంగ్రెస్ పాలనలో ఏ పల్లెకు వెళ్లినా ఎవరూ సంతృప్తిగా లేరు. ప్రజా పాలనకు ఏడాది ఉత్సవాలు జరుపుకుంటున్నారు. కానీ, ప్రజలు మాత్రం ఏడాది మాసికం లాగా జరుపుకుంటున్నారు. సమైక్య పాలనలో వేలాది మంది పోలీసుల మధ్య జైబోలో తెలంగాణ ఉద్యమించినం. కేసులు మాకు కొత్త కాదు, మేం ఎన్నడూ భయపడం, లక్ష కేసులు పెట్టినా మేం ఎదుర్కొంటం, తగిన గుణపాఠం చెబుతాం.

లగచర్లలో ఏం జరిగిందో నీకు తెలిసిపోయింది కదా? తెలంగాణ ప్రజలు మిమ్మల్ని అసహ్యించుకుంటున్నరు. సీఎం రేవంత్ రెడ్డీ ముందు నువ్వు ఆ ఫ్రస్టేషన్ నుంచి బయటకు రా. మా బీఆర్ఎస్ నాయకులందరినీ విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

## ప్రశ్నించే గొంతు లేకుండా చేయాలనేదే రేవంత్ కుట్ర

◆ మాజీ మంత్రులు, హరీష్ రావు, జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అక్రమ అరెస్టుపై ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

హైదరాబాద్,మహానాడు:



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను గుర్తు చేస్తే అరెస్టు లా గురుకులాల్లో విద్యార్థుల మరణాలపై ప్రశ్నిస్తే అరెస్టులు, కేసులు. ప్రధాన ప్రతిపక్షం గా ప్రభుత్వం చేస్తున్న తప్పులపై నిలదీస్తే కేసులా?

తెలంగాణ రాష్ట్రం లో ప్రశ్నించే గొంతు లేకుండా చేయాలనేదే రేవంత్ రెడ్డి సర్కార్ కుట్ర. ఈ కుట్ర లో భాగంగానే తెలంగాణ లో మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకుల అరెస్ట్ లు అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు..

ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కారు ఏడాది పాలనలో హామీలను విస్మరించిందని, అభివృద్ధి లేకపోగా తెలంగాణ ఆగమైందన్నారు. లగచర్లలో ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వమని చెప్పిన రైతులపై అక్రమంగా సర్కారు కేసులు బనాయించి జైలుకు పంపిందన్నారు.

రాష్ట్రంలో అప్రజాస్వామిక పాలనా కొనసాగుతున్నది. కాంగ్రెస్‌ది ప్రజా పాలన కాదని, ప్రతీకార పాలనగా అని అన్నారు. ఇందుకేనా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నది? మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి తోపాటు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకుల అరెస్ట్ లు అప్రజాస్వామికం..తక్షణం విడుదల చేయాలన్నారు.

## చెస్‌లో ప్రతిభ కనబరిచిన చిరాగ్‌ను అభినందించిన దేవినేని

గొల్లపూడి, మహానాడు: చెస్ లో ప్రతిభ కనబరిచిన చిరాగ్ ను తెలుగుదేశం పార్టీ(టీడీపీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు అభినందించారు. సింగపూర్ లో ఇటీవల నిర్వహించిన చెస్ ఛాంపియన్ షిప్‌లో నలంద స్కూల్ లో విద్యనసభ్యసిస్తున్న విద్యార్థి కొమ్మినేని చిరాగ్ ప్రతిభ చూపాడు. గురువారం సాయంత్రం విజయ వాడ రూరల్ మండలం గొల్లపూడి కార్యాలయంలో దేవినేని ఉమా చిరాగ్‌ను ప్రత్యేకంగా అభినందించి, దుశ్శాలువాతో సత్కరించారు.



అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన ఛాంపియన్ షిప్ లో చిరాగ్ 1456 రేటింగ్ సాధించాడు. తొమ్మిదో రౌండ్లో 41/2 పాయింట్లు సాధించి సింగపూర్ కు చెందిన సతీష్ సాత్విక్(1503)తో డ్రా చేశాడు. అలాగే భారతదేశానికి చెందిన అక్షర గోబీనాథ్(1441)తో ఆడి విజయం సాధించాడు. ఈనెల 1న వరల్డ్ చెస్ ఫెడరేషన్ సందర్భంగా ఛాంపియన్ షిప్ నిర్వాహకులు రేటింగ్‌ను విడుదల చేశారు.






## రెండేళ్లలో 3వేల ఎలక్ట్రిక్ బస్సులు

◆ కాలం చెల్లిన వాహనాలను స్క్రాప్ కు పంపాలి

◆ మధ్యాహ్న భోజనాలకూ సన్నబియ్యం అందిస్తాం

◆ ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మహానాడు:

ప్రజా పాలనకు ఏడాది పూర్తయిన సందర్భంగా రవాణా శాఖ సిబ్బంది సాధించిన విజయాలను గుర్తు చేయాలనే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశాం.. ఆరు గ్యారెంటీలలో భాగంగా డిసెంబర్ 9న ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేసాం. ఇది ఆర్టీసీని పునరుజ్జీవింప చేసింది. ఇది ఆర్టీసీ కార్మికుల జీవితాల్లో వెలుగును నింపే కార్యక్రమం.

తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆర్టీసీ కార్మికుల పాత్ర మరువలేనిది. గతంలో ముఖ్యమంత్రిగా చేసిన కేసీఆర్ అయినా, ఇవాళ ముఖ్యమంత్రిగా ఉన్న నేనైనా బాధ్యతాయుతంగా రవాణా కార్మికుల ఆకాంక్షలను గౌరవించాల్సిందే. కానీ ఆనాడు ఆర్టీసీ కార్మికులు చనిపోయినా పరామర్శించని పరిస్థితి.

ఈనాడు కీలకమైన అంశాలకు సంబంధించి సమస్యలను పరిష్కరించేందుకు మా ప్రభుత్వం కృషి చేస్తోంది. 11 నెలల 20 రోజుల్లో 115 కోట్ల మంది ఆడబిడ్డలు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంతో, ప్రతీ ఆడబిడ్డ ప్రతీ నెలా 5 నుంచి 7 వేలు ఆదా చేయగలుగుతున్నారు.

పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆడబిడ్డలను రూ.500లకే గ్యాస్ సిలిండర్.. పథకాలను విజయవంతంగా



అమలు చేస్తున్నాం. ప్రతి నెలా ఒక కుటుంబానికి 10వేలు ప్రయోజనం పొందేలా పథకాల అమలు జరుగుతోంది. రాష్ట్రంలో 25లక్షల 35 వేల రైతు కుటుంబాలకు మొదటి ఏడాదిలోనే 21కోట్లతో రైతు రుణమాఫీ చేశాం. వరి వేసిన వారికి గిట్టుబాటు ధరతో పాటు సన్నాలకు రూ.500 బోనస్ అందిస్తున్నాం.

1కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండించి దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించింది. దొడ్డు బియ్యం తినే పరిస్థితి లేదు.. అందుకే రైతులు సన్నాలు పండించండి. తెలంగాణలోని ప్రభుత్వ హాస్టళ్లలో, రేషన్ షాపుల్లో, మధ్యాహ్న భోజనాలకూ సన్నబియ్యం అందిస్తాం.

ఈ నేలలో పండిన పంటనే మన బిడ్డలకు అందిస్తాం. బియ్యం రీసైక్లింగ్ మాఫియాను కూకటి వేళ్లతో పెకలిద్దాం. నోటిఫికేషన్లు ఇచ్చి వాళ్లు పారిపోతే.. కోర్టుల్లో కేసులు పరిష్కరించి మొదటి ఏడాదిలోనే 55,143 ఉద్యోగ నియామకాలు చేపట్టాం. దేశంలో ఏ రాష్ట్రంలోనైనా ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలు ఇచ్చిన చరిత్ర ఉందా?

ఏ లక్ష్యం కోసం అమరుల ప్రాణ త్యాగం చేశారో.. ఆ లక్ష్య సాధనలో భాగంగా తొలి ఏడాదిలోనే 55వేల ఉద్యోగ నియామకాలు చేపట్టాం. ఇందులో ఒక్క తల తగ్గినా నేను క్షమాపణ చెప్పడానికి సిద్ధంగా ఉన్నా. నగరంలో కాలుష్య నియంత్రణలో రవాణా శాఖది కీలక పాత్ర. కాలం చెల్లిన వాహనాలను స్క్రాప్ కు పంపాల్సిన బాధ్యత మీపై ఉంది..

ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు పెరగాల్సిన అవసరం ఉంది.దీనిపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత మీపై ఉంది. రాబోయే రెండేళ్లలో 3వేల ఎలక్ట్రిక్ బస్సులు కొని హైదరాబాద్ నగరాన్ని కాలుష్యం నుంచి కాపాడుతాం.. హైదరాబాద్ నగరంలో ఎలక్ట్రిక్ ఆటోలు నడుపుకునేందుకు ఎలాంటి ప్రోత్సాహకాలు ఇవ్వాలో ఒక ప్రణాళిక రూపొందించండి. నగరాన్ని కాలుష్య రహిత నగరంగా మార్చాల్సిన బాధ్యత మనపై ఉంది.

మూసీకి గోదావరిని అనుసంధానం చేసి మూసీని అభివృద్ధి చేస్తాం. అవసరమైతే కొన్ని సార్లు కఠిన నిర్ణయాలు తీసుకునైనా సరే హైదరాబాద్ నగరంలో కాలుష్యాన్ని పారదోలుతాం. హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా నిలబెట్టేందుకు కృషి చేస్తాం.

## కేవీ రావు చేతుల్లోనే సీపోర్ట్ యాజమాన్యం

● విదేశీ సంస్థలను వెళ్ళగొట్టి మొత్తం కేవీ రావు సంస్థలకే దారాదత్తం చేశారు

● యాంకరేజీ పోర్ట్‌ను ప్రభుత్వం నిర్వహిస్తుంటే, సీపోర్ట్ మాత్రం కేవీరావు సంస్థకు ఇవ్వడం వెనుక బాబు స్వప్రయోజనాలు

● బలవంతంగా వాటాలు గుంజుకున్నారని ఎందుకు కేవీరావు ఆనాడు ఫిర్యాదు చేయలేదు?

● కేవీ రావు అనే వ్యక్తి వచ్చిన తరువాతే కాకినాడ పోర్ట్ నుంచి అక్రమ బియ్యం రవాణా పెరిగిపోయిందని ఆనాడు పవన్ ఆరోపించారు

● బాబు ప్రభుత్వంలో ఉండటం వల్ల, అరబిందో వాటాలు తీసుకున్న తరువాత అంటూ మాట మారుస్తున్నాడు

● కాకినాడ పోర్ట్, ఎస్ఇజెడ్ పై కూటమి రాజకీయం

● వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కురసాల కన్నబాబు

కాకినాడ,మహానాడు:

దేశంలో ఎక్కడా లేని విధంగా ఎస్ఇజెడ్ కు భూములు ఇచ్చేందుకు నిరాకరించిన రైతులకు, వారి భూములను తిరిగి ఇప్పించిన ఘనత వైయస్ జగన్‌కే దక్కుతుందని మాజీమంత్రి, వైయస్ఆర్ సీపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు అన్నారు. ఇంకా ఆయన ఏమన్నారంటే... 2003లో తొండంగి మండలంలో పారిశ్రామిక అభివృద్ధి పేరుతో కొంత ప్రభుత్వ, మరికొంత అసైన్డ్ భూములను ఎపిఐఐసికి అప్పటి చంద్రబాబు ప్రభుత్వం కేటాయించింది. 2005లో వైయస్ రాజశేఖరరెడ్డి సీఎం అయిన తరువాత ఈ ప్రాంతంలో ఎస్ఇజెడ్ ను ప్రతిపాదించారు. ఇందుకోసం 8120 ఎకరాలను సేకరించారు. ఎకరానికి రూ.3 లక్షలు పరిహారంగా రైతులకు చెల్లించారు. ఎస్ఇజెడ్ కు భూములు ఇచ్చేందుకు కొందరు రైతులు వ్యతిరేకించారు.

ఆనాడు ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు ఎట్టిపరిస్థితుల్లో కాలుష్య కారక పరిశ్రమలను ఇక్కడకు రానివ్వను, రైతుల భూములను తిరిగి వారికి అప్పగిస్తానంటూ హామీలు గుప్పించారు. భూపోరాటం చేస్తున్న రైతులకు మద్దతుగా 2012లో ఏకంగా ఏరువాకలో సైతం పాల్గొన్నారు. 2014లో అధికారంలోకి రాగానే గతంలో తాను ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు మరిచిపోయారు. ఎస్ఇజెడ్ ను మరింత విస్తృతం చేసేందుకు తొండంగి మండలంలో 2008లో ఎపిఐఐసికి కేటాయించిన 2094 ఎకరాలను ఎస్ఇజెడ్ కు కట్టబెట్టారు.

దీనిలో 1397 ఎకరాల అసైన్డ్ భూమి, 72 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. అసైన్డ్ భూమిని ఎస్ఇజెడ్ కు ఇచ్చేందుకు నిబంధనలు అంగీకరించవంటూ అభ్యంతరం చెప్పిన ఆనాటి సీనియర్ ఐఎఎస్ అధికారి ఠక్కర్ మాటలను కూడా చంద్రబాబు పట్టించుకోలేదు. దీని నుంచే 505 ఎకరాల భూమిని దివీస్ కంపెనీకి కేటాయించారు. చంద్రబాబు తీసుకున్న ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున రైతులు ఉద్యమించారు. 2180 ఎకరాలను ఎస్ఇజెడ్ కు ఇచ్చేందుకు పలువురు రైతులు నిరాకరించారు. తమ భూములను దున్నుకునేందుకు వెళ్ళిన రైతులపై చంద్రబాబు పోలీసులను ప్రయోగించారు. పలువురిని అరెస్ట్ చేసి, రాజమండ్రి జైలుకు తరలించారు. వారితో బాత్రూంలు కడిగించి, పలు రకాలుగా వేధించారు. కనీసం 2013 నాటి భూసేకరణ చట్టం కింద అయినా పరిహారం ఇవ్వాలన్న రైతుల కోరికను చంద్రబాబు నిరాకరించారు.



ఎస్ఇజెడ్‌కు భూములను బలవంతంగా కట్టబెట్టేందుకు ఏకంగా తొమ్మిది గ్రామాలను ఖాళీ చేయించాలని ఆనాడు చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ గ్రామాల్లో గ్రామసభల ద్వారా ఎస్ఇజెడ్ కు వ్యతిరేకంగా తీర్మానాలు చేస్తారనే భయంతో ఆనాడు పంచాయతీరాజ్ శాఖా మంత్రిగా ఉన్న నారా లోకేష్ 73, 74 అధికారణ కింద పంచాయతీలకు ఉన్న హక్కులను సీజ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. రైతులు వేరే వారికి భూములు అమ్ముకోకుండా ఉండేందుకు ఏకంగా వారి భూములను చంద్రబాబు ప్రభుత్వం నిషేధ భూముల జాబితాలో పెట్టి ఆనందం పొందింది.

పాదయాత్రలో భాగంగా జగన్ ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు ఎస్ఇజెడ్ భూముల బాధిత రైతులు ఆయనను కలిశారు. ఆనాడు నేను జిల్లా పార్టీ అధ్యక్షుడుగా ఉన్నాను. వారి బాధలను విన్న జగన్ ప్రతిపక్ష నేతగా పిఠాపురం సభలో ఒక హామీ ఇచ్చారు. మేం అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు సంబంధించిన భూములను వెనక్కి ఇచ్చేస్తామని వాగ్దానం చేశారు.

అధికారంలోకి రాగానే దీనిపై నా నేతృత్వంలోనే ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ రైతులు, ప్రజాసంఘాల ప్రతినిధులతో పలుసార్లు చర్చలు జరిపింది. అనంతరం 2021లో ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించాం. దాని ప్రకారం ఎస్ఇజెడ్ కు రిజిస్టర్ చేయకుండా ఉన్న 2180 ఎకరాల భూమిని రైతులకు తిరిగి ఇచ్చివేయాలని, స్థానిక ప్రజల మనోభావాలను గౌరవిస్తూ ఆరు గ్రామాలను తరలించాలనే ప్రతిపాదనను విరమించాలని, శ్రీరాంపురం, బండిపేట, ఉమ్మడివారికోడు, రావివారికోడు, రామరాఘవాపురం, తాటివారిపాలెం గ్రామాలను తరలించాల్సిన అవసరం లేదని కమిటీ సిఫార్స్ చేసింది. అంతకు ముందు భూసేకరణలో భాగంగా స్మశానాలు, పాఠశాలలు, సామాజిక స్థలాలను కూడా తీసుకున్నారు. సేకరించిన శ్మశాన భూములను అప్పగించాలని, 2180 ఎకరాల రైతుల భూమిని నిషేదిత జాబితా 22ఎ నుంచి తొలగించాలని, రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని సిఫార్స్ చేశాం. వీటిని జగన్ నేతృత్వంలో కేబినెట్ ఆమోదించింది.

రైతులు తమకు తిరిగి దక్కిన భూమిని వారి అవసరాల కోసం ఇతరులకు అమ్ముకున్నారు. దాడిశెట్టి రాజా, పిఠాపురంకు చెందిన కొందరు ఈ భూములను కొనుగోలు చేసి ఉంటారు. అంతమాత్రాన రైతులను బెదిరించి భూములను లాక్కున్నారంటూ బుదరచల్లుతారా? రైతులకు మార్కెట్ రేటు ప్రకారం డబ్బు ఇచ్చిన తరువాత కొనుగోలు చేయడం కూడా అక్రమమే అవుతుందా?

కాకినాడ సీ పోర్ట్ లో రెండు కంపెనీల మధ్య వాటాల కొనుగోలును చంద్రబాబు ప్రభుత్వం రాజకీయం చేస్తోంది. ఈ రాష్ట్రంలో ఇలాంటి లావేదేవీలు ఎప్పుడూ జరగలేదా? కేవీ రావును బెదరించి వాటాలు తీసుకున్నారని ఆరోపిస్తున్నారు. అలా అయితే మొత్తం వాటాలు తీసుకునేవారు కాదా? కేవలం 41 శాతం తీసుకుని, మిగిలినవి కెవి రావు చేతుల్లోనే ఉంచుతారా? నేటికీ కేవీ రావు చేతుల్లోనే సీపోర్ట్ యాజమాన్యం ఉంది. అజమాయిషీ వారిదే. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉంది. అలాంటప్పుడు బలవంతంగా వాటాలు గుంజుకున్నారని ఎందుకు కేవీరావు ఆనాడు ఫిర్యాదు చేయలేదు?

కాకినాడ సీ-పోర్ట్ ను సైతం చంద్రబాబు కుట్రపూరితంగానే కేవీ రావుకు దక్కేలా చేశాడు. సీ-పోర్ట్ నిర్వహణకు ముందుగా విదేశీ కంపెనీలను తీసుకువచ్చి, కేవీరావు సంస్థలతో జాయింట్ వెంచర్ ఏర్పాటు చేశారు. ఆ తరువాత విదేశీ సంస్థలను వెళ్ళగొట్టి, మొత్తం కేవీ రావు సంస్థలకే దారాదత్తం చేశారు. యాంకరేజీ పోర్ట్ ను మాత్రం ప్రభుత్వం నిర్వహిస్తుంటే, సీపోర్ట్ మాత్రం కేవీరావు సంస్థకు ఇవ్వడం వెనుక చంద్రబాబు స్వప్రయోజనాలు ఉన్నాయి. సినిమా రంగానికి చెందిన కేవీ రావుకు పోర్ట్ వ్యాపారాల్లో ఎటువంటి అనుభవం లేదు. అటువంటి వ్యక్తితో ఇప్పుడు చంద్రబాబు బలవంతంగా వాటాలు తీసుకున్నారు అని ఫిర్యాదు చేయిస్తున్నాడు.

### కేవీ రావుపై పవన్ కళ్యాణ్ చేసిన ఆరోపణలు మరిచిపోయారా?

కాకినాడ యాంకరేజీ పోర్ట్ నుంచి ఎక్కువగా బియ్యం ఎగుమతి అవుతున్నాయి. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి మనోహర్ లు ఈ పోర్ట్ ను తనిఖీ చేసిన తరువాత, అరబిందో సంస్థ డీప్ సీ పోర్ట్ లో వాటాలు తీసుకున్న తరువాత నుంచే పీడీఎస్ బియ్యంను ఇక్కడి నుంచి అక్రమంగా రవాణా చేయడం ఎక్కువైందని ప్రకటనలు చేశారు. డీప్ సీ పోర్ట్ యాజమాన్యం కేవీ రావు చేతుల్లోనే ఉంది. ఆయన సీఎం చంద్రబాబుకు సన్నిహితుడు.

రాష్ట్రంలోనే అతిపెద్ద బియ్యం ఎగుమతిదారు తెలుగుదేశం మంత్రి పయ్యావుల కేశవ్ వియ్యంకుడు. ఇవ్వన్నీనిజాలు అయితే, వైయస్ఆర్ సిపిపై బుదరచల్లేలా వారు అబద్దాలు మాట్లాడటం దారుణం. 2019లో పవన్ కళ్యాణ్ కాకినాడ పోర్ట్ నుంచి బియ్యం అక్రమ రవాణాపై ఏం మాట్లాడారో మరిచిపోయారా? కేవీ రావు అనే వ్యక్తి వచ్చిన తరువాతే కాకినాడ పోర్ట్ నుంచి అక్రమ బియ్యం రవాణా పెరిగిపోయిందని ఆనాడు పవన్ ఆరోపించారు. ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వంలో ఉండటం వల్ల, అరబిందో వాటాలు తీసుకున్న తరువాత అంటూ మాట మారుస్తున్నాడు.

## ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పిస్తాం

● మంత్రి కొలుసు పార్థసారథి హామీ

బాపట్ల, మహానాడు: రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పిస్తామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల, గృహ నిర్మాణశాఖ మరియు జిల్లా ఇన్ చార్జి మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. వేమూరు నియోజక వర్గంలోని జంపని గ్రామంలోని వరి కల్లాలను గురువారం మంత్రులు పార్థసారథి, గొట్టిపాటి రవికుమార్ పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా ఇన్ ఛార్జి మంత్రి మాట్లాడుతూ జిల్లాలో 2 లక్షల 15 వేల ఎకరాలలో వరి పంటలు సాగు చేశారని ఇప్పటివరకు 9 వేల ఎకరాల్లో వరి కోతలు జరిగాయని 25 వేల టన్నుల ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేసినట్టు తెలిపారు.

వరి పండించిన రైతులందరూ రైతు సేవ కేంద్రం ద్వారా ధాన్యాన్ని అమ్మకాలు చేసుకోవాలని ఆయన చెప్పారు. రైతులు



దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం మద్దతు ధరకు రైతు సేవా కేంద్రాల ద్వారా అమ్మకాలు సాగించాలని ఆయన సూచించారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులుఆందోళన చెందనవసరం లేదని ఆయన అన్నారు. అనంతరం మంత్రులు కొల్లూరు మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించారు. రైతు సేవా కేంద్రాలలో వ్యవసాయ శాఖ అధికారులు రైస్ మిల్లర్ల ప్రతినిధులు ధాన్యం తేమ శాతాన్ని కొలిచి ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని వారు సూచించారు.

ధాన్యాన్ని నిర్దిష్ట సమయంలోగా లారీలను రైస్ మిల్లులకు రవాణా చేయాలని వారు చెప్పారు. అనంతరం కొల్లూరు గ్రామ శివారులోని ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద నిర్మించిన గృహ నిర్మాణ లేఔట్ ను మంత్రులు పరిశీలించారు. గృహనిర్మాణ లేఔట్ లో స్థానికులు ప్రజలు రోడ్డు సౌకర్యం, విద్యుత్ సౌకర్యం కావాలని మంత్రులను కోరారు. ఈ కార్యక్రమంలో వేమూరు శాసన సభ్యుడు నక్క ఆనందబాబు, జాయింట్ కలెక్టర్ ప్రకఖర్ జైన్, జిల్లావ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, జిల్లా పౌరసరఫరాల అధికారి విలియమ్స్, రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి రామలక్ష్మి, వేమూరు తాసిల్దార్ సుశీల, కొల్లూరు తహశీల్దార్ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

5

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం 06, డిసెంబర్ 2024

## ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుంది

- మంత్రి పార్థసారథి

కొల్లూరు, మహానాడు: వేమూరు మండలం జంపని, కొల్లూరు మండలం కొల్లూరు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రి గొట్టిపాటి రవి కుమార్, మంత్రి పార్థసారథి, వేమూరు శాసన సభ్యుడు నక్కా ఆనంద బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ఇప్పటికీ 30% కోతలు అయ్యాయి. ఇంకా కోతలు స్పీడు అందుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ధాన్యం తేమశాతం 17% నుంచి 25% వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. బయట తక్కువ ధరకే అమ్ముకొని రైతుల మోసపోవద్దని, రైతుల దగ్గర్నుంచి ప్రతి గింజ ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు.



# ఏపీ ప్రభుత్వంతో గూగుల్ సంస్థ కీలక ఒప్పందం

- అంతర్జాతీయస్థాయి అవకాశాల కోసం యువతకు నైపుణ్య శిక్షణ
- ఏఐ రంగంలో అధునాతన ఆవిష్కరణలకు సహకారం
- మంత్రి నారా లోకేష్ సమక్షంలో అవగాహన ఒప్పందం

అమరావతి, మహానాడు: ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ రంగంలో అంతర్జాతీయంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమైన తొలి అడుగు వేసింది. ఏఐ రంగంలో అధునాతన ఆవిష్కరణల కోసం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ సంస్థ మధ్య కీలక ఒప్పందం జరిగింది. రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆర్టిజి శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో గూగుల్ మ్యాప్స్ ఇండియా జనరల్ మేనేజర్ లలితా రమణి, ఏపీ రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ కార్యదర్శి సురేష్ కుమార్ నడుమ సచివాలయంలో అవగాహన ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం ప్రకారం అంతర్జాతీయంగా ఏఐ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ లోని పాఠశాలలు, కళాశాలల్లో గూగుల్ సంస్థ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తుంది. దీంతోపాటు స్టార్టప్‌లు, సంప్రదాయ పరిశ్రమలు, చిన్న వ్యాపార సంస్థలకు అవసరమైన ఏఐ ఆధారిత సేవల కోసం శిక్షణ కార్యక్రమాలను చేపడుతుంది.

ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ సుస్థిరత వంటి కీలకమైన అంశాల్లో ఏఐ అండ్ ఎంఎల్ సొల్యూషన్స్ ను ఏకీకృతం చేయడానికి గూగుల్ సంస్థ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి సహకరిస్తుంది. ఏఐ ఆధారిత వ్యవస్థలో ఆర్థిక వృద్ధి చెందడానికి అవసరమైన శిక్షణ, వనరులను యువతకు అందించడం ద్వారా నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించడం, డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి గూగుల్ సంస్థ సహకారాన్ని అందిస్తుంది. దీంతోపాటు ఏఐ రంగంలో అధునాతన ఆవిష్కరణలు, స్టార్టప్ ఎకో సిస్టమ్ ఏర్పాటుకు గూగుల్ సంస్థ సహకారాన్ని అందిస్తుంది. ఎంఓయు సందర్భంగా అమరావతి సెక్రటేరియట్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఈడిబి సీఈవో సాయికాంత్ వర్మ, ఆర్టీజిఎస్ సీఈఓ దినేష్ కుమార్, ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి కార్తికేయ మిశ్రా, ఏపీ ప్రభుత్వ ఇన్వెస్టిమెంట్స్ విభాగం ఉన్నతాధికారి యువరాజ్ పాల్గొన్నారు.

### చంద్రబాబు ఆలోచనల అమలుకు దోహదం

పరిపాలన వ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ను ఉపయోగించడం ద్వారా ప్రజలకు వేగవంతమైన, మెరుగైన సేవలు అందించాలన్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనా విధానానికి అనుగుణంగా ఈ ఒప్పందం చేసుకుంటున్నామని గూగుల్ మ్యాప్స్ జనరల్ మేనేజర్ లలితా రమణి తెలిపారు. తాము ఏపీ ప్రభుత్వంతో కలిసి చేపట్టే కార్యక్రమాలు భవిష్యత్తు ఏఐ ఆధారిత సేవల్లో సాధికారిత సాధించడానికి ఆలంబనగా నిలుస్తాయని అన్నారు. ఏఐ ద్వారా సమాజానికి సానుకూల





ప్రయోజనాలను పెంచడానికి గూగుల్ కట్టుబడి ఉంది. మేం ప్రపంచంలోని అత్యంత ముఖ్యమైన సమస్యలకు పరిష్కారాల కోసం ప్రాథమిక పరిశోధనకు ప్రాధాన్యతనిస్తాం. విభిన్న కమ్యూనిటీల సహకారంతో వేగవంతమైన పురోగతి సాధించాలన్నది తమ లక్ష్యం.

ఏఐ ద్వారా సమాజానికి సానుకూల ప్రయోజనాలను పెంచడానికి గూగుల్ కట్టుబడి ఉంది. మేము ప్రపంచంలోని అత్యంత ముఖ్యమైన సమస్యలకు పరిష్కారాల కోసం ప్రాథమిక పరిశోధనకు ప్రాధాన్యతనిస్తాం. విభిన్న కమ్యూనిటీల సహకారంతో వేగవంతమైన పురోగతి సాధించాలన్నది తమ లక్ష్యమని లలిత రమణి చెప్పారు.

### ఈజ్ ఆఫ్ లివింగ్ మా ప్రభుత్వ లక్ష్యం

ఈ సందర్భంగా రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజి శాఖల మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఈజ్ ఆఫ్ లివింగ్ తమ ప్రభుత్వ విధానమని తెలిపారు. దైనందిన జీవితంలో ప్రజలు తమకు అవసరమైన వివిధ రకాల సర్టిఫికెట్లు, సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారికి అందుబాటులో ఉండే సెల్ ఫోన్ వంటి సాధనం ఆయా సేవలను అందుబాటులోకి తేవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. యువతకు ఏఐ ఆధారిత భవిష్యత్ అవకాశాలను కల్పించేందుకు గూగుల్ సంస్థ ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోవడం ఆనందంగా ఉందన్నారు. అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని తెలిపారు.

ఏఐ ఆధారిత ఎకో సిస్టమ్‌ను అభివృద్ధి చేయడం, క్లిష్టమైన రంగాల్లో ఏఐ సేవలను వినియోగించడం ద్వారా కార్యకలాపాలను సులభతరం చేయడం, ఏఐలో శక్తివంతమైన స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను నెలకొల్పడం, స్థానిక స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడం, ప్రజలకు ఏఐ ప్రయోజనాలకు అందుబాటులోకి తేవడం గూగుల్ ఒప్పందం ముఖ్యోద్దేశమని తెలిపారు. ఏఐ ఆధారిత సాధికారితకు అవసరమైన వర్క్ ఫోర్స్‌ను తయారుచేయడంలో గూగుల్ కీలకపాత్ర వహిస్తుందని చెప్పారు. గూగుల్ తో తాము చేసుకున్న ఒప్పందం ద్వారా ఏఐ రంగంలో ఆంధ్రప్రదేశ్ దూసుకుపోవడంతోపాటు యువతకు అంతర్జాతీయస్థాయి నైపుణ్య శిక్షణ లభిస్తుందని, తద్వారా అపారమైన అవకాశాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు.

### గూగుల్ ఒప్పందంలోని కీలకాంశాలు

- **విద్య, నైపుణ్యాభివృద్ధి:** విద్యార్థులు, డెవలపర్లకు ఏఐ ఆధారిత నైపుణ్యాల కోసం 10వేలమందికి గూగుల్ ఎసెన్సిషియల్ పేరుతో నైపుణ్య శిక్షణ కోర్సు అందిస్తుంది. రోజువారీ జీవితంలో ఏఐని ఎలా ఉపయోగించాలి, ఏఐ ద్వారా ఉత్పాదకత, సామర్థ్యాన్ని పెంచడం వంటివి ఈ కోర్సులో అంతర్భాగంగా ఉంటాయి.

సైబర్ సెక్యూరిటీ, డేటా అనలిటిక్స్ జనరేటివ్ ఏఐ వంటి రంగాల్లో గూగుల్ క్లౌడ్ సర్టిఫికేషన్‌లు, స్కిల్ బ్యాడ్జ్‌లను గూగుల్ అందజేస్తుంది. ప్రభుత్వ ఏజెన్సీల కోసం స్కిల్లింగ్ ప్రోగ్రామ్‌లను అందించడానికి ప్రభుత్వంతో గూగుల్ క్లౌడ్ సహకరిస్తుంది. కంప్యూటర్ సైన్స్ విద్యకు పెరుగుతున్న డిమాం డ్‌కు అనుగుణంగా అధ్యాపకులకు గూగుల్ సాంకేతిక మద్దతును అందిస్తుంది. స్కిల్లింగ్ ఇనిషియేటివ్‌లలో గూగుల్ డెవలపర్ కమ్యూనిటీ ప్రోగ్రామ్‌లు, ఆండ్రాయిడ్, యాప్ స్కిల్లింగ్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్‌లకు గూగుల్ ద్వారా యాక్సెస్ లభిస్తుంది.

- **స్టార్టప్ ఎకోసిస్టమ్ ఎనేబుల్ మెంట్:** ఇన్నోవేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను ప్రోత్సహించడం, మెంటర్‌షిప్, నెట్‌వర్కింగ్ అవకాశాలను అందించడం, స్టార్టప్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్‌ల కోసం గూగుల్‌కి యాక్సెస్‌ని అందిస్తుంది. ఇందుకోసం గూగుల్ సంస్థ ఆంధ్రప్రదేశ్ స్టార్టప్ ఎకోసిస్టమ్‌తో కలిసి పని చేస్తుంది. దీంతోపాటు అర్హత కలిగిన ఏఐ స్టార్టప్‌లు క్లౌడ్ క్రెడిట్‌లు, సాంకేతిక శిక్షణ వ్యాపార మద్దతును పొందుతాయి.
- **సుస్థిరత:** గాలి నాణ్యత, పట్టణ ప్రణాళిక, విపత్తు నిర్వహణకు సంబంధించిన సవాళ్లను పరిష్కరించడంలో గూగుల్ ఏఐ ఆధారిత సహకారం, సేవలను అందిస్తుంది.
- **హెల్త్‌కేర్:** నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవలను మెరుగుపర్చడం, రోగి ఆరోగ్య ఫలితాలను వేగవంతం చేయడంలో ఏఐ సేవల వినియోగానికి సహకారం. హెల్త్ ఏఐ ఇమేజింగ్ మోడల్‌లకు యాక్సెస్ అందించడం, ఎల్ఎల్ఎంలు ద్వారా హెల్త్‌కేర్ ఉత్పాదకరంలో ఏఐ అప్లికేషన్‌లను అన్వేషించడం, హెల్త్ ఏఐ డెవలపర్ ఫౌండేషన్స్ ద్వారా పరిశోధన కార్యక్రమాలకు గూగుల్ మద్దతు ఇస్తుంది.
- **ఏఐ పైలట్‌లు:** వ్యవసాయం, ట్రాఫిక్ నిర్వహణ, వెబ్‌సైట్ ఆధునీకరణ, పౌరుల ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలలో క్లౌడ్ టెక్నాలజీ, ఏఐ ప్రయోజనాలపై కీలక రంగాలలో పైలట్ ప్రాజెక్ట్‌లకు గూగుల్ సహకరిస్తుంది.



# పునర్జన్మ!

- రైలుకు ఎదురుగా బైక్‌పై దూసుకెళ్లిన వ్యక్తి
- గేట్‌కీపర్ సమయస్ఫూర్తి, దక్కిన ప్రాణాలు

నవీపేట, మహానాడు: అతనికి ఏమైందో ఏమో... రైలు కింద పడి ఈ లోకాన్ని వీడాలనుకున్నాడు. అంతే... తిరుపతి వెళ్తున్న రైలుకు ఎదురుగా ద్విచక్రవాహనంపై దూసుకెళ్లాడు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా నవీపేట మండలం, దర్యపూర్ రైల్వేగేట్ వద్ద చోటు చేసుకుంది. ఈ దుశ్చర్యను దూరం నుంచి పసిగట్టిన గేట్ కీపర్ సమయస్ఫూర్తితో వ్యవహరించాడు. నవీపేట స్టేషన్‌మాస్టర్‌కు సమాచారం అందించారు. ఆయన లోకోపైలట్‌కు విషయం చెప్పడంతో ఆ రైలు నిలిపివేశారు. దీంతో బైక్‌పై వెళ్తున్న వ్యక్తి ప్రాణం నిలబడింది. ఈ ఘటనతో అరగంట పాటు రైలును అక్కడే నిలిపేశారు. ఆర్పీఎఫ్ పోలీసులు వాహనదారుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణ నిమిత్తం నిజామాబాద్ కార్యాలయానికి తరలించారు.'

## గన్నవరం విమానాశ్రయంలో తుపాకీ కలకలం!

గన్నవరం, మహానాడు: ఇక్కడి విమానాశ్రయంలో తుపాకీ కలకలం రేపింది. భద్రతా సిబ్బంది తనిఖీల్లో ఓ యువకుడి వద్ద ఓ తుపాకీతో పాటు రెండు బుల్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నింది తుడు ఓ ప్రైవేటు యూనివర్సిటీలో డిగ్రీ రెండో సంవత్సరం చదువు తున్నట్టుగా గుర్తించారు. గన్నవరం నుంచి ఢిల్లీ వెళ్తున్న ఆ విద్యార్థిని భద్రతా సిబ్బంది అనుమానించి తనిఖీ చేశారు. అతని వద్ద బుల్లెట్లు, తుపాకీ లభించడంతో వెంటనే అతడిని గన్నవరం పోలీసులకు అప్ప జెప్పారు. దీంతో అతడు ఎవరు, తుపాకీని తనతో తీసుకువెళ్లాల్సిన అవసరం ఏంటనే విషయాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.






అమరావతి మండలం ఎనికపాడులో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ రోడ్డు నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అధికారులను ఆదేశించారు. నిధులను సమీకరించి నియోజకవర్గంలోని అన్నీ రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు.



సత్తెనపల్లి రూరల్ మండలం, లక్కరాజు గార్లపాడు గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకలో శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ.

## కరెంట్ షాక్‌తో ఇద్దరు కూలీల మృతి

ప్రకాశం, మహానాడు: కొనకనమిట్ల మండలం, చిన్నారి కట్ల గ్రామ సమీ పంలో నిమ్మ తోటలో విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసేందుకు వచ్చిన ఇద్దరు వ్యవసాయ కూలీలు కరెంట్ షాక్‌తో మృతి చెందారు. వీరి ద్దరూ యర్రగొండపాలెం నియోజకవర్గం పెద్దారవీడు గ్రామానికి చెందిన సంకుల రంగారావు(30) ఒంటేరు నాగరాజు (31). విద్యుత్తు లైన్లు లాగేందుకు కూలీ కోసం వచ్చి కింద భూమ్మీద పడి ఉన్న విద్యుత్ తీగను గమనించక షాక్ తో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను పొదిలి ప్రభుత్వా ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన డాక్టర్లు చనిపోయినట్టు ధ్రువీకరించారు.

పంచనామా నిమిత్తం మృతదేహాలను పొదిలి ప్రభుత్వ వైద్యశాలలో ఉంచారు. విషయం తెలిసిన మృతుల బంధువులు పెద్ద ఎత్తున వైద్యశాల వద్దకు చేరుకున్నారు.





# 'వారధి'లో అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

విజయవాడ, మహానాడు: భారతీయ జనతా పార్టీ(బీజేపీ) ఇక్కడి రాష్ట్ర కార్యాలయంలోని వారధి కార్యక్రమలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ప్రజల నుంచి వినతులు, విజ్ఞప్తులు స్వీకరించి.. సంబంధిత శాఖల అధికారులతో నల్లమిల్లి మాట్లాడారు.

జగన్ భూకబ్జాలపై నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి వారధి కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ.. ఆ సమస్యలను పరిష్కరిస్తున్నాం.. జగన్ హయాంలో అనేక భూకబ్జాలకు పాల్పడిన వైనం అందరూ చూశారు.. గన్ కన్నా జగన్ ముందు వస్తారని గతంలో రోజా చెప్పేవారు.

వైసీపీ పాలనలో కూడా నిజంగా అదే జరిగింది. గన్ కన్నా ముందు జగన్ వచ్చి... అదే గన్ తో బెదిరించి ప్రైవేటు ఆస్తులను దోచుకున్నారు. కాకినాడ పోర్టు లో మూడు వేల కోట్ల రూపాయల విలువ చేసే ఆస్తులను రాయించుకున్నట్లు చెబుతున్నారు. ఈ ఘటనపై వెంటనే దర్యాప్తు చేసి, చర్యలు తీసుకోవాలని సీఎంను కోరుతున్నాం. ఆస్తులను స్వాధీనం చేసుకోవడం, వ్యాపారాల్లో వాటాలు కూడా బెదిరించి రాయించుకోవడం జగన్ జమానాలోనే చూస్తున్నామని నల్లమిల్లి అన్నారు. ఇటువంటి సంస్కృతి గతంలో ఎప్పుడూ లేదని ఇటీవల సీఎం



కూడా ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో ఇటువంటి అక్రమాలపై విచారణ చేసి శిక్షలు పడే విధంగా చూడాలి. అన్యాయంగా లాక్కున్న ఆస్తులు, భూములను చట్టపరిధిలో తిరిగి హక్కుదారులకు అప్పగించాలి. ఇటువంటి దౌర్జన్యాలను బీజేపీ తీవ్రంగా ఖండిస్తుంది.. బాధితులకు అండగా ఉంటామన్నారు.

# ఏపీ రాజధానికి 'బిట్స్' రాక!

- అమరావతి రాజధాని ప్రాంతంలో క్యాంపస్ ఏర్పాటుకు ఆసక్తి
- సీఆర్డీఏ అధికారులతో కలిసి భూములను పరిశీలించిన ఆ సంస్థ ప్రతినిధులు
- కురగల్లు, వెంకటాయపాలెంలోని స్థలాల పరిశీలన

అమరావతి, మహానాడు: ఏపీ రాజధాని విషయంలో కూటమి ప్రభుత్వం స్పష్టత ఇవ్వడంతో పాటు అమరావతిలో రాజధాని అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతోంది. దీంతో గత అయిదేళ్లుగా రాజధాని విషయంలో నెలకొన్న గందరగోళానికి తెరపడింది. ఈ క్రమంలో అమరావతి రాజధాని ప్రాంతంలో పెట్టుబడులు పెట్టేందుకు, సంస్థలు ఏర్పాటు చేసేందుకు పలువురు ముందుకు వస్తున్నారు.

ఈ క్రమంలో ప్రఖ్యాత విద్యా సంస్థ బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (బిట్స్) తన క్యాంపస్‌ను రాజధాని అమరావతిలో ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపిస్తోంది. రాజస్థాన్‌లోని పిలానీలో ఉన్న బిట్స్ విద్యాలయానికి ఇప్పటికే గోవా, హైదరాబాద్, దుబాయ్‌లలో క్యాంపస్‌లు ఉండగా, తాజాగా ఏపీ రాజధానిలోనూ క్యాంపస్ ఏర్పాటుకు మొగ్గు చూపుతోంది. అన్ని హంగులతో 50 ఎకరాల విస్తీర్ణంలో అమరావతిలో క్యాంపస్ ఏర్పాటుకు అనువైన స్థలాలను పరిశీలిస్తున్నారు. బిట్స్ ప్రతినిధులు సీఆర్డీఏ అధికారులతో కలిసి కురగల్లులోని ఎస్ఆర్ఎం సమీపంలో, వెంకటాయపాలెంలోని బైపాస్ వద్ద స్థలాలను పరిశీలించారు. యాజమాన్యంతో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని బిట్స్ ప్రతినిధులు పేర్కొన్నారు.




తెలంగాణ రవాణా శాఖ నూతన లోగో

శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ కియా ం కార్ల పరిశ్రమను సందర్శించిన రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్‌కి స్వాగతం పలికిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు శ్రీమతి సవితమ్మ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొల్లకుంట అంజినప్ప తదితరులు... ఈ సందర్భంగా పరిశ్రమ పనితీరుపై సమీక్షించిన మంత్రులు





## జగన్ హిందూ వ్యతిరేకి!

- జగన్ అండ్ కో బీహార్ గ్యాంగ్ తరహాలో దౌర్జన్యాలకు పాల్పడింది
- బీజేపీ ఏపీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు ఆరోపణ

విజయవాడ, మహానాడు: రాష్ట్రంలో జగన్ తన అయిదేళ్ళ పాలనలో పంచాయతీలు ఎక్కువ చేశారు. పాలన అంటే పాలెగాళ్ల రాజ్యం అనుకున్నారు. వంద సంవత్సరాల అయిన జగన్ ని క్షమించని పరిస్థితులు ఏర్పడ్డాయి. అధ్యాత్మిక విలువలు, హిందూ ధర్మాన్ని రాబోయే భవిష్యత్‌కు తెలియచేయాల్సి అవసరం ఉంది. జగన్ 6 నెలల వ్యవధిలో దిగిపోతున్న సమయంలో దేవలోక ప్రాజెక్ట్ భూమిని బెదిరించి లాక్కొనే ప్రయత్నం చేశారని భారతీయ జనతా పార్టీ(బీజేపీ) ఏపీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు ఆరోపించారు.

ఈ మేరకు ఆయన మీడియాతో ఏమన్నారంటే... బ్యూరో క్రాట్స్ ద్వారా జగన్ చేసిన అరాచకాలు దందాలకు వ్యాపారవేతలు భయబ్రాంతులకు గురయ్యారు. జగన్ హిందూ వ్యతిరేక వ్యక్తి కాబట్టి దేవలోక్ ప్రాజెక్ట్ రాకుండా అనేక విధాలుగా ఇబ్బందులకు గురిచేశారు. రామలింగరాజు జైలు పాలు అవ్వడానికి కారణం అయిన వ్యక్తి రాజశేఖర్ రెడ్డి ఏవిధంగా చేశారో అలాగే జగన్ వచ్చాక వ్యాపారవేతలని భయబ్రాంతులకు గురిచేశారు. పెట్టుబడులు పెట్టడానికి వ్యాపారావేత్తలు రావటానికి భయపడేవారు. కేవీ రావు అనే వ్యక్తి వ్యాపారస్థులని ఏవిధంగా బ్లాక్ మెయిల్ చేశారో ఇప్పుడు అన్ని బయటకి వస్తున్నాయి.


జగన్ ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ నుంచి విదేశాలకు డబ్బులు ఎగుమతులు అయ్యాయి. గత పాలనలో ఇక్కడ ఆస్తులు అమ్మేసి విదేశాలకి వెళ్లిపోయే పరిస్థితులు ఉండేవి. ప్రతి పోర్ట్ వ్యవహారంలో కేవీ రావు హస్తం ఉంది. పేదలకు చేసే వైద్య సేవల్లో సైతం ఏవిధంగా దోచుకుని దాచుకున్నారో ఒక్కొక్కటిగా బయటకి వస్తున్నాయి. లూకౌట్ నోటీసు లు ఇవ్వటం కాదు వెంటనే అరెస్ట్ చేయాలి. జగన్ అండ్ కో బీహార్ గ్యాంగ్ తరహాలో దౌర్జన్యాలకు పాల్పడ్డారు. పవన్ కల్యాణ్ పోర్టుకు వెళ్లి అక్రమ బియ్యం రవాణా విదేశాలకు ఏ విధంగా వెళ్తుందో అందరికి అర్థమయ్యేలా తెలిపారు. అరబిందో సంస్థకి పోర్టు వచ్చిన తర్వాత దిగుమతులు ఏవిధంగా జరిగాయో దర్యాప్తు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇలాంటి పాలన చేసి మరల ఇప్పుడు రోడ్ల పైకి వస్తా అంటే ప్రజలు ఎవరు నీవైపు నిలబడరు. జగన్ ప్రజలందరికి క్షమాపణ చెప్పాలి.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 06, డిసెంబర్ 2024 ||



# బంగ్లాదేశ్ హిందువులపై దాడులు అత్యంత హేయం!

◆ **బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ**



**విజయవాడ, మహానాడు:** గత కొద్ది రోజులుగా బంగ్లాదేశ్ హిందువులపై జరుగుతున్న దాడులు అత్యంత హేయమని, యావత్ హిందూ సమాజం ఈ కిరాతకాన్ని ఖండిస్తోందని భారతీయ జనతా పార్టీ(బీజేపీ) రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ అన్నారు. ఈ మేరకు ఆయన గురువారం మీడియాతో మాట్లాడారు. అక్కడ ఇస్కాన్ ప్రతినిధి చిన్మయ కృష్ణ దాస్ ని, ఆదిపురుష శ్యామ్ దాస్ ని రంగానంద్ దాస్ ని అరెస్టు చేసి, వారిపై లేనిపోని అభియోగాలు మోపడం అక్కడి ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శమన్నారు. వారి తరపున లాయర్ గా ఉన్న వ్యక్తిపై కూడా తీవ్రంగా దాడి చేసి భయాందోళనలు కలిగించడాన్ని హిందువులు ఖండిస్తున్నారన్నారు.

బంగ్లాదేశ్ లోని 175 మిలియన్ల ప్రజల్లో సుమారు 8% హిందువులు మైనార్టీలుగా నివసిస్తున్నారని, గత కొద్ది రోజుల్లోనే 50 జిల్లాల్లో సుమారు 200 మందిరాలపైన, గుడులపై దాడులు జరిగాయన్నారు. అక్కడ అధ్యక్షుడుగా ఉన్న మహమ్మద్ యూనస్ అక్కడ జరుగుతున్న దాడులను ఖండించకపోవడమే కాకుండా ప్రజలందరినీ భయభ్రాంతు లకు గురిచేసే విధంగా వారు సందేశాన్ని ఇస్తున్నారని దుమ్మెత్తిపోశారు. ఆ దేశాన్ని ఒక ల్యాండ్ ఆఫ్ జిహాదిస్టు లుగా ప్రకటిస్తున్నాను... అని అన్నారు. మరొక్కసారి హిందూ సమాజంపై దాడి జరిగినట్ల యితే భారతదేశంలోనే కాదు యావత్ హిందూ సమాజం కూడా తీవ్రంగా దాన్ని వ్యతిరేకిస్తుంది, ఖండిస్తుందన్నారు.

# ఎవరైనా రూ.2 వేల కోట్ల ఆస్తిని 12 కోట్లకు అమ్ముతారా..?

- **రూ. 2,689 కోట్ల షేర్ విలువను రూ. 494 కోట్లకే అమ్ముకుంటారా**
- **గన్ను పెట్టి బెదిరించి లాక్కుంటే తప్పా**
- **కేవీ రావు గొంతు మీద కత్తి పెట్టి కాకినాడ సీ పోర్టులో వాటాను కొట్టేశారు**
- **వైసీపీ దోపిడీ ముఠా రూ. 494 కోట్లకే 41% వాటాను కొట్టేయడం వాస్తవం కాదా**
- **వైసీపీ గ్యాంగ్‌కు షేర్లు బదిలీ అయిన వెంటనే రూ.1000 కోట్లు కట్టాల్సిన ఫైన్ కాస్త 8 కోట్లకు ఎలా తగ్గింది**
- **ఆడిటర్లు ఏపీలో లేరా ముంబై, చెన్నైల నుండి తీసుకురావాల్సిన అవసరం ఏంటి**
- **జగన్ రెడ్డి, విజయసాయిరెడ్డిలు వారి ఇళ్లను కూడా ఇలాగే అమ్ముతారా నాకు**
- **జగన్ రెడ్డి జేబు దొంగ అని అనాడే చెప్పాం**
- **విక్రాంత్ రెడ్డి, శరత్ రెడ్డి, విజయసాయిరెడ్డిలతో పాటు ఏ1గా జన్ రెడ్డిని చేర్చి వీరిని వెంటనే అరెస్ట్ చేసి వాస్తవాలను బయటపెట్టాలి**
- **ఏపీ స్టేట్ ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి డిమాండ్**

**మంగళగిరి, మహానాడు:**

కేవీ రావు(కర్నాటి వెంకటేశ్వరరావు) గొంతుమీద కత్తిపెట్టి రూ. 2 వేల కోట్ల విలువైన కాకినాడ సెజ్ భూములను రూ.12 కోట్లకు, కాకినాడ సీ పోర్టులో రూ. 2,689 కోట్ల విలువైన షేర్లను రూ. 494 కోట్లకే కొట్టేసిన వైసీపీ దోపిడీ ముఠా.. వారి వెనుక ఉన్న జగన్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేసి విచారించాలని.. వాస్తవాలను బయటపెట్టాలని.. ఏపీ స్టేట్ ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఆనం వెంకటరమణా రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన గురువారం తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

జగన్ రెడ్డి జేబు దొంగ అని అనాడే చెప్పాం. మా మాట నాడు ఎవరూ నమ్మలేదు. నేడు ఏకంగా సీఐడీ ఛార్జ్ షీట్ ఓపెన్ చేసింది. కాకినాడ సెజ్ విస్తీర్ణం 8,320 ఎకరాల్లో ఉంది. 2012 ఫిబ్రవరి 28న భారత ప్రభుత్వం కాకినాడ సెజ్ కు ఈ భూములను కేటాయించింది. శ్రీ సిటీ తరువాత ఏపీలో కాకినాడే సెజే పెద్దది.. ఈ సెజ్ పై జగన్ రెడ్డి కళ్లు పడ్డాయి. వైవీ సుబ్బారెడ్డి కొడుకు విక్రాంత్ రెడ్డి, లిక్కర్ స్కాంలో జైల్లో ఉండి వచ్చిన శరత్ రెడ్డి, విజయసాయిరెడ్డిలతో బెదిరింపులకు దిగారు. దీంతో కేవీ రావు ఫిర్యాదుపై వారి పేర్లను ఛార్జ్ షీట్ లో పెట్టారు. కత్తులు, గన్నులు పెట్టి నాడు షేర్లు, భూములు కొట్టేసేందుకు కేవీ రావును బెదిరించారు.

భారత దేశంలో ఎక్కడైనా.. రూ. 29 వేలకే ఒక ఎకరా దొరుకుతుందా జగన్ రెడ్డి తన బెంగళూరులోని ప్యాలెస్ లేదా తాడేపల్లి ప్యాలెస్ ను కోటి రూపాయలకు నాకు ఇస్తాడా విజయసాయిరెడ్డికి



హైదరాబాద్ లో ఒకటిన్న ఎకరాల్లో ఇళ్లు ఉంది దాన్ని 60 వేలకు నాకు అమ్ముతాడా బెదిరించి కేవీ రావు వద్ద లాక్కోకుంటే.. నాలుగు వేల ఎకరాలను ఎవరైనా రూ. 12 కోట్లకు ఇస్తారా 2020 అక్టోబర్ 12న లో అగ్రిమెంట్ చేసుకుని 31.03.2021 లో చెక్కు పేమెంట్ ఇచ్చారు. ఎవరైనా ఆరు నెలల తరువాత పేమెంట్ ఇస్తారా సాక్షిలో ఇష్టం వచ్చినట్టు రాస్తున్నారు.. ఆరు నెలల తరువాత చెక్ పేమెంట్ ఇస్తాం... ఇలానే మీ ఆస్తులు కూడా రాసి ఇవ్వండి నాకు ఏదైనా కంపెనీ డబ్బులు సంపాదిస్తుందంటే ఆ కంపెనీని కైవసం చేసుకోవడానికి వైసీపీ నేతలు యత్నిస్తుంటారు. ఇంటికి పిలిచి బెదిరిస్తారు.. విక్రాంత్ రెడ్డిలాంటి వ్యక్తులను పెట్టుకుని జగన్ రెడ్డి ఈ దారుణాలకు పాల్పడుతుంటాడు. అందుకే కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి భయపడి పారిపోయాయి.

ప్రముఖ కన్సల్టెంట్ రోహిత్ చతుర్వేది నివేదిక ప్రకారం... కాకినాడ సెజ్ భూముల వ్యాల్యుయేష్ చూస్తే కళ్లు జిగేల్ అంటాయి. కాకినాడ సెజ్ లో ఒక్కొక్క ఎకరా రేటు రూ. 50 లక్షల 20 వేల రూపాయల ధర ఉంటుందని రోహిత్ చతుర్వేది చెప్పారు.. అంటే నాలుగువేల ఎకరాల రేటు ఎంతుంటుందో ప్రజలే అర్థం చేసుకోవాలి. దాదాపు రూ. 4 వేల 135 కోట్లు ఉంటుంది. అందులో కేవీ రావు వాట రూ. 2 వేల కోట్లపైనే.

రూ. 2 వేల కోట్ల ఆస్తులను రూ. 12 కోట్లు కొట్టేయడం బెదిరించి లాక్కోవడం కాక ఏమంటారు. ఈ దోపిడీ వలన వైసీపీ ముఠా రూ. 1,900 కోట్లకు పైగా ప్రాఫిట్ పొందారు. జగన్ రెడ్డి ఆజ్ఞతోనే విజయసాయిరెడ్డి, శరత్ రెడ్డి, విక్రాంత్ రెడ్డిలు ఈ దుర్మార్గాలకు తెరలేపారు. కాకినాడలో డీప్ షీ పోర్టు, కళింగ ఇంటర్ నేషనల్ పోర్టులు ఉన్నాయి. కళింగలో కూడా కేవీ రావుకు షేర్లు ఉన్నాయి. కాకినాడ సీ పోర్టు ఒక్కదాంట్లోనే ఈ సంవత్సరం యవరేజ్ ఆదాయం రూ. 451 కోట్ల నుండి రూ. 530 కోట్ల మధ్య ఉంది ... గతంలో రూ. 290 కోట్ల నుండి 330 కోట్లు సంపాదించింది. ఇంత లాభాల్లో ఉన్న కంపెనీని ఎవరైనా తక్కువ రేటుకు అమ్మకుంటారా

కాకినాడ డీప్ సీ పోర్టును కైవసం చేసుకోవడానికి.. గత ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం అందించకుండా శ్రీకాంత్ రెడ్డి, శరత్ రెడ్డిని జగన్ రెడ్డి రంగంలోను దింపి పీకేఎఫ్ శ్రీధరన్ సంతానం అనే ఆడిట్ సంస్థ, క్రోల్ ఇండియా అనే ఆడిట్ సంస్థలతో 28 రోజులు అక్రమ ఆడిట్ చేయించి.. ప్రభుత్వానికి రూ. 1000 కోట్లు కట్టాలని కేవీ రావును బెదిరించారు. ఒకే కంపెనీని ఇద్దరు కన్సల్టెంట్లతో ఆడిట్ చేసి ఒత్తిడి తెచ్చారు. రూ. 1000 కోట్లు కట్టకుంటే కేసులు పెడతామని బెదిరించి సీ పోర్టులో వాటాల బదిలీకి డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోర్టును స్వాధీనం చేసుకుంటామని భయపెట్టారు. షిప్పింగ్ ఏజెంట్ లను కూడా భయపెట్టారు.. చివరకు కేవీ రావు గొంతు మీద కత్తి పెట్టి 41% శాతం వాటాను కొట్టేశారు. షేర్లు వైసీపీ బ్యాచ్ కు ట్రాన్ఫర్ అయిన వెంటనే.. ప్రభుత్వానికి రూ.1000 కోట్లు కట్టాలని చెప్పిన ఫైన్ కాస్త రూ.8 కోట్లకు తగ్గిపోయింది. అసలు చెన్నై నుండి ఆడిటర్లు ఇక్కడకు వచ్చి ఆడిట్ చేయడం ఏంటి ఏపీలో ఆడిటర్ లు లేరా ప్రభుత్వం ఆడిట్ చేయవచ్చు కదా ఫైనాన్స్ డిపార్ట్ మెంట్‌లో ఆడిటర్‌లు ఎక్కడికిపోయారు విజయసాయిరెడ్డి చెన్నైలో ఛార్టెడ్ అకౌంటెంట్‌గా గతంలో ఉండేవాడు.. అతడు దింపిన సంస్థతోనే ఈ మోసాలకు తెరతీశాడు. రూ.2,689 కోట్ల షేర్ విలువను రూ.494 కోట్లకే కొట్టేశారు.

వైసీపీ నేతలు పెట్టిన 494 కోట్ల పెట్టుబడిలో గత సంవత్సరమే రూ. 380 కోట్లు వారికి సీ పోర్టు నుండి డివిడెంట్లు, ఐసీడీ డిపాజిట్ల రూపంలో వారికి చేరింది. ఎఫ్ ఐఆర్ లో ఏ1 గా ఉండాల్సింది. విక్రాంత్ రెడ్డి కాదు జగన్ రెడ్డి. కర్త కర్మ క్రియ అన్ని కూడా జగన్ రెడ్డినే. డీజీపీ, సీఐడీ దీన్ని గుర్తించి జగన్ రెడ్డిని ఏ1 గా నమోదు చేయాలి. ఈ కుట్ర జరిగింది తాడేపల్లి ప్యాలెస్ లోనే.. వెంటనే డీజీపీ జగన్ రెడ్డి నిజ స్వరూపం బయటపెట్టి అరెస్ట్ చేయాలి. గత రాక్ష పాలనను చూసి నేడు కంపెనీలు ఏపీలో పెట్టుబడి పెట్టాలంటే వణికి పోతున్నాయి. నేడు వ్యాపార వేత్తల కాళ్లు పట్టుకుని బతిమిలాడే పరిస్థితి దాపురించింది.

కేవీ రావు నాడు నోరు తెరిస్తే భూమిమీద లేకుండా చేసేవారు. సాక్షిలో వచ్చిన వార్తలు.. విజయసాయిరెడ్డి మాటలు నీచులు నీజాయితీ సూక్తులు చెప్పినట్లుగా ఉంటాయి. అమెరికాలో ఉన్న వ్యక్తుల పేర్ల మీద కేవీ రావుకు సంబంధించిన మిగిలిన షేర్లు ఉన్నాయి కాబట్టే వాటినైనా ఉంచారు. లేదంటే ఆ సీ పోర్టు ముందే కేవీ రావును వాచ్ మెన్ గా నిలబెట్టేవారు. షేర్ బదిలీ చట్ట విరుద్ధమని యాక్సిస్ బ్యాంకు నోటీసు ఇచ్చింది. అయినా కూడా లెక్క చేయకుండా అన్ని షేర్ బదిలీ జరిగి పోయాయి. వేల కోట్ల ఆస్తులను కొట్టేశారు.



## తీరనున్న త్రికోటేశ్వర స్వామి భక్తుల కష్టాలు

- **రూ.3.90 కోట్ల నిధుల మంజూరుకు ప్రభుత్వం ఆదేశం**
- **నరసరావుపేట ఎమ్మెల్యే అరవింద బాబు చొరవ**
- **కొత్తపాలెం-కోటప్పకొండ రోడ్డుకు మోక్షం**

**నరసరావుపేట, మహానాడు:**

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొత్తపాలెం - కోటప్పకొండ నిర్మాణానికి నిధుల మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు విజ్ఞప్తి పై సానుకూలంగా ఆయన స్పందించారు. ఆ రోడ్డు నిర్మాణానికి అవసరమైన రూ.3.90 కోట్లను వెంటనే మంజూరు చేయాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారులను పవన్ ఆదేశించారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో ఎమ్మెల్యే రోడ్డు సమస్యను పవన్ దృష్టికి తీసుకెళ్లారు. ఫిబ్రవరి నాటికి రోడ్డు పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. ఏళ్లుగా తాము అనుభవిస్తున్న సమస్యను కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి తగిన చొరవ చూపిన ఎమ్మెల్యే ను కోటయ్య స్వామి భక్తులు, కొత్తపల్లి గ్రామ వాసులతో పాటు నియోజకవర్గ ప్రజలు అభినందించారు.

## కౌలుదారుల నూతన చట్టాన్ని స్వాగతిద్దాం

- **జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణరెడ్డి**

**గుంటూరు, మహానాడు:** రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును గురువారం గుంటూరులో కలిసి ఆంధ్రప్రదేశ్ లోని కౌలు రైతులకు భద్రత కల్పిస్తూ ప్రత్యేక



చట్టాన్ని రూపకల్పన చేస్తున్నందుకు జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అభినందించారు.

రాష్ట్రంలో పంటలు పండిస్తూ అతివృష్టి, అనావృష్టి, అకాల వృష్టి లకు నష్టపోతూ పండిన పంటలకు గిట్టుబాటు ధర లేక అప్పులు పాలవుతూ ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి ప్రధానంగా కౌలు దారులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితులలో ప్రభుత్వం కౌలు దారులకు భద్రత కల్పిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీ, సబ్సిడీలు తదితర సౌకర్యాలు పంటలు పండించే కౌలుదారులకే దక్కాలని పార్టీ లోక్‌సభపక్ష నేత లావు శ్రీకృష్ణదేవ రాయులు లోక్ సభలో ప్రస్తావించి కేంద్ర ప్రభుత్వం అందించే రాయితీలు కౌలుదారులకే అందే విధంగా కృషి చేయాలని కోరటాన్ని స్వాగతిస్తున్నామన్నారు.







# వైసీపీ మూకల అరాచకాలపై ఫిర్యాదులు!

◆ **దాడులు భూ తగాదాలపై వెల్లువెత్తిన అర్జీలు**

◆ **వినతులు స్వీకరించిన హోంమంత్రి అనిత, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్**



**మంగళగిరి, మహానాడు:**

గత ఐదేళ్ల పాలనలో వైసీపీ మూకలు చేసిన అరాచకాలు, అక్రమాలు, భూకబ్జాలపై ఫిర్యాదులు వెలు వెత్తాయి. తెలుగుదేశం పార్టీ(టీడీపీ) ఇక్కడి కేంద్ర కార్యాలయంలో హోంమంత్రి అనిత, ఎమ్మల్సీ దువ్వాడపు రామారావు, డూండీ రాకేష్‌లు వినతులను స్వీకరించారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఫోన్లలో అధికారులతో మాట్లాడి వెంటనే అర్జీలను పరిష్కరించేలా చూడాలని అధికారులకు ఆదేశించారు.

◆ గుంటూరు, కొత్తపేట, ప్రకాశ్ నగర్ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి



విజ్ఞప్తి చేస్తూ.. మా ప్రాంతంలో గత కొన్నేళ్ళ నుంచి వృభిచార వృత్తి, గంజాయి మొదలగు చట్టవ్యతిరేకమైన అసాంఘిక కార్య క్రమాలు జరుగుతున్నాయి. దాని ఫలితంగా ముక్కుపచ్చలారని పిల్లలు, యువకులు గంజాయికి, వ్యభిచారవృత్తికి అలవాటుపడు తున్నారు. వీటిపై చర్యలు తీసుకొని మా ప్రాంతాన్ని ఆ సాంఘిక కార్యక్రమాలను నుంచి విముక్తి కలిగించమని విజ్ఞప్తి చేశాడు.

◆ తిరుపతి జిల్లా, తుమ్మలగుంట గ్రామానికి చెందిన ఎస్. సరస్వతి అనే మహిళ విజ్ఞప్తి చేస్తూ..మా పూర్వీకులు ఇచ్చిన స్థలంను కొంత మంది కబ్జాదారులు కబ్జా చేశారు..వారిని నుంచి మా స్థలం విడిపించాల్సిందిగా కొరారు.

◆ అనంతపురం, గుంతకల్ మండలం, తిమ్మాపుం గ్రామానికి చెందిన డాక్టర్ ఎస్. మాధవరావు అనే వ్యక్తి విజ్ఞప్తి చేస్తూ.. మాకు వారసత్వంగా వచ్చిన భూమిని కబ్జా చేసి డాక్టర్. గోపాల్, వెంకటేశ్వర్లు పేర్లపై రిజిష్టర్ చేసుకొని తిరిగి పైనే బైండోవర్ కేసులు పెట్టి వేధిస్తున్నారని గ్రీవెన్స్ లో ఆవేదన వ్యక్తం చేశారు.

◆ చిత్తూరు, దామరపాకానికి చెందిన ఎన్. చిరంజీవి అనే వ్యక్తి విజ్ఞప్తి చేస్తూ..నేను దివ్యాంగుడిని ప్రస్తుతం నాకు రూ.3వేల పింఛన్ వస్తుంది. కానీ వాస్తవం నేను 90శాతం అంగవైక్యలం కలిగి ఉన్నాను.. నిమెన్స్ హాస్పటల్ సదరం సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. కావునా నా యందు దయవుంచి కూటమి ప్రభుత్వం కల్పిస్తున్న రూ.6వేల పింఛన్ ఇప్పించవల్సిందిగా విన్నవించు కున్నారు.

◆ చిత్తూరు, నగరి మండలం, దామరపానికి చెందిన నారాయణశెట్టి విజ్ఞప్తి చేస్తూ..మా తండ్రిగారి పేరిట ఉన్న 1.56 సెంట్ల భూమిని అదే గ్రామానికి చెందిన జి.లీలారామ్ అనే వ్యక్తి మా భూమిని



అక్రమించాడు. మా తండ్రి ఆస్తి మాకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

◆ ప్రకాశం జిల్లా, వెలిగండ్ల మండలం, కోటాలపల్లి గ్రామానికి చెందిన ఎం.హరిబాబు అనే వ్యక్తి విజ్ఞప్తి చేస్తూ.. మా గ్రామానికి చెందిన యం.పి.పి స్కూల్ ఆట స్థలాన్ని వైసీపీ నాయకులైన పొట్లూరి పోలయ్య, మాదిరెడ్డి మాలకొండయ్య అక్రమించి విద్యార్ధులు ఆట స్థలం లేకుండా చేశారు. వారిపై కఠిన చర్యలు తీసుకొని ఆ స్థలంను తిరిగి స్కూల్ కి కేటాయించాలని గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేశారు.

◆ పల్నాడు జిల్లా, నరసరావుపేట, పమిడిమర్రు గ్రామానికి చెందిన గుర్రపుశాల రామకృష్ణ (టీ.డీ.పీ రజక సాధికార రాష్ట్ర కన్వీనర్) అనే వ్యక్తి విజ్ఞప్తి చేస్తూ.. నేను కేవలం తెలుగుదేశం పార్టీ(టీడీపీ) నాయకుడిని అని మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కక్షపూరితంగా మా కుటుంబ భూములను గ్రామంలోని కొంత మంది పేరుపై నమోదు చేయించి మా కుటుంబ సభ్యులపై అక్రమ కేసులు పెట్టి వేధించారు. మా కుటుంబ భూములు తిరిగి మాకు ఇప్పించాలని విన్నవించుకున్నారు.

◆ కడప జిల్లాకు చెందిన పి.రమాదేవి విజ్ఞప్తి చేస్తూ.. అపార్ట్మెంట్ లో మూడో ఫ్లోర్ లో నివాసం ఉంటాం.. రెండో ఫ్లోర్ లో ఉంటున్న వలిఖన్, ఫిరోజ్ ఖాన్ మెట్ల దగ్గర అడ్డుగా కూర్చొని ప్రతిరోజులు వేధిస్తున్నారు. నన్ను నా కుమారుడిని కొట్టి సెల్ ఫోన్ కూడా పగలగొట్టి కులం పేరుతో దూషించారు..వారిపై ఎస్సీఅట్రాసిటీ కేసు నమోదు చేయాలని వేడుకున్నారు.

◆ రుపతి, జీపాలం పంచాయితీ, కురకాల్వ గ్రామానికి పి.లక్ష్మి విజ్ఞప్తి చేస్తూ.. 2012లో ప్రభుత్వం వారు ఇచ్చిన భూమిని చంద్రయ్య, సురేష్, నల్లపాళం శీనయ్య అనే వ్యక్తులు కబ్జా చేయాలని మా ఇంటిని కూల్చివేశారు. అధికారులు ఫిర్యాదు చేస్తే చంపేస్తామని బెదిరిస్తున్నారు. దయచేసి వారి చట్టపరమైన చర్యలు తీసుకొని నాకు ఇంటిని ఇప్పించవల్సిందిగా కోరారు.

◆ చిత్తూరు జిల్లా, కార్వేటి నగరం మండలం, కొల్లాగుంట గ్రామం రజిక కుటుంబానికి చెందిన సి.మెహనవల్లి విజ్ఞప్తి చేస్తూ..మేం టీడీపీ కార్యకర్తలమని మాజీ డిప్యూటీ సీఎం నారాయణ, వైసీపీ సర్పంచ్ గాంధీ, నాయకులు కలిసి మా ఇంటికి దారి లేకుండా అడ్డుగా గోడ కట్టారు..ప్రశ్నించినందుకు 35 మంది వైసీపీ సైకో బ్యాచ్ మా ఇంటిపై దాడి చేసి ఆ వీడియోలను సోషల్ మీడి యాలో పోస్టు చేసి మా కుటుంబ పరువుతీశారు. దీని కారణం మా చెల్లి ఆత్మహత్మ చేసుకుంది. దీనికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

◆ కర్నూలు జిల్లా, ఆత్మకూరు గ్రామం దళితవాడకు చెందిన ఎస్.ఎస్.ఎస్ రత్నం అనే మహిళ విజ్ఞప్తి చేస్తూ..తన కూతురుకి కట్నం కింద ఇచ్చిన 7 సెంట్ల భూమిని ఎన్. మధుసూదన్ అనే వ్యక్తి కబ్జా చేసి సి.ఐ శ్రీరామ్ ప్రధాన అనుచరుడు బీనామి అయిన మేరవ నారాయణ అనే వ్యక్తిపై రిజిస్టరు చేసుకున్నారు. స్థలం మాది అని అడిగినందుకు సి.ఐ శ్రీరామ్ నేను పయ్యావుల కేశవ్ నే ఎదురించినవాడిని మర్యాదగా స్థలం వదులుకొండి అని బెదిరిస్తున్నారు. దయవుంచి వారి దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేసి మాకు న్యాయం చేయవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

◆ ఆంధ్రప్రదేశ్ సెక్యూరిటీ పోలీస్ టెక్నికల్ బోటు సిబ్బంది విజ్ఞప్తి చేస్తూ.. 2017లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 72 మందిని టెక్నికల్ బోటు సిబ్బందిని నియమించారు. వైసీపీ ప్రభుత్వం 2022 ఆగస్టులో మమ్మల్ని విధుల నుంచి తొలగించారు. తిరిగి మమ్మల్ని విధులల్లోకి తీసుకోవాలని కోరారు.

## పుష్ప-2 సినిమాకు వెళ్ళి
# గృహిణి మృతి!

◆ **కుమారుడి పరిస్థితి విషమం**

◆ **బోరుమంటున్న తండ్రి భాస్కర్**

◆ **అల్లు అర్జున్ స్పందించాలి**

◆ **బాధిత కుటుంబ బంధువుల డిమాండ్**

**హైదరాబాద్, మహానాడు:** పుష్ప-2 వెళ్ళిన ఓ కుటుంబం విషాదంలోకి వెళ్ళిపోయింది. పుష్ప 2 మూవీ నైట్ ప్రీమియర్స్ సందర్భంగా బుధవారం రాత్రి హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో సంధ్య థియేటర్‌కు చిత్ర హీరో, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ విచ్చేశారు. దీంతో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఈ దుర్ఘటనలో ఓ కుటుంబం చిక్కుపోయింది. గృహిణి రేవతి(39) మృతి చెందగా.. వారి కుమారుడి పరిస్థితి విషమంగా ఉంది. ఈ కుటుంబం దిల్‌సుఖ్ నగర్ లో ఉంటుంది.



ఈ ఘటనపై మృతి చెందిన మహిళ భర్త భాస్కర్ బోరుమన్నారు. ఆయన మాట్లాడుతూ ‘మా బాబు అల్లు అర్జున్‌కు అభిమాని. అందరూ మా బాబుని పుష్పా అని పిలుస్తారు. వాడి కోసమే అంతా సినిమాకు వచ్చాం.. కానీ ఇలా తొక్కిసలాట జరిగి నా భార్యను కోల్పోవడం తట్టుకోలేక పోతున్నాను. పోలీసులు సీపీఆర్ చేసినపుడు మా బాబు స్పృహలోకి వచ్చాడు. వెంటనే ఆసుపత్రికి తరలించారు. మొదట నా భార్యాపిల్లలు లోపలికి వెళ్లారు. అప్పటికి అభిమానులు మాములుగానే ఉన్నారు. ఎప్పుడైతే అల్లు అర్జున్ వచ్చారో.. ఒక్క సారిగా క్రౌడ్ పెరిగింది. తొక్కిసలాట జరిగిందన్నారు.

మా అబ్బాయి పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్స్ చెప్పార న్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి చెందిన బంధువులు మాట్లాడారు. ఇంత జరిగినా అల్లు అర్జున్ స్పందించలేదు. వెంటనే అల్లు అర్జున్ స్పందించి కుటుంబానికి అండగా ఉండాలని డిమాండ్ చేస్తున్నాం. సంధ్య థియేటర్‌పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
07
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం 06, డిసెంబర్ 2024 ‖

## పర్యాటకాంధ్ర సాకారం దిశగా
# 'పవన్' అడుగులు

- ఏపీని టూరిజం హబ్ గా మార్చేందుకు కూటమి ప్రభుత్వ ప్రత్యేక కార్యాచరణ
- డిప్యూటీ సీఎం చొరవతో ఇప్పటికే విడుదలైన కేంద్ర నిధులు
- శరవేగంగా టెంపుల్, ఎకో, అడ్వెంచర్, హెరిటేజ్ అభివృద్ధి పనులు



**అమరావతి, మహానాడు:**
ఏపీ పర్యాటకానికి ఇక ఎలాంటి ఇబ్బందుల్లేవు. టూరిజం హబ్ గా రాష్ట్రాన్ని మార్చాలనేది డిప్యూటీ సీఎం, జనసేన అధినేత కొణిదెల పవన్ కల్యాణ్ కల కాగా.. దాన్ని సాకారం చేసుకునే దిశగా ఆయన ఎక్కడా రాజీ పడకుండా నిర్మాణాత్మక అడుగులేస్తున్నారు. ఇటీవల పవన్ ఢిల్లీకి టూర్ వెళ్ళిన క్రమంలో కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర షెకావత్ ను కలవడం... ఆ మరుసటిరోజే కేంద్రం నిధులు విడుదల



చేస్తూ ఉత్తర్వులివ్వడం ప్రత్యేక విశేషంగా చెప్పుకోవచ్చు.

రాష్ట్ర పర్యాటకాన్ని కొత్త మలుపు తిప్పే అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 172.34 కోట్ల రూపాయలు కేటాయించింది. పర్యాటక రంగ అభివృద్ధి కోసం మూల ధన పెట్టుబడికి ప్రత్యేక తోడ్పాటు–సాస్కి పథకంలో భాగంగా ఈ నిధులు ఇస్తోంది. ఒక రాష్ట్రానికి 2 ప్రాజెక్టులు చొప్పున నిధులు మంజూరు చేసిన తొమ్మిది రాష్ట్రాల్లో ఏపీ కూడా ఉంది. తొలి విడతగా 113.75 కోట్లను కేంద్రం విడుదల చేసింది. వీటిలో 75 శాతం ఖర్చు చేసి వినియోగ ధ్రువీకరణ పత్రం ఇచ్చాక మిగిలిన నిధులు కేటాయించనుంది.

### పర్యాటక పరుగులు

సాస్కి పథకంలో కేంద్రం ఇచ్చే నిధుల కోసం దేశ వ్యాప్తంగా 28 రాష్ట్రాలు మొదట పోటీ పడ్డాయి. ఎనిమిది రాష్ట్రాలు మధ్యలోనే వెనక్కి వెళ్లాయి. మిగిలిన వాటిలో 11 రాష్ట్రాలకు ఒకటి చొప్పున, 9 రాష్ట్రాలకు 2 చొప్పున ప్రాజెక్టులకు కేంద్రం నిధులు కేటాయించింది. సాస్కి పథకం కోసం అఖండ గోదావరి, గండికోటతో పాటు సూర్యలంక బీచ్‌నూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రతిపాదించింది. తొలివిడతగా రూ.113 కోట్లు కేంద్రం మంజూరు చేసింది. దీంతో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల ప్రాధాన్యత మేరకు పనులను సైతం ప్రారంభించే దశలో ప్రభుత్వం ఉంది.

### చారిత్రక ప్రదేశాలకు పూర్వ వైభవం

రాజమహేంద్రవరంలో 127 ఏళ్ల చరిత్ర కలిగిన హేవలాక్ వంతెన పునర్నిర్మాణంతో పాటు పుష్కర ఘాట్ అభివృద్ధి జరగనుంది. ఈ రెండింటినీ అనుసంధానించి 'డైనమిక్ టూరిస్ట్ డెస్టినేషన్ 'గా తీర్చిదిద్దుతారు. చారిత్రక, సాంస్కృతిక, వినోద కార్యక్రమాలకు ఇది వేదిక కానుంది. హేవలాక్ వంతెనను పునర్నిర్మించి ఆ ప్రాంతంలో గ్లాస్ వంతెనలు, జలపాతాలు, అక్వేరియం టన్నెల్‌లను అభివృద్ధి చేయనున్నారు. పుష్కర ఘాట్‌ను ఆధ్యాత్మిక గమ్యస్థానంగా మార్చనున్నారు. అలాగే చుట్టూ ఉన్న పలు ఆలయాలను అభివృద్ధి చేస్తారు. కడియం నర్సరీ, గోదావరి కాలువ వంటి సాంస్కృతిక, చారిత్రక ప్రదేశాలకు పూర్వ వైభవం తీసుకురానున్నారు.

### పర్యాటకులకు మెరుగైన సదుపాయాలు

ఏపీలో ముఖ్యమైన చారిత్రక, సహజ సిద్ధ ప్రదేశాల్లో ఒకటైన గండికోటను అమెరికాలోని గ్రాండ్ కాన్యన్ తరహాలో మరింత అభివృద్ధి చేయనున్నారు. వారసత్వ పరిరక్షణ, అద్భుత దృశ్యాల కాన్యన్ వద్ద సాహస పర్యాటక అభివృద్ధికి చర్యలు తీసుకోనున్నారు. గండికోట సందర్శనకు వచ్చే పర్యాటకులకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తారు. రెస్టారెంట్, టెంట్ సిటీ ఏర్పాటు,సేవా కేంద్రాలు, యాంఫీ థియేటర్ వంటివి అందుబాటులోకి తీసుకురానున్నారు. పెన్నానదిలో స్కై వాక్, జల క్రీడలు, తీగ వంతెన, పర్వత సైక్లింగ్, క్రూయిజ్‌లో విహారం వంటివి ప్రవేశ పెట్టాలని ప్రతిపాదించారు.

### జనవరిలో పనులు ప్రారంభం

రెండు ప్రాజెక్టులకూ త్వరలో టెండర్లు పిలిచి వచ్చే సంవత్సరం జనవరిలో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఇప్పటికే తెలిపారు. పర్యాటక రంగంలో ఏపీని దేశంలో అగ్రగామిగా నిలబెట్టాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయంగా అడుగులు ముందుకు పడుతున్నాయి. పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించిన రాష్ట్రంగా చరిత్రలో ఏపీ పేరు లిఖితం కానుంది. పర్యాటక రంగం ద్వారా ఆర్థిక పురోభివృద్ధి, ఉపాధి కల్పన, సాంస్కృతిక మార్పిడిని పెంపొందించే విధంగా కొత్త టూరిజం పాలసీ తీసుకొచ్చారు. ప్రపంచ, భారతదేశ పర్యాటకులకు ప్రత్యేక పర్యాటక గమ్యస్థానంగా ఏపీని తీర్చిదిద్దాలని కూటమి ప్రభుత్వ ఆలోచనగా పెట్టుకుంది.

ఇందులో భాగంగా డిప్యూటీ సీఎం పవన్ ఇప్పటికే శాఖల మధ్య సమన్వయానికి సంబంధించి టూరిజం, ఎండోమెంట్, ఆర్అండ్ బీ శాఖలతో సమీక్ష చేశారు. పర్యాటక రంగంలో ఒక పర్యాటకుడు పెట్టే ఖర్చును రూ.1,700 నుండి రూ.25,000లకు తీసుకెళ్లేందుకు తగిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని నిర్ణయంచారు. పర్యాటక ప్రాంతంలో పర్యాటకుడు ఐదురోజులు ఉండే విధంగా టూరిజం సర్క్యూట్‌ల ఏర్పాటుకు నిర్ణయించారు. రాష్ట్రంలో టూరిజం హోటళ్లలో ఉన్న రూమ్‌ల సంఖ్యను 3500 నుండి 10,000 కు పెంచబోతున్నారు. పీపీపీ విధానంలో రూ.25000 కోట్ల పెట్టుబడులు తీసుకురానున్నారు.

### యాంకర్ హబ్ ల ఏర్పాటు

విశాఖపట్నం, అరకువ్యాలీ, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండికోట, తిరుపతి ప్రాంతాల్లో 7 యాంకర్ హబ్ లుగా ఏర్పాటు చేయనున్నారు. అమరావతి–నాగార్జున కొండ, విశాఖపట్నం– తొట్లకొండ ప్రాంతాల్లో బుద్ధిస్ట్ సర్క్యూట్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ద్వాదశ జ్యోతిర్లింగాలు, అష్టాదశ శక్తిపీఠాలు, శైవక్షేత్రాలు తదితర ఆలయాలను కలిపేలా 10 సర్క్యూట్ లు ఏర్పాటు చేస్తారు. కోస్టల్ టూరిజం సర్క్యూట్ లో భాగంగా వైజాగ్, కాకినాడ, శ్రీకాకుళం, నెల్లూరు, మచిలీపట్నం ప్రాంతాల్లో 5 బీచ్ సర్క్యూట్ లు ఏర్పాటు చేస్తారు. రివర్ టూరిజం సర్క్యూట్, 2 క్రూయిజ్ టూరిజం సర్క్యూట్ లు అభివృద్ధి చేస్తారు. శ్రీకాకుళం– విశాఖపట్నం, ఈస్ట్ గోదావరి– గుంటూరు, కర్నూలు– నెల్లూరులలో ఎకో టూరిజం సర్క్యూట్‌లు రానున్నాయి.

### రూ.3.90 కోట్లతో కోటప్పకొండ రోడ్డు నిర్మాణ పనులు

కోటప్పకొండకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ మంత్రిగా పవన్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఫిబ్రవరి 2025 లో కోటప్పకొండ తిరునాళ్ళు మొదలయ్యే నాటికి రోడ్డు పనులు పూర్తవ్వాలని దీనికి సంబంధించి పంచాయతీరాజ్ గ్రాంట్ నిధుల నుండి రూ. 3.90 కోట్ల నిధులకు ఆమోదం తెలిపే ప్రక్రియ మొదలుపెట్టారు. దీని ద్వారా ఈ రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు మాత్రమే కాక, కొత్తపాలెం గ్రామ ప్రజలకు మార్కెట్ యార్డ్, పాఠశాల, వైద్యశాలకు ఏ ఇబ్బంది లేకుండా వెళ్లేందుకు ఈ రోడ్డు ఉపయోగపడనుంది.

# పంజరంలో ఏసీబీ!

- కూటమి సర్కారు తీరిది
- ఏసీబీ ఆఫీసువద్ద పంజరంతో వైఎస్ షర్మిల వినూత్న నిరసన

**విజయవాడ, మహానాడు:**
ఏసీబీ వ్యవస్థను కూటమి ప్రభుత్వం పంజరంలో పెట్టింది... పంజరం నుంచి ఆ సంస్థను విడుదల చేయండి..




అదానీ – జగన్ 1750 కోట్ల ముడుపులపై వెంటనే ఏసీబీ దర్యాప్తు జరిపించాలని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి డిమాండ్ చేశారు. అనాడు అదానీ డీల్ పై కోర్టును ఆశ్రయించిన టీడీపీ ఇప్పుడెందుకు మౌనం పాటిస్తోందని ప్రశ్నించారు. ఇంకా, ఆమె ఏమన్నా రంటే... అదానీపై అమెరికాలో దర్యాప్తు జరుగుతోంది. సోలార్ పవర్ డీల్ లో జగన్ కి 1750 కోట్లు ముడుపులు ఇచ్చారని వెల్లడి అయ్యింది. ఈ విషయాన్ని అమెరికా ఎఫ్‌బీఐ వెల్లడించింది. ఆధారాలు కూడా బయట పెట్టింది. ఇంత జరుగుతుంటే దర్యాప్తు సంస్థలు నిద్ర పోతున్నాయా?

రాష్ట్రంలో దర్యాప్తు సంస్థలు ఎందుకు బయటపెట్టలేదు? 2021లో ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ ఈ సోలార్ డీల్ పై హైకోర్టు లో పిటీషన్ కూడా వేశారు. ఇదొక కుంభకోణం అని ఇప్పటి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆరోపణలు చేశారు. రాష్ట్ర ప్రజలపై లక్ష కోట్ల ఆర్థిక భారం అని ఆరోపణ చేశారు. అదానీ డీల్ వెనుక అవినీతి జరిగిందని తెలుసు. ఇప్పుడు మీరే అధికారంలో ఉన్నారు. కోర్టు కేసు వేసిన పయ్యావుల మంత్రిగా అన్నారు. అధికారం చేతుల్లో పెట్టుకొని ఏం చేస్తున్నారు? జగన్ కి నష్టం లేదు.. మీకు నష్టం లేదు. నష్టం జరిగేది రాష్ట్ర ప్రజలకు మాత్రమే... అదానీ తో 25 ఏళ్ల ఒప్పందం అంటే రాష్ట్రం నెత్తిన అధికార భారం పడుతుంది. ఒకప్పుడు సోలార్ పవర్ యూనిట్ కి 10 రూపాయలు ఉండేది. ఇప్పుడు యూనిట్ ధర 1.99 పైసలకు తగ్గింది. రేపు 50 పైసలకే వచ్చినా తగ్గొచ్చు. సోలార్ పవర్ రెట్లు తగ్గుంటుంటే... మీరు ఎలా 25 ఏళ్లకు అగ్రిమెంట్ చేశారు? 2.49 పైసలకు కొని రాష్ట్రం నెత్తిన లక్ష కోట్ల భారం ఎందుకు భారం మోపారు.

చంద్రబాబు ను అడుగుతున్నాం.. అదానీ మీద మీరు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? అదానీ అనే పేరు కూడా ఎందుకు ఉచ్చరించడం లేదు? అదానీ బీజేపీ మనిషి..మోడీ మనిషి.

బీజేపీ తో మీకు అలయెన్స్ ఉంది. అందుకే మీరు అదానీకి, మోడీ కి భయపడుతున్నారు. అదానీ నీ కాపాడుతున్నారు. రాహుల్ గాంధీ సైతం పార్లమెంట్ లో పోరాటం చేస్తున్నారు. జేపీసీ వేయాలని డిమాండ్ చేస్తున్నారు.

అయినా మోడీనోరు విప్పడం లేదు. మొత్తం దర్యాప్తు సంస్థలను గుప్పిట్లో పెట్టుకున్నారు. అమెరికా దర్యాప్తు సంస్థలు చెప్తే కానీ అవినీతి బయటకు రాలేదు? ఈ అవినీతి బయట పెట్టని సీబీఐ చేతకానిదా? మోడీ చేతకాని వాడా? ఇవ్వాళ కాంగ్రెస్ పార్టీ ఏసీబీకి ఫిర్యాదు చేసింది. దర్యాప్తు చేయాలని విజ్ఞప్తి చేసింది. ఏసీబీ స్వయం ప్రతిపత్తి గల సంస్థ. కానీ రాష్ట్రంలో ఏసీబీని బంధీ చేశారు.

**ఎమ్మెల్యే సునీత లక్ష్మా రెడ్డి ఆధ్వర్యంలో నర్సాపూర్‌లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం**



# వైసీపీ సర్కారు రైతు కంట్లో 'కారం' కొట్టింది!

- సంబంధం లేని వ్యక్తులను మిర్చి యార్డులో దూర్చింది
- అన్నదాత అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- మంత్రి అచ్చెన్నాయుడు

**గుంటూరు, మహానాడు:**
మిర్చి యార్డులో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కరించి రైతులకు మేలు చేసేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు. స్థానిక చుట్టగుంట సెంటర్ లోని మార్కెటింగ్ శాఖ కమిషనర్ కార్యాలయంలోని గురువారం జరిగిన సమావేశ మందిరంలో మంత్రి గుంటూరు మిర్చి యార్డ్ పై రైతులు, అధికారులు, ఎగుమతి, దిగుమతి దారులు, వేమెన్స్‌తో సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. మిర్చి యార్డులో రానున్న మూడు నెలల్లో వచ్చే మిర్చి టిక్కీలను దృష్టిలో ఉంచుకొని మిర్చి రైతులకు సమస్యలు లేకుండా మిర్చి అమ్మకాలు సజావుగా జరిగేలా తీసుకోవాల్సిన చర్యలపై పూర్తిస్థాయిలో సమీక్షించినట్టు చెప్పారు.

గత ప్రభుత్వం సంబంధం లేని వ్యక్తులను మిర్చి యార్డులో తీసుకువచ్చి ఇక్కడ వ్యవస్థలన్నిటిని నాశనం చేసిందని అచ్చెన్నాయుడు మండిపడ్డారు. రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులు, ప్రభుత్వం గుర్తించిన అంశాలు, మీడియాలో వచ్చిన కథనాల పై ఇప్పటికే మిర్చి యార్డులో విజిలెన్స్ కమిటీ ద్వారా విచారణ చేసిందన్నారు. త్వరలోనే ప్రభుత్వానికి ఆ నివేదిక అందిస్తామన్నారు. మిర్చి యార్డులో కమిషన్ ఏజెంట్ల లైసెన్సులు జారీ విధానాన్ని పూర్తిస్థాయిలో పరిశీలిస్తామని చెప్పారు. ఇప్పటివరకు జారీ చేసిన 687 కమిషన్ ఏజెంట్ల లైసెన్సులను పూర్తిస్థాయిలో పరిశీలించి నిబంధన మేరకు వ్యాపారం చేయని వారిని గుర్తించి రద్దు చేస్తామని చెప్పారు. ఆర్థిక స్తోమత, బ్యాంకు గ్యారంటీ విలువ ఉన్నవారికే లైసెన్సులు మంజూరు చేసేలా పటిష్ఠ విధానంతో నూతన లైసెన్సులు మంజూరు చేస్తామన్నారు. రవాణా కమిషనర్ తో చర్చించి మిర్చి రవాణా చేసే వాహనాల చార్జీలపై ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. మిర్చి యార్డు లో ఈ నామ్ విధానంను తప్పనిసరిగా అమలు చేస్తామని, క్షేత్రస్థాయిలో అమల్లో వస్తున్న ఇబ్బందులను దశలవారీగా పూర్తిస్థాయిలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

యార్డులో వేమన్ల సమస్యను పరిష్కరిస్తామని, యార్డులో మౌలిక సౌకర్యాలు పూర్తిస్థాయిలో మెరుగుపరచడం జరుగుతుందని క్లీనింగ్, లైటింగ్ మంచినీరు సరఫరా సక్రమంగా ఉండేలా రైతులకు ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు యుద్ధప్రాతిపదికన కల్పిస్తామని మంత్రి తెలిపారు. త్వరలోనే పాలకమండలి ఏర్పాటు అవుతుందని, సహకార సంఘాలకు త్వరలోనే ఎన్నికలు నిర్వహిస్తామన్నారు.

మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అవినీతి దేశ స్థాయిని దాటి అమెరికాకు చేరిందని దొంగే దొంగ అనే విధంగా తప్పుచేసి ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఫెంజలు తుఫాను కారణంగా తడిసిన



ధాన్యంను రైతుకు ఇబ్బందిలేకుండా తేమశాతంతో సంబంధం లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. తొలుత సమావేశంలో రాష్ట్ర శాసనసభ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వ్యవసాయం, మార్కెటింగ్ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు గుంటూరు మిర్చి యార్డు కు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తీసుకువస్తారని తెలిపారు. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్ విజయ సునీత మాట్లాడుతూ ఇక్కడి నుంచి మిర్చిని ఇతర రాష్ట్రాలతో పాటు ప్రపంచంలోని 20 దేశాలకు ఎగుమతి జరుగుతుందన్నారు.

శాసన సభ్యుడు బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ మిర్చి యార్డులో నిబంధనలకు విరుద్ధంగా గత ప్రభుత్వం కమిషన్ ఏజెంట్లకు లైసెన్స్ మంజూరు చేశారని, మచ్చు, కటింగ్ పేరుతో దోపిడీ చేస్తున్నారని, సకాలంలో కొనుగోలు చేసిన మిర్చికి నగదు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నాలుగు శాతం కమిషన్ వసూలు చేస్తున్నారని, విజిలెన్స్ కమిటీలో నివేదిక ఆధారంగా ప్రభుత్వానికి రూ.365 కోట్లు ఆదాయం నష్టం జరిగిందని తెలిసిందని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు.

శాసన సభ్యుడు మహ్మద్ నసీర్ అహ్మద్ కూడా మాట్లాడారు. మంత్రితో అధికారులు, తదితరులు ఉన్నారు.

# సభా వేదిక, ప్రాంగణం ఏర్పాట్లను సత్వరమే పూర్తి చేయాలి

- సీఎం చంద్రబాబు పర్యటనా ప్రాంతాలు మంత్రుల పరిశీలన

**బాపట్ల, మహానాడు:**
ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి



తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో మంత్రి పార్థసారథి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ గురువారం బాపట్లకు చేరుకున్నారు. కలెక్టర్ జె.వెంకట మురళితో కలిసి బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలోని ప్రాంతాలు, సభా వేదిక ఏర్పాట్లను మంత్రులు పరిశీలించారు.

మెగా విద్యార్థుల పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌కి హాజరయ్యేందుకు వస్తున్నందున పాఠశాల తరగతి గదులు, విద్యార్థుల తల్లులకు నిర్వహించే రంగవల్లులు, తండ్రులకు నిర్వహించే టగ్గాఫ్ వార్ పోటీల నిర్వహణ, ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. వర్షం వస్తే కార్యక్రమానికి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. సభా వేదిక, ప్రాంగణం ఏర్పాట్లను సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. పాఠశాలలో 919 మంది విద్యార్థులు నమోదు కాగా, ప్రస్తుతం 818 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని మంత్రులకు కలెక్టర్ వివరించారు.

తరగతి గదుల విశాలత లేకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశానికి ఇబ్బందులు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పిఏ సిస్టం నడిపించడంలో అవాంతరాలు రాకుండా చర్యలు తీసుకోవాలని సమాచార శాఖ ఏడిని ఇన్‌ఛార్జి మంత్రి



ఆదేశించారు. మీడియా పాసుల ఇవ్వడంలో సమస్యలు రాకుండా చూడాలన్నారు. పాఠశాల ప్రాంగణమంతా కలియతిరిగారు.

రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల ఏడో తేదీన మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ లు ప్రారంభమవుతాయని పార్థసారథి తెలిపారు. బాపట్లలో నిర్వహించే రాష్ట్రస్థాయి కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ, హెచ్ ఆర్ డి మంత్రి నారా లోకేష్ హాజరవుతున్నారని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బాపట్ల, చీరాల, పర్చూరు శాసన సభ్యుడు వేగేశన నరేంద్ర వర్మ, ఎంఎం కొండయ్య, ఏలూరి సాంబశివరావు, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, బుడా చైర్మన్ రాజశేఖరబాబు, మాజీ శాసన సభ్యుడు చీరాల గోవర్ధన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యమంటేనే హింస

- పోలీసు పాలనతో తెలంగాణ ఆగం
- హరీష్ రావుతో సహా బీఆర్ఎస్ నేతల అరెస్ట్ అక్రమం
- రేవంత్ సర్కారు తీరును ఖండించిన మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



**హైదరాబాద్,మహానాడు:**
ఇందిరమ్మ రాజ్యం అంటేనే అంతులేని హింస అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి కనుసన్నల్లో సాగుతున్న పోలీసు పాలనతో తెలంగాణ రాష్ట్రం ఆగమవుతోందని ఆయన గురువారం ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి హరీష్ రావుతో సహా పలువురు బీఆర్ఎస్ నేతల అరెస్ట్ అక్రమమని ఆయన తీవ్రంగా ఖండించారు. తన ఫోన్ ట్యాపింగ్ అవుతోందని ప్రజాస్వామ్య పద్ధతిలో పోలీసు స్టేషన్ కు వెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై తప్పుడు కేసు నమోదు చేయడం ఎక్కడి న్యాయమని జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిఐని ప్రశ్నించినందుకు పాడి కౌశిక్ రెడ్డిపై కేసులు పెట్టడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు.

ఈ నేపథ్యంలో పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్ళిన మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి, బీఆర్ఎస్ ఇతర నేతలను అరెస్టు చేయడం కాంగ్రెస్ సర్కారు నిరంకుశత్వానికి నిదర్శనమని ఆయన నిప్పులు చెరిగారు. ఫిర్యాదు తీసుకునే ధైర్యం లేని ప్రభుత్వాన్ని తప్పు బడుతున్న ప్రజలు హింసాత్మక ఇందిరమ్మ రాజ్యంపై తిరగబడే రోజు ఎంతోకాలం లేదని ఆయన హెచ్చరించారు. పాడి కౌశిక్ రెడ్డిపై నమోదు చేసిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని, అరెస్టు చేసిన బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# రేవంత్ కుటుంబం చేతుల్లో పోలీసుశాఖ

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్టు అక్రమం
- ఏడేళ్లలోపు శిక్షపడే సెక్షన్లు నమోదైన కేసుల్లో స్టేషన్ బెయిల్ ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పింది.
- దీనికి విరుద్ధంగా కౌశిక్ రెడ్డిని ఉదయం నుంచి సాయంత్రం దాకా పోలీసు స్టేషన్లో నిర్బంధించారు
- ఈ విషయాన్ని హైకోర్టు, సుప్రీంకోర్టు, మానవహక్కుల వేదిక దృష్టికి తీసుకెళతాం
- కౌశిక్ రెడ్డిని ఎందుకు అరెస్టు చేశారని అడగడానికి వెళ్లిన హరీశ్ రావుని కూడా అరెస్టు చేస్తారా?
- గచ్చిబౌలి పోలీసు స్టేషన్ వద్ద మీడియాతో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్

**గచ్చిబౌలి,మహానాడు:**
ఇదేమంటే ముందస్తుగా అరెస్టు చేశామని పోలీసులు చెబుతారు. ఏవైనా అల్ల కల్లోలాలు జరుగుతున్నయా, ఘర్షణలు అవుతున్నయా? చట్టాన్ని ఇష్టారీతిన వాడుకునే వారెవరైనా మేం వదిలిపెట్టేది లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను కోర్టులో చట్టబద్ధంగా ఎదు ర్కొంటాం. ఇప్పటికైనా అక్రమంగా అరెస్టు చేసిన బీఆర్ఎస్ నేతలందరినీ వదిలివేయాలి.

### పోలీసుశాఖ డీజీపీ చేతిలో లేదు: ప్రవీణ్ కుమార్

ఇవాళ తెలంగాణలో పోలీసుశాఖ డీజీపీ చేతిలో లేదు. ముఖ్యమంత్రి, వారి కుటుంబం పోలీసుశాఖను చేతుల్లో పెట్టుకున్నది.



గాంధీ భవన్లో స్రిప్టు రాసిచ్చిన ప్రకారంగానే పోలీసులు కేసులు పెడుతున్నారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్టు దీనికి నిదర్శనం. నేను కూడా పోలీసుశాఖలోనే 26 ఏళ్లు సర్వీసులో ఉన్నా. కానీ, ఇంత పక్షపాత వైఖరి ఏనాడూ చూడలేదు. ప్రొటోకాల్ విషయంలో ఎమ్మెల్యేకు ఎంతో ప్రాధాన్యత ఉన్నది. సీఎం రేవంత్ రెడ్డి నుంచి ప్రాణహాని ఉన్నదని ఒక ఎమ్మెల్యే ఫిర్యాదు చేయడానికి వెళ్తే పోలీసు అధికారులు పారిపోయారు. పైగా ఆ ఎమ్మెల్యేపైనే అక్రమంగా కేసు పెట్టారు. అరెస్టు ఎందుకు చేశారో తెలుసుకుందామని వెళితే హరీశ్ రావుపై కేసు పెట్టారు.

ఇలా కేటీఆర్ పై 6 కేసులు, హరీశ్ రావుపై 5 కేసులు అక్రమంగా పెట్టారు. పార్క్ లో వాకింగ్ చేస్తున్న పట్నం నరేందర్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేసి 25 రోజులుగా జైల్లోనే ఉంచారు. సీఎం రేవంత్ రెడ్డి సోదరుల పేర్లతో లేఖ రాసి ఒక మాజీ సర్పంచ్ ఆత్మహత్య చేసుకుంటే మాత్రం కేసు ఉండదు. ఇదేం ప్రజాస్వామ్యం? ఇదేం ప్రజాపాలనో తెలంగాణ ప్రజలే ఆలోచించాలె. సరైన సమయంలో బుద్ధి చెప్పాలె.

జనం గుండె చప్పుడు

# మహానాడు

8

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 06, డిసెంబర్ 2024 ||




# ఏడాదిలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

మొదటి పేజీ తరువాయి..

దేశంలో ఇంత మొత్తం కేటాయిస్తున్న రాష్ట్రం తెలంగాణేనని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఇళ్ల నిర్మాణం ద్వారా పేదలకు ఆత్మ గౌరవాన్ని ఇందిరా గాంధీ కల్పించారని కొనియాడారు. ఆత్మగౌరవంతో బతకాలనుకుంటే సొంత ఇల్లు ఉండాలని, ఆ కల నెరవేరాలనే ఇందిరా గాంధీ ఇళ్లు నిర్మించి ఇచ్చారని సీఎం తెలిపారు. దేశంలో గుడి లేని ఊరు ఉండొచ్చేమో కానీ ఇందిరమ్మ




కాలనీ లేని ఊరు ఈ దేశంలోనే లేదని చెప్పగలనని సీఎం అన్నారు.

కూడు.. గూడు.. గుడ్డ... నినాదాన్ని ఇందిరా గాంధీ ఆచరణలోకి తీసుకువచ్చారన్నారు. సీలింగ్ యాక్ట్ ద్వారా గిరిజనులు, దళితులకు మిగులు భూముల పంపిణీ చేపట్టారని, ఇళ్ల నిర్మాణం చేపట్టారని సీఎం తెలిపారు. ఇందిరమ్మ హయాంలో ఇంటి నిర్మాణానికి రూ. 10 వేలు కేటాయిస్తే.. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అది రూ. 1.25 లక్షలకు చేరిందని... పెరిగిన ధరల ప్రకారం ఇప్పుడు తమ ప్రభుత్వం రూ. 5 లక్షలు ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

ఎటువంటి లోటుపాట్లకు తావులేకుండా.. గ్రీన్‌ఛానల్ ద్వారా లబ్ధిదారులకు రూ. 5 లక్షలు అందజేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. తొలి ఏడాది సొంత స్థలం ఉన్నవారికి ఇళ్లు మంజూరు చేస్తామని, దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య సిబ్బంది, దళితులు, గిరిజనులు, వితంతువులు, ట్రాన్స్‌జెండర్లకు ఇళ్ల కేటాయింపులో ప్రాధాన్యం ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు, ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో గిరిజనులకు ఇళ్లు కేటాయించారని, ఆ తర్వాత వారికి ఇళ్ల కేటాయింపు సక్రమంగా జరగలేదని సీఎం అన్నారు.

తమ ప్రభుత్వం ఐటీడీఏల పరిధిలోని నియోజకవర్గాలు, ప్రాంతాల్లోని గిరిజనుల కోసం ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ప్రత్యేక కోటా ఇస్తుందని ముఖ్యమంత్రి వెల్లడించారు. నల్లమల్లలోని చెంచులు... ఆదిలాబాద్‌లోని గోండులు... భద్రాచలంలోని కోయలు.. ఎవరైతే తెలంగాణ మట్టి మనుషులో.. తెలంగాణ మూల పురుషులో వారికి ఇందిరమ్మ ఇళ్లను ప్రత్యేకంగా కేటాయిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇంద్రవెల్లికి వెళ్లి తాను స్వయంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పట్టాలు అందజేసిన విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఈ నమూనానే పాటించాలని తాము సూచించడం లేదని, అదే సమయంలో తమకున్న స్థలంలో ప్రతి అంగుళాన్ని లబ్ధిదారులు వినియోగించుకునేలా ప్రతి మండల కేంద్రంలో మోడల్ హౌస్‌లు నిర్మిస్తామని.. లబ్ధిదారులు తమ అవగాహన కోసం వాటిని చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. లబ్ధిదారులు తమ స్థోమతకు తగ్గట్లు అదనపు గదులు నిర్మించుకునే వెసులుబాటు కల్పిస్తున్నామని సీఎం చెప్పారు...

### కాంగ్రెస్ ప్రభుత్వానివి 25 లక్షల ఇళ్లు.. బీఆర్ఎస్‌కు 65 వేల ఇళ్లు

2004 నుంచి 2014 వరకు పదేళ్లు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 25.04 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లను పిట్ట గూళ్లని.. కొడుకు, కోడలు, అల్లుడు, బిడ్డ వస్తే ఎక్కడ ఉంటారని ఎన్నికల ప్రచార సభల్లో విమర్శలు గుప్పించిన కేసీఆర్ తన పదేళ్ల పాలనా కాలంలో కేవలం లక్ష డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ప్రారంభించి 65 వేల ఇళ్లు మాత్రమే పూర్తి చేశారని సీఎం విమర్శించారు.

కేసీఆర్ ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన 35 వేల ఇళ్ల పూర్తికి తాము రూ. 195 కోట్లు కేటాయించామని సీఎం తెలిపారు. కేసీఆర్ పదేళ్ల కాలంలో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయలేదని... కానీ ఆరు నెలల్లో ఆయన కోసం కోట లాంటి ప్రగతి భవన్‌ను, వాస్తు కోసం సచివాలయాన్నినిర్మించుకున్నారని, గజ్వేల్, జన్వాడల్లో ఫాంహౌస్‌లు నిర్మించుకున్నారని ముఖ్యమంత్రి మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ భవనాల కోసం ఎకరాల కొద్ది భూమి కేటాయించుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కేసీఆర్ తన పదవీ కాలంలో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయలేదని, ఆయన చెప్పినట్లు కోడి, మేక ఎక్కడ ఉండాలో చూపలేదని.. కానీ కాలనీకో బెల్టు షాపు పెట్టారని సీఎం విమర్శించారు. లక్ష్యం ఎంత గొప్పదైనా అమల్లో లోపాలు ఉంటే ప్రభుత్వ విశ్వసనీయత దెబ్బతింటుందని, పేదవాళ్లకు అన్యాయం జరుగుతుందనే ఆలోచనతోనే ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలనకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను సైతం వినియోగిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పునాది స్థాయి నుంచి స్లాబు స్థాయి వరకు ప్రతి దశలోనూ సాంకేతిక నైపుణ్యాన్ని ఉపయోగించి అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు అందేలా చూస్తామని సీఎం హామీ ఇచ్చారు.

కేసీఆర్ ప్రభుత్వం రద్దు చేసిన గృహ నిర్మాణ శాఖను పునరుద్ధరించడమే కాకుండా శాఖకు పూర్తి స్థాయి సిబ్బందిని ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం గతంలో తీసుకున్న రుణాలను మాఫీ చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు.

### కేసీఆర్ ఆలోచనా విధానంలో మార్పు రావాలి

కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో రాష్ట్ర ఖజానాను కేసీఆర్‌కు అప్పగిస్తే.. పదేళ్ల పాలనా కాలం తర్వాత ఆయన రూ. 7 లక్షల కోట్ల అప్పుతో తమకు అప్పగించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ పాలనా కాలంలో చేసిన అప్పులు.. తప్పులు సరి చేయడానికి తమకు సమయం పడుతోందని ముఖ్యమంత్రి అన్నారు. ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా పని చేసిన కేసీఆర్ తన అనుభవాన్ని ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు.

ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రతిపక్ష నేత రాజశేఖర్ రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి నివేదికల రూపంలో అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చేవారని.. నాడు ఆ



మంచి సంప్రదాయం ఉందని.. దానిని కొనసాగించాలని సీఎం సూచించారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న హరీశ్ రావు ఆయను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చారని... కాంగ్రెస్‌లో చేరేందుకే హరీశ్‌రావు కలిశారనే విమర్శలు నాడు వచ్చాయని సీఎం అన్నారు. సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం రాజశేఖర్ రెడ్డిని కలిశానని హరీశ్ చెప్పారని.. ఇప్పుడు అలానే కలిసి సమస్యలు విన్నవించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున జరుగుతున్నప్పుడే రాజశేఖర్‌రెడ్డిని హరీశ్‌రావు కలిశారని.. మరి ఇప్పుడేమైందని సీఎం ప్రశ్నించారు. తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మంత్రులను కలిసి కొడంగల్ నియోజకవర్గానికి రూ.వందల కోట్లు తీసుకెళ్లానని సీఎం తెలిపారు.పాలక, ప్రతిపక్షాలు కలవకుండా చేసింది కేసీఆరేనని, శత్రు దేశ సైనికుల్లా రెండు పక్షాలను కేసీఆర్ మార్చివేశారని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేసీఆర్‌లో మానసిక పరివర్తన రావాలని సీఎం అన్నారు. తమిళనాడులో రాజకీయ వైరుధ్యాలు ఎంతగా ఉన్నా ఆ రాష్ట్ర అంశాల విషయంలో పార్టీలకు అతీతంగా వారంతా ఏకమవుతారని.. ఇక్కడ అలానే కావాలని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. కేంద్రం నుంచి సాధించాల్సిన అంశాలపై రాష్ట్రంలో 17 మంది లోక్‌సభ, ఏడుగురు రాజ్యసభ సభ్యులకు సూచనలు ఇచ్చేందుకు కలిసి రావాలని కేసీఆర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించారు.

### ఆటబొమ్మలు విరగ్గొట్టే పిల్లల్లా

కేసీఆర్ పదేళ్ల పాలన కాలంలో చేసిన అప్పులకు రూ. 6,500 కోట్లు నెలకు వడ్డీ కడుతున్నామని.. రాష్ట్రంలో ఉద్యోగుల జీతభత్యాలకు ఎంత ఖర్చవుతుందో కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీ అంత అవుతోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తాము పాలన పగ్గాలు చేపట్టిన తర్వాత ఆరు నెలలు లోక్‌సభ ఎన్నికల కోడ్‌తోనే సరిపోయిందని.. కేవలం అయిదు నెలల కాలమే తాము పాలనపై పూర్తి స్థాయిలో దృష్టిపెట్టగలిగామని ముఖ్యమంత్రి తెలిపారు.

ఈ అయిదు నెలల కాలంలోనే రూ. 21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు ఇచ్చామని సీఎం తెలిపారు. తాము అభివృద్ధి.. సంక్షేమం రెండింటిన సమతూకం చేసుకుంటూ ముందుకు పోతుంటే చిన్న పిల్లల్లా కేటీఆర్, హరీశ్ రావు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ వాళ్లు చేయలేనిది తాము ఏడాది కాలంలోనే చేస్తుంటే.. హోం వర్క్ చేయని పిల్లలు హోం వర్క్ చేసిన పిల్లాడి నోట్సు చింపివేసినట్లు.. పక్కన వాడి చేతిలో ఆట బొమ్మలు విరగొట్టే చిన్న పిల్లల్లా ఆ ఇద్దరు (హరీశ్‌రావు, కేటీఆర్‌ను ఉద్దేశించి) ప్రవర్తిస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు.

మనం చేయలేని పని వాళ్లు చేస్తున్నందున.. చూస్తూ ఉండాలని వారిద్దరికి హితవు చెప్పాలని కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. తాము చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని అడ్డుకునేందుకు మారీచ సుబాహుల్లా, రాహు కేతువుల్లా వారు అడ్డుపడుతున్నారని సీఎం మండిపడ్డారు. తమకు భేషజాలు లేవని వయసులో, అనుభవంలో కేసీఆర్ పెద్ద వారని, ఆయన పెద్దరికాన్ని నిలుపుకోవాలని, తప్పులు చేస్తున్న తమ పిల్లలకు బుద్ధి చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శాసన సభలో పాలక పక్షానికి ఎంత ప్రాధాన్యత ఉందో ప్రతిపక్షానికి అంతే ప్రాధాన్యత ఉందని సీఎం అన్నారు.. కేసీఆర్ సభకు వచ్చి తాము పాటించే విధానల్లో ఏవైనా లోపాలుంటే తెలియజేయాలని సీఎం సూచించారు.

### చట్టం తన పని తాను చేసుకుపోతుంది...

ప్రతి దానికి అడ్డు తగలకూడదనే ఇంగితం హరీశ్ రావు, కేటీఆర్ కు లేకపోవచ్చని.. వారిది చిన్న పిల్లల మనస్థత్వమని సీఎం అన్నారు. పెద్ద వారైన కేసీఆర్ వారికి సర్ది చెప్పాలన్నారు. ఇష్టారీతిగా వ్యవహరించడం ఎవరికీ మంచిది కాదని.. అలా చేసే వారి విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని సీఎం హెచ్చరించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, షబ్బీర్ అలీ , ప్రణాళిక సంఘం వైస్ ఛైర్మన్ చిన్నా రెడ్డి, సీఎస్ శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్.. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు ఆహ్వానం

సచివాలయంలో డిసెంబరు 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా 7, 8, 9 తేదీల్లో సచివాలయ ప్రాంగణం.. నెక్లెస్ రోడ్డు, ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో తెలంగాణ సంబరాలు అద్భుతంగా నిర్వహించనున్నట్లు సీఎం చెప్పారు. తెలంగాణ సంస్కృతికి పట్టం కట్టే కార్యక్రమాలు, పిండి వంటలు, మహిళా సంఘాల స్టాళ్లతో ఒక పండగ వాతావారణం నెలకొంటుందని సీఎం చెప్పారు.

బోనాలు, వినాయక నిమజ్జనం చేసుకునేప్పుడు ఎలాంటి వాతావరణం ఉంటుందో అలాంటి వాతావరణం ఉంటుందన్నారు. ప్రజలంతా వాటిలో పాల్గొనాలని సీఎం పిలుపునిచ్చారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు ప్రతిపక్ష నేత కేసీఆర్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌తో పాటు ఎంఐఎం, సీపీఐ, ఇతర ప్రతిపక్ష నేతలను ఆహ్వానిస్తున్నట్లు సీఎం తెలిపారు. కేసీఆర్ తో పాటు కేంద్ర మంత్రులను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా కలిసి ఆహ్వానిస్తారని సీఎం తెలిపారు. ఈ ఉత్సవానికి ప్రతిపక్ష నేత వచ్చి పెద్దరికం నిలుపుకోవాలని సీఎం సూచించారు.

# విద్యుత్ శాఖాధికారులతో మంత్రి గొట్టిపాటి సమీక్ష

- రానున్న 6 నెలలకు సంబంధించి శాఖ పరమైన చర్యలపై చర్చ
- ప్రజలపై భారం తగ్గించేలా విద్యుత్ కొనుగోళ్ల పై చర్చించిన మంత్రి గొట్టిపాటి
- రానున్న 6 నెలల్లో విద్యుత్ డిమాండ్, సరఫరాల అంచనాపై అధికారులకు మంత్రి దిశానిర్దేశం

**అమరావతి, మహానాడు:** గత ప్రభుత్వ పాలనలో నిర్వీర్యమైన విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటున్నట్టు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. సచివాలయంలో గురువారం విద్యుత్ రంగానికి సంబంధించి ట్రాన్స్ కో, జెన్ కో, డిస్కంల సీఎండీలతో మంత్రి గొట్టిపాటి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే 6 నెలలకు సంబంధించి విద్యుత్ ఉత్పత్తి, వినియోగం, సరఫరాతో పాటు పలు అంశాలను చర్చించారు. ఆరు నెలలకు సంబంధించి విద్యుత్ వినియోగం, డిమాండ్ లకు అనుగుణంగా ఏ విధంగా విద్యుత్ ఉత్పత్తి చేపట్టాలి అనే దానిపై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గత ప్రభుత్వ తప్పిదాలు ప్రజలకు భారం కాకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రజలకు భారం లేకుండా విద్యుత్ కొనుగోళ్లు ఉండాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులకు సూచించారు. గత ఐదేళ్ల పాటు చేసిన చారిత్రాత్మక తప్పిదాలు ఇప్పుడు రాష్ట్ర ప్రజలకు గుది బండగా మారాయని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలా అండగా ఉంటుందని, అందుకు అనుగుణంగానే విద్యుత్ రంగానికి సంబంధించి ఎటువంటి సమస్యలూ ఎదురు కాకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. సోలార్, విండ్ వంటి పునరుత్పాదక విద్యుత్ రంగాల్లో ఉత్పత్తిని... డిమాండ్ మేరకు పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.

ఏ ఏ ప్రాంతాల్లో, ఏ ఏ కాలాల్లో విద్యుత్ వినియోగం పెరుగుతుందో.., ఎప్పుడు తగ్గుతుందో పరిశీలించి



దానికి తగినట్లు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులకు సూచించారు. అదే విధంగా లో ఓల్టేజ్ సమస్యలు తలెత్తకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆక్వా, ఫౌల్ట్రీ రంగాలకు ఇచ్చే రాయితీలపై అధికారులతో మంత్రి చర్చించారు. అర్హులైన ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు అందించే ఉచిత విద్యుత్ పై చేస్తున్న దుష్ప్రచారాన్ని బలంగా తిప్పికొట్టాలన్నారు.

రాబోయే 6 నెలల కాలానికి విద్యుత్ రంగానికి సంబంధించి ఎటువంటి సమస్యలూ... లేకుండా పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని మంత్రి పేర్కొన్నారు. సమీక్ష సమావేశంలో విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్, జెన్ కో ఎండీ చక్రధర్ బాబు, ట్రాన్ కో జేఎండీ కీర్తీ చేకూరి తో పాటు డిస్కం ల సీఎండీలు, పలువురు విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి సైకో

మొదటి పేజీ తరువాయి..

కవిత స్టేషన్ ఉన్న హరీష్‌ను పరామర్శించారు. తెలంగాణ జిల్లాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఎక్కడికక్కడ రోడ్డెక్కి నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. బీఆర్ఎస్ అగ్రనేతలు హరీష్‌రావు ఉన్న స్టేషన్ వచ్చి ఆయనకు సంఘీభావం ప్రకటించారు. రాత్రి వేళ స్టేషన్‌కు తరలివచ్చిన వందలాదిమంది కార్యకర్తలకు బయటకు వచ్చిన హరీష్ కృతజ్ఞతలు చెప్పారు.

అనంతరం హరీష్ భావోద్వేగంతో మీడియాతో మాట్లాడారు.

హరీష్‌రావు మీడియాతో ఏమన్నారంటే... సీఎం రేవంత్ రెడ్డి మార్పు మార్పు మార్పు అన్నడు. ఏం మార్పు తెచ్చిండు నిర్బంధాలు, అక్రమ అరెస్టులు తప్ప. అశోక్ నగర్ లో నిరుద్యోగుల వీపులు పగులగొట్టిండు. గిరిజనులపై నిర్బంధం ప్రయోగించిండు. ఇందిరమ్మ రాజ్యం తెస్తనని ఎమర్జెన్సీ పాలన తెచ్చిండు. పోలీసులను అతిగా ప్రయోగించిన ఏ ప్రభుత్వమూ నిలబడలేదని గుర్తుంచుకో రేవంత్ రెడ్డీ.

రాష్ట్రంలో ఇవాళ కేసులు, ఎఫ్ఐఆర్ లు పోలీస్టేషన్లలో తయారవుతా లేవు, గాంధీభవన్లో తయారవుతున్నయి. ఎవరిని అరెస్టు చేయాలో గాంధీ భవన్‌లోనే నిర్ణయిస్తున్నరు. రేవంత్ రెడ్డి శాశ్వతం కాదు, పోలీసులు ఈ విషయం గుర్తు పెట్టుకోవాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైకోలాగా ప్రవర్తిస్తున్నడు. పగ, ప్రతీకారంతో శాడిస్టిక్ ప్రెషర్ తో పనిచేస్తున్నడు. ప్రతిపక్ష నాయకులను ఇబ్బంది పెట్టాలని టార్గెట్ పెట్టుకున్నడు.

ఏడాది పాలనలో ఫ్లై ఓవర్, ఎస్టీపీ, కాళోజీ కళాక్షేత్రం ఇలా ఏదైనా కేసీఆర్ పాలనలో కట్టిందే. వాటినే నువ్వు ప్రారంభిస్తున్నవు తప్ప, నీ ఏడాది పాలనలో ఒక భవనం కట్టినవా? రాష్ట్రంలో ప్రజా పాలన కాదు, రాక్షస పాలన నడుస్తున్నది. ఏడో గ్యారంటీ అమలు కాలేదు, అక్రమ అరెస్టులు తప్ప మరే గ్యారంటీ అమలవుతలేదు. దేశ ప్రతిపక్ష నాయకుడిని, నన్నెందుకు అరుస్టు చేస్తరు అని రాహుల్ గాంధీ అడుగుతున్నడు. మరి తెలంగాణలో కూడా మీ సీఎం రేవంత్ అదే చేస్తున్నడు కదా? ముందు మీ ముఖ్యమంత్రిని బాగు చేయ్, లేదంటే మార్చెయ్.

లగచర్లకు ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకుడు మధుసూధనాచారి , పీఓడబ్లూ సంధ్య తదితరులు పోతే నీ ప్రభుత్వం ఏం చేసింది? వారిపట్ల దారుణంగా ప్రవర్తించి, అవమానించింది కదా? అందుకే రాహుల్ గాంధీకి చెబుతున్నా.. ముందు నీ సీఎం రేవంత్ రెడ్డిని సరిచేయ్. ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ కూడా ఇస్తలేడు. రేవంత్ రెడ్డి ఎంతకూ డబ్బులు సంపాదించాలె, ప్రతిపక్షాల మీద కేసులు పెట్టాలె అనుకుంటున్నడు తప్ప పాలన లేదు.

ఏడాది పాలనలో మహిళలకు లక్ష కోట్ల రుణమన్నవు, అదంతా బోగస్. మహిళలకు మహాలక్ష్మి పింఛన్ ఇస్తనన్నవు.. అదీ బోగస్. ఇవాళ నువ్వు మమ్మల్ని సలహాలివ్వాలని అడుగుతున్నవు. మేం చాలా సలహాలిస్తున్నము, కానీ నువ్వు పాటిస్త లేవు కదా? మేం నీ పాలనను అడ్డుకుంట లేము కదా? రేవంత్, భట్టి ఇద్దరూ బాండ్ పై సంతకాలు చేసి హామీనిచ్చారు.



వరంగల్ డిక్లరేషన్ 9 హామీల్లో ఒకటి కూడా అమలు కాలేదు, మేం వాటినే అమలు చేయమని సలహా ఇచ్చాం కదా? మూడుసార్లు రైతుబంధు ఇవ్వమని అడిగినం కదా? అవ్వా తాతలకు 4 వేల పింఛన్ ఎపుడిస్తవు అన్నం కదా? మూసీ గరీబోళ్ల ఇండ్ల కూలగొట్టద్దు అన్నం కదా? అఖిల పక్షాన్ని పిలవమన్నం, ఇది మా సూచన కాదా? కానీ, ఏ సూచన తీసుకునే విజ్ఞత నీకు లేదు. నీవొక ఫ్యాక్షనిస్టులా వ్యవహరిస్తున్నవు.

ఈ రాష్ట్రంలో చట్టం కాంగ్రెస్ పార్టీ చుట్టం అయిపోంది. పోలీసులు, హోం గార్డుల సమస్యలు ఎందుకు పరిష్కరిస్త లేవు? 7 నెలల నుంచి పోలీసులకు టీఏలు ఇస్తలేవెందుకు? స్టేషన్ అలవెన్సులిస్తలేవు, సీసీ కెమెరాలు బాగు చేస్తలేవు. రైతులకు మద్దతు ధర లేదు, బోనస్ బోగస్ అయింది. రైతు రుణమాఫీ సగం మందికి ఎగ్గొట్టినవు, రైతుబంధు ఎప్పుడిస్తవో చెప్పడం లేదు. అవ్వా తాతలకు పింఛన్ పెంచి ఎందుకిస్తలేవు?

అసెంబ్లీలో మమ్మల్ని మాట్లాడనిస్తవా? కేసీఆర్ పేరెత్తకుండా నువ్వు ఉపన్యాసమిచ్చినవా? నువ్వు మర్యాద లేకుండా బూతులు తిడితే మేం భరించాలా, నీకు సూచనలివ్వాలా? మా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై అక్రమంగా కేసులు పెట్టి, అరెస్టు చేయిస్తవు. అపాయింట్ మెంట్ తీసుకొని పోలీస్ స్టేషన్ కు వెళితే ట్రెస్ పాస్ అంటవు, అదేమన్నా ప్రైవేట్ ప్రాపర్టీయా? ఎమ్మెల్యే ఇంట్లో చొరబడి, తలుపులు పగులగొట్టి అరెస్టు చేస్తవు.

ఉదయం నుంచి సాయంత్రం దాకా 12 గంటల నుంచి బెయిలివ్వరు, మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచకుండా ఎందుకు ఆలస్యం చేస్తున్నరు? దొంగరాత్రి టెర్రరిస్టును తీసుకుపోయినట్లు తీసుకపోతరా? నాంపల్లి కోర్టుకు కూడా తీసుపోలేదెందుకు? ఏ సెక్షన్లు పెట్టాల్నో గాంధీ భవన్ నుంచి, సీఎం రేవంత్ నుంచి పోలీసులకు ఇంకా ఆదేశాలు రాలేదా? అందుకే ఈ ఆలస్యం చేస్తున్నారా? ఇది ప్రజా పాలన కాదు, రాక్షసపాలన, పోలీసు పాలన, పీడిత పాలనగా మారింది.

రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది బీఆర్ఎస్ కార్యకర్తలను, మహిళలను అరెస్టు చేశారు. వీళ్లందరినీ వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ని కూడా బేషరతుగా విడుదల చేయాలని కోరుతున్నాం. పోలీసు అధికారులు రాజ్యాంగానికి లోబడి, చట్టానికి లోబడి పనిచేయాలని కోరుతున్నాం. కౌశిక్ రెడ్డిని విడుదల చేసే వరకూ బీఆర్ఎస్ ప్రభుత్వం నిద్రపోదు, ఆయనకు అండగా ఉంటది. ఉదయం నుంచీ సాయంత్రం దాకా 12 గంటలు కష్టపడి ప్రజలకు అన్ని విషయాలు తెలియజేసిన జర్నలిస్టులకు, పోలీసులకు, బీఆర్ఎస్ కార్యకర్తలకు ధన్యవాదాలు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 06, డిసెంబర్ 2024 ||

## దీపక్ సరోజ్ కొత్త చిత్రం ప్రారంభం



ఎన్నో సినిమాలలో బాల నటుడిగా అలరించి సిద్ధార్థ రాయ్ సినిమాతో హీరోగా మారి ప్రేక్షకులను అలరించాడు దీపక్ సరోజ్. ఆయన హీరోగా రొమాంటిక్ కల్ట్ లవ్ స్టోరీ జానర్ సినిమా ప్రారంభమైంది. శ్రీ లక్ష్మీనరసింహ ఆర్ట్స్ ప్రొడక్షన్ నెంబర్ వన్ సినిమా నేడు పూజా కార్యక్రమాలతో వైభవంగా ప్రారంభమైంది. హరీష్ గదగాని దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రంతో తన్నీరు హరిబాబు నిర్మాతగా మారుతున్నారు. దీక్షిక, అనైరా హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రంలో రఘుబాబు, హైపర్ ఆది, సత్య, యూట్యూబర్ పుంజు, యాదమ్మ రాజు, రచ్చ రవి వంటి వారు ఇతర కీలక పాత్రలలో నటిస్తున్నారు. అతిరథ మహారథుల సమక్షంలో ఈ చిత్రాన్ని సినిమా ఆఫీసులో వైభవంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దర్శకులు వేణు ఊడుగుల, ప్రదీప్ మద్దాలి, కమిటీ కుర్రాళ్ళు ఫేమ్ యదు వంశీ , క ఫేమ్ సుజిత్– సందీప్, సందీప్ సరోజ్, భరత్ పెద్దగాని, ఉదయ్ శర్మ, వంశీ చాగంటి, హైపర్ ఆది, రచ్చ రవి హాజరయ్యారు. పూజా కార్యక్రమాల అనంతరం ఈ సినిమా స్క్రిప్ట్ ని ప్రదీప్ మద్దాల, యదువంశీ అందించగా వేణు ఉడుగుల క్లాప్ కొట్టారు. సుజిత్ కెమెరా స్విచ్ ఆన్ చేయగా ఫస్ట్ షాట్ కి సందీప్ డైరెక్షన్ చేశారు.

హీరో దీపక్ సరోజ్ మాట్లాడుతూ " గుడ్ మార్నింగ్ అందరికీ నమస్కారం నాన్స్టాప్ రైలు తెమ్మన్నాను తెచ్చావా? అన్న ఆ అబ్బాయిని నేనే. సిద్ధార్థ రాయ్ సినిమాకి మంచి రిసెప్షన్ ఇచ్చారు.. నా పేరు దీపక్ సరోజ్.నాన్న రైలు డైలాగు ఎప్పుడూ ఎందుకు చెబుతానంటే.. నేను ఆ డైలాగ్ ద్వారానే తెలుగు ప్రేక్షకుల మనసుల్లో నిలిచిపోయాను. ఈ సినిమా డైరెక్టర్ హరీష్ ఒక మంచి ప్రేమ కథతో వస్తున్నారు.

నేను మంచి కథ కోసం చూస్తున్నప్పుడు ఈ కథ విన్నాను నేను కచ్చితంగా చెప్పాల్సిన కథ అనిపించింది. టీం కూడా చాలా మంచి టీం అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు. అనూప్ రూబెన్స్ ఇప్పటివరకు ఎంత మంచి సంగీతం ఇచ్చారో మనకు తెలుసు. ఆయన నా సినిమాకి సంగీతం అందించడం నా అదృష్టం. మా నిర్మాత హరిబాబు ఇది మొదటి సినిమానే అయినా ఆయన చాలా కాలం ఇక్కడ ఉంటారని నాకు అనిపించింది అన్నారు.

## రెడ్ హాట్ బ్యూటీ



బాలీవుడ్ హాట్ బ్యూటీ సంజీదా షేక్ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఇండస్ట్రీలో చాలా కాలంగా కొనసాగుతుంది. సినిమాలతో పాటు, వెబ్ సిరీస్ లు, ఐటం పాటలు, మ్యూజిక్ వీడియోస్ ఇలా వచ్చిన ఏ అవకాశాన్ని విడిచి పెట్ట కుండా కెరీర్ ని కొనసాగిస్తుంది. ఇటీవల రిలీజ్ అయిన –ది డైమండ్ బజార్– వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల్ని అలరిం చింది. వహీదా పాత్రలో బాగా కనెక్ట్ అయింది. ఆ పాత్ర అమ్మడి కెరీర్ కి ఓ ఐకానిక్ రోల్ అని చెప్పొచ్చు. ఈ సిరీస్ తో దేశమంతా బాగా ఫేమస్ అయింది. అలాగే అమ్మడు సోషల్ మీడియాలోనూ అంతే యాక్టివ్ గా ఉంటుం ది. ఎప్పటి కప్పుడు హాట్ ఫోటోలతో కుర్రకారును అలరిస్తుంది. బాలీవుడ్ లో మిగతా భామలు కంటే భిన్నమైన తీరు ఆకట్టుకుంటుంది. తాజాగా సంజీదా మరో హీటెక్కించే ఫోటోతో అంతర్జాలంలోకి వచ్చేసింది. ఇదిగో ఇక్కడిలో రెడ్ అండ్ మల్టీకలర్ డిజైన్ ఔట్ ఫిట్ లో సెగలు పుట్టిస్తుంది. ఎరుపు రంగు బ్లౌజ్ పై మల్టీ కలర్ వేర్ ధరించింది. అమ్మడి పాల నురుగుల సౌందర్యంలో మరింత షైనింగ్ అవుతుంది. అమ్మడి కలర్ కి పర్ఫెక్ట్ ఔట్ ఫిట్ సెట్ అయింది. దీంతో సంజీదా వివిధ భంగిమల్లో కెమెరాకి ఫోజులిచ్చింది. బెడ్ పై పడుకుని ల్యాండ్ లైన్ లో మాట్లాడుతున్నట్లు ఓ భంగమలో ఫోజు ఇచ్చింది. మరోపిక్ లో కాపీ కప్ తో అలరించింది. ఇంకా కుర్రకారును కిర్రెక్కించే భంగిమలెన్నో. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. నెటి జనులు ఎవరి స్టైల్లో వారు కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు.



## అన్నపూర్ణ స్టూడియోస్‌లో నాగ చైతన్య, శోభిత ధూళిపాళ వివాహం

హైదరాబాదులోని ఐకానిక్ అన్నపూర్ణ స్టూడియోస్‌లో అత్యద్భుతమైన టెంపుల్ థీం సెటప్‌తో ఘనమైన సాంప్రదాయ తెలుగు పెళ్లిలో నాగ చైతన్య, శోభితా ధూళిపాళల వివాహం గురించి అక్కినేని కుటుంబం ఆనందంగా ప్రకటించింది. అక్కినేని నాగేశ్వరరావు విగ్రహాన్ని ఆవిష్కరించినప్పటి నుంచి, దిగ్గజ నటుడు–నిర్మాత శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని జరుగుతున్న మొదటి ప్రధాన వేడుక అయినందున ఈ ప్రత్యేక సందర్భానికి గొప్ప సెంటిమెంట్ వాల్యూ వుంది. రాత్రి 8:13 గంటలకు శుభ ముహూర్తన జరిగిన ఈ పెళ్లి తెలుగు సంప్రదాయాలకు అద్దంపట్టేలా, పెద్దల ఆధ్వర్యంలో ఆచార వ్యవహారాలతో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మహత్తర క్షణాన్ని చూసేందుకు తరలివచ్చిన కుటుంబ సభ్యులు, స్నేహితుల హృదయపూర్వక ఆశీర్వాదాలతో పండుగ వాతావరణం సుసంపన్నమైంది. ఈ కార్యక్రమానికి కుటుంబ సభ్యులు, సన్నిహితులతో పాటు పలువురు ప్రముఖులు కూడా హాజరయ్యారు. ఈ సంతోషకరమైన సందర్భం గురించి నాగార్జున అక్కినేని మాట్లాడుతూ, "ఈ పెళ్లి మా కుటుంబానికి చాలా గొప్ప క్షణం. చై, శోభిత అన్నపూర్ణ స్టూడియోస్‌లో వారి ప్రయాణాన్ని ప్రారంభించడం, కుటుంబం, స్నేహితుల ప్రేమతో నా హృదయాన్ని ఎనలేని ఆనందం, కృతజ్ఞతతో నింపుతోంది.

# వీడిపోదాం
## ప్రేమ.. పెండ్లి.. విడాకులు

సినీ ఇండస్ట్రీలో లవ్, డేటింగ్, డివోర్స్ అనేవి కామన్. సౌత్ టు నార్త్ ఇండస్ట్రీలో ఎందరో ప్రేమ పెళ్లి చేసుకుని విడిపోయిన వారున్నారు. కోలీవుడ్లో రెండేళ్ల క్రితం హీరో ధనుశ్, ఐశ్వర్య రజనీకాంత్‌ల డివోర్స్ వ్యవహారం ఎంత హాట్ టాపిక్గా మారిందో తెలిసిన విషయమే. ఇప్పుడు మళ్లీ తమిళ పరిశ్రమలో మరో స్టార్ కపుల్ విడిపోయి ఫ్యాన్స్కు షాకిచ్చారు. 11 ఏళ్ల పాటు అన్యోన్యంగా కలిసి ఉన్న ఈ జంట ఇప్పుడు విడిపోవడాన్ని ఫ్యాన్స్జీర్ణించుకోలేకపోతున్నారు. అంతేకాకుండా – ధనుశ్ స్నేహితుడు, ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాశ్ తాజాగా తన భార్య నుంచి విడిపోయినట్లు తెలిపారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ షేర్ చేశారు. అయితే విడిపోవడానికి గల కారణాన్ని తెలుపలేదు. "చాలా ఆలోచించి చివరికి విడిపోవాలని నేను, సైంధవి డిసైడ్ చేసుకున్నాం. పరస్పర అంగీకారంతోనే మా డివోర్స్. మా నిర్ణయాన్ని మీడియా మిత్రులు, అభిమానులు అర్థం చేసుకొని, మా ప్రైవసీని గౌరవిస్తారని ఆశిస్తున్నాం. మా నిర్ణయం ఇద్దరికి మంచిదని అనుకున్న తర్వాతే డివోర్స్కు సిద్ధమయ్యాం" అని రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ విషయం కోలీవుడ్లో



హాట్టాపిక్గా మారింది. ఈ జంట విడిపోవడంపై అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సౌత్ ఇండస్ట్రీలో టాప్ మ్యూజిక్ డైరెక్టర్గా గుర్తింపు తెచ్చుకున్న జీవీ ప్రకాశ్ ఆస్కార్ అవార్డ్ గ్రహీత ఏఆర్ రెహమాన్ మేనల్లుడిగా చిత్ర పరిశ్రమకు పరిచయమయ్యారు. ఈయన సంగీత దర్శకుడు మాత్రమే కాదు. మంచి నటుడు కూడా. చాలా సినిమాల్లో హీరోగానూ నటించారు. 2013లో గాయనీ సైంధవిని ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వీరిద్దరికి కూతురు అన్వీ కూడా ఉంది. ఇరు కుటుంబ సభ్యుల అంగీకారంతో 2013లో ప్రేమించుకుని పెళ్లి చేసుకున్న ఈ జంట దాదాపు దశాబ్ధంపైగా అన్యోన్యంగా కలిసి జీవించింది. అయితే మరో నెలలో వీరి 11వ వెడ్డింగ్ యానివర్సరీ కూడా రానుంది. ఈ క్రమంలోనే ఈ జంట విడాకులు వార్తలు వినడాన్ని అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు.

### విడాకులు పెరిగిపోవడానికి ముఖ్యమైన కారణాలు ఇవేనట

జనజీవనంలో ఎలా ఉన్నా.. సినీ ఇండస్ట్రీలో చాలామంది భార్యాభర్తలు విడాకుల కోసం ప్రయత్నిస్తూ ఉంటారు. వారి మధ్య అవగాహన లేకపోవడం వల్లే వైవాహిక జీవితంలో ఇబ్బందులు వస్తాయి. అయితే ముఖ్యంగా విడాకులకు కొన్ని రకాల కారణాలు ఉన్నాయి. కొంతమంది భార్యాభర్తలు తమ ఆలోచనలకే విలువనిస్తారు, మరి కొందరు సమాజం కోసం నచ్చకపోయినా జీవిత భాగస్వామితో కలిసి ఉండేందుకు ఇష్టపడతారు. అయితే ఆధునిక కాలంలో విడాకుల కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. ప్రతి ఏడాది పెళ్లి చేసుకునే వారి సంఖ్యతో పాటు విడాకుల తీసుకునే వారి సంఖ్య కూడా పెరుగుతూ వస్తోందని అధ్యయనం చెబుతోంది. అయితే భార్యాభర్తలు ఎక్కువగా విడిపోవడానికి కారణాలను కొన్ని సర్వే సంస్థలు విడుదల చేశాయి.

### వేరొకరితో సంబంధం పెట్టుకోవడం

భార్యాభర్తల మధ్య నమ్మకం ఎంతో ముఖ్యం. వారి శారీరక, మానసిక అవసరాలకు జీవిత భాగస్వామి పైనే ఆధారపడాలి. కానీ కొంతమంది శారీరక అవసరాల కోసం ఇతర వ్యక్తులతో సంబంధాల్ని ఏర్పరచుకుంటున్నారు. ఈ విషయం తెలిసి జీవిత భాగస్వాములు మనసు విరిగి విడాకులకు వెళుతున్నారు. కాబట్టి మీ శారీరక అవసరాల కోసం జీవిత భాగస్వామి పైనే ఆధారపడితే మీ జీవితంలో విడాకులు అనే పదానికి తావుండదు.

### గౌరవం లోపించడం

భార్యాభర్తలు ఒకరినొకరు గౌరవించుకోవాలి. ఒకరి ఇష్టాన్ని మరొకరు అంగీకరించాలి. కానీ వివాహం తర్వాత ఎక్కువ మంది తమ కోసమే తాము జీవించేందుకు ఇష్టపడుతుంటారు. తమతో పాటు జీవించే వ్యక్తి ఇష్టానికి విలువనివ్వరు. ఇది ఎన్నో ఇబ్బందులకు కారణ మవుతుంది. ఇలా తమను చిన్నచూపు చూడడం, గౌరవించకపోవడం వల్ల కొంతమంది జీవిత భాగస్వామితో విడిపోయేందుకు ఇష్టపడుతున్నారు.

### అర్థం చేసుకోలేక





వివాహం అనేది ఇద్దరు వ్యక్తులను కష్టసుఖాల్లో తోడుగా ఉండేందుకు కలిపే ప్రక్రియ. కానీ ఆ భార్యాభర్తల మధ్య అవగాహన లోపిస్తోంది. ఒకరినొకరు అర్థం చేసుకోలేకపోతున్నారు. ఇద్దరూ కలిసి ఉండటం అంటే ఒకే ఇంటిలో ఉండడం అనుకుంటున్నారు, కానీ ఒకరి కష్ట సుఖాలను మరొకరు అర్థం చేసుకోవడం అని తెలియడం లేదు. దీని వల్ల వారికి ఒకరిపై ఒకరికి గౌరవం, ప్రేమ, నమ్మకం అనేది తగ్గిపోతున్నాయి. భాగస్వామిని అర్థం చేసుకోలేక, దూషించడం, అవమానించడం వంటివి జరుగుతున్నాయి. వీటివల్లే భార్యాభర్తలు విడాకులు తీసుకునేందుకు ముందుకెళుతున్నారు. ఒకరినొకరు అర్థం చేసుకుంటే ఇలాంటి సమస్యలు రాకుండా ఉంటాయి.



### ప్రేమ లోపించడం

వైవాహిక జీవితంలో ప్రేమ ఎంతో ముఖ్యం. ఒకరి పట్ల ఒకరికి ఉన్న ప్రేమ వారిని జీవితాంతం కలిపి ఉంచుతుంది. అయితే భార్యాభర్తల బంధంతో కొన్ని రకాల బాధ్యతలు కూడా వస్తాయి. కొంతమంది ఆ బాధ్యతను నిర్వర్తించలేకపోతున్నారు. ఆర్థిక సమస్యలు, ఇంట్లో ఇబ్బందులు వచ్చినప్పుడు జీవిత భాగస్వామి పైనే బరువును పడేస్తున్నారు. ఒత్తిడికి లోనవుతుంటారు. వీటన్నిటి మధ్య వారిలో ప్రేమ లోపిస్తుంది. ఒకరినొకరు ప్రేమించుకోవాలని విషయాన్ని కూడా మర్చిపోతున్నారు. ఇన్ని బాధ్యతలు ఉన్నా%౯% ఎన్ని సమస్యలు ఉన్నా భార్యాభర్తలు ఒకరినొకరు ప్రేమించుకుంటూ ఉంటే ఎలాంటి సమస్యా రాదు. ప్రేమ ముందు ఎంతటి సమస్య అయినా దూది పింజలా ఎగిరిపోతుంది.

### లైంగిక సంతృప్తి

వివాహంలో లైంగిక జీవితం కూడా చాలా ముఖ్యం. ఇద్దరి మధ్య లైంగిక అవగాహన తగ్గిపోతే వారిద్దరూ దూరం అయిపోతారు. భాగస్వామిని లైంగికంగా వేధించడం, లైంగికంగా సంతృప్తి పరచలేకపోవడం ఈ రెండూ కూడా విడాకులకు దారితీస్తున్నాయి. వివాహేతర సంబంధాలు పెట్టుకోవడం విడాకుల ప్రమాదాన్ని పెంచుతున్నాయి. మీరు మీ జీవిత భాగస్వామి అవసరాలను గుర్తించి వారికి తగ్గట్టు మెలగవలసిన అవసరం ఉంది. జీవిత భాగస్వామిని లైంగికంగా సంతృప్తి పరచడం అనేది ముఖ్యమైన ప్రక్రియ అని న్యాయస్థానాలు కూడా చెబుతున్నాయి. ఎప్పుడైతే భార్యాభర్తల మధ్య లైంగికంగా దూరం పెరుగుతుందో వారిలో ప్రేమ కూడా తగ్గిపోతుంది. నమ్మకం సడలుతుంది. కాబట్టి భార్యాభర్తలు లైంగిక అవసరాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. లేకుంటే వారి పెళ్లి పెటాకులే అవుతుంది.



### ఎందుకు కామన్..?

సినిమా ఇండస్ట్రీలో ప్రేమలు, పెళ్లిళ్లు ఆతర్వాత బ్రేకప్ లు, విడాకులు కామన్ అయ్యాయి. కొత్త జంటలతో పాటు ఓల్డ్ కపుల్స్ కూడా విడాకులు తీసుకుంటున్నారు. 20 ఏళ్లకు పైగా కలిసున్నవారు కూడా విడాకులు తీసుకొని అభిమానులకు షాక్ ఇస్తున్నారు. 2024 సంవత్సరం ప్రారంభమైనప్పటి నుంచి ఇండస్ట్రీలో ఏ ఏ ప్రముఖులు విడాకులు ఈ ఏడాది ప్రారంభంలోనే.. మ్యూజిక్ డైరెక్టర్, అలాగే నటుడు జివి ప్రకాష్ కుమార్ తన భార్యతో విడిపోయారు. జివి ప్రకాష్ తన భార్య సైందవితో విడిపోతున్నట్టు అనౌన్స్ చేశారు. దాంతో అభిమానులు షాక్ అయ్యారు. ఆతర్వాత హీరో జయం రవి కూడా తన భార్య నుంచి విడిపోతున్నట్టు అనౌన్స్ చేసి షాక్ ఇచ్చాడు. ఈ ఏడాది సెప్టెంబర్ లో హీరో జయం రవి తన భార్య ఆర్తీతో విడిపోతున్నట్టు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. తమ 15 ఏళ్ల వైవాహిక జీవితానికి ముగింపు పలుకుతున్నట్టు ప్రకటించాడు జయం రవి. అయితే ఈ విషయం పై ఆర్తీ స్పందిస్తూ.. విడిపోతున్నట్టు తనకు కూడా తెలియదు అని.. ఎలాంటి సమాచారం లేకుండా రవి విడాకులు తీసుకుంటున్నట్టు అనౌన్స్ చేశారని ఆమె ఆరోపించారు. అప్పట్లో ఈ వార్త పెద్ద దుమారం రేపింది. ఇక తాజాగా ఏ ఆర్ రెహమాన్ కూడా తన భార్యతో విడిపోతున్నాట్టు ప్రకటించి షాక్ ఇచ్చారు.

### స్తబ్దుగా ఉంటూనే..

రెహమాన్, ఆయన భార్య సైరా బాను తమ 29 సంవత్సరాల వైవాహిక జీవితానికి ముగింపు పలికారు. ఈ వార్త ఆయన అభిమానులను తీవ్ర షాక్‌కు గురి చేసింది. ఈ విషయమై ఏఆర్ రెహమాన్ తన సోషల్ మీడియా పోస్ట్ లో ఇలా రాసుకొచ్చారు. ఏఆర్ రెహమాన్ 1995లో సైరా బానుని వివాహం చేసుకున్నారు. వీరిది పెద్దలు కుదిర్చిన వివాహం. సైరాతో తన తల్లి పెళ్లిని ఫిక్స్ చేసిందని సిమి గరేవాల్ చాట్ షోలో ఏఆర్ రెహమాన్ వెల్లడించారు. తనకు కూడా వధువు దొరకడం లేదని, అందుకే తన తల్లికి నచ్చిన అమ్మాయిని పెళ్లి చేసుకున్నానని అన్నారు. ఏఆర్ రెహమాన్, సైరా బాను వివాహమై 29 ఏళ్లు. వీరిద్దరికీ ఖతీజా, రహీమా, అమీన్ అనే ముగ్గురు పిల్లలు ఉన్నారు.

### జోరు మీదున్నారు

ప్రస్తుతం ఇండస్ట్రీలో విడాకుల ట్రెండ్ జోరుగా నడుస్తుంది. ఓవైపు పలువురు స్టార్స్ వైవాహిక బంధంలోకి అడుగుపెడుతుంటే మరోవైపు బ్యూటీఫుల్ కపుల్స్ డివోర్స్ అనౌన్స్ చేసి అభిమానులకు షాకిస్తున్నారు. 2024 ఏడాది మొదలై 7 నెలలు గడుస్తుంటే ఇప్పటికే ఐదు సెలబ్రెటీ జంటలు విడిపోయాయి. బాలీవుడ్ నటి, ఒకప్పటి డ్రీమ్ గర్ల్ హేమమాలిని, ధర్మేంద్రల కుమార్తె ఈషా డియోల్ తన భర్త భరత్ తఖ్తానీ నుంచి విడాకులు తీసుకుంది.



బాలీవుడ్ నటి, ఒకప్పటి డ్రీమ్ గర్ల్ హేమమాలిని, ధర్మేంద్రల కుమార్తె ఈషా డియోల్ తన భర్త భరత్ తఖ్తానీ నుంచి విడాకులు తీసుకుంది. 2012న జూన్ 29న ఇస్కాన్ దేవాలయంలో పెళ్లి చేసుకున్న వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ ఏడాది వీరిద్దరు డివోర్స్ తీసుకున్నట్లు ప్రకటించారు. నాగార్జున నటించిన చంద్రలేఖ సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఇషా కొప్పికర్.. వ్యాపారవేత్త టిమ్మీ నారంగ్ తో విడిపోతున్నట్లు ఈ ఏడాది ప్రారంభంలో ప్రకటించారు. 2009లో పెళ్లి చేసుకున్న వీరిద్దరికి ఒక కుమార్తె ఉంది.

నాగార్జున నటించిన చంద్రలేఖ సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఇషా కొప్పికర్.. వ్యాపారవేత్త టిమ్మీ నారంగ్ తో విడిపోతున్నట్లు ఈ ఏడాది ప్రారంభంలో ప్రకటించారు. 2009లో పెళ్లి చేసుకున్న వీరిద్దరికి ఒక కుమార్తె ఉంది.

బుల్లితెర నటి దల్జీత్ కౌర్ ఆమె రెండో భర్త నిఖిల్ పటేల్ కూడా ఈ ఏడాదిలోనే విడిపోవాలని నిర్ణయించుకున్నారు. పెళ్లి తర్వాత భర్తతో కలిసి కెన్యాలో సెటిల్ అయిన దల్జీత్ కౌర్.. ఇటీవలే ఇండియాకు తిరిగి వచ్చింది. ఆ తర్వాత తన భర్తపై తీవ్ర ఆరోపణలు చేసింది.

ఇక బాలీవుడ్ ఇండస్ట్రీలో ఫేమస్ లవ్ బర్డ్స్ అర్జున్ కపూర్, మలైకా అరోరా కూడా ఈ ఏడాది విడిపోయారు. వీరిద్దరి బ్రేకప్ గురించి అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ కలిసి కనిపించడం లేదు. అలాగే అర్జున్ పుట్టినరోజు వేడుకలలో మలైకా పాల్గొనలేదు.

ఇక టిమిండియా క్రికెటర్ హార్దిక్ పాడ్య, నటి కం మోడల్ నటాసా స్టాంకోవిచ్ కూడా ఈ ఏడాదిలోనే తన వైవాహిక బంధాన్ని ముగించారు. వీరిద్దరికి కుమారుడు అగస్త్య ఉన్న సంగతి తెలిసిందే. కొన్నాళ్లుగా వీరిద్దరు విడాకుల గురించి సోషల్ మీడియాలో పెద్ద చర్చే నడిచింది.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144